TELUGU

Volume Ten

# THE Voice of Truth
# సత్యవాణి
# INTERNATIONAL


అతిశ్రేష్ఠమైన బోధకుడు
పేజీ-7

పరలోకమందున్న దేవుడు
పేజీ-11

స్థిరమైన పునాదులు
పేజీ-34

క్రీస్తు సంఘము,
మతశాఖలు
పేజీ-38

ఆరాధన స్తుతియా?
అభినయమా?
పేజీ-51

ఆతిధ్యంలో స్త్రీ విలువ
పేజీ-64

ఎస్తేరు
పేజీ-73

దేనివంటిదీ కాదు
పేజీ-92





వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ. ఆం.ప్ర. 533 001

# THE VOICE OF TRUTH INTERNATIONAL


## A Word . . .

Parents often make the mistake of thinking that the work they are doing with their "minors" is also minor, that nothing counts much until the children are all grown up; but it is a rock-hard fact that they are becoming what we are talking, training, and living before them now, while they are still moldable material: *Parents are in the process of rearing adults.*


## Staff :

***Editor-In-Chief :*** J.C. Choate
***Managing Editor :*** Byron Nichols
***Layout Editor :*** Betty Burton Choate
***Art & Computer Consultant :*** Joshua Gootam
***Promotion :*** Colin McKee, Bobby Tillman, Sudhir Mendiratta, Dale Grissom, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Warren, Ken Willis, Dennis Larson, Don Hinds, Charles Salmon
***Associate Editors for Foreign Editions :***
Roger Dickson, South Africa
Sunny David, India
Joshua Gootam
Henry Kong, Singapore Reuben Emperado, Philippines Stephen Randall, Australia
Rod Kyle, New Zealand



The Voice of Truth International is published by Churches of Chirst, under the non-profit World Evangelism Foundation, U.S.A.

వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

***Telugu Edition***
***Managing Editor : Joshua Gootam***
***P.O. Box-80, Kakinada. A.P. - 533 001, India.***


Reader's requests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated.


## Staff Writers :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam Woodson


**THE CHURCHES OF CHRIST SALUTE YOU (ROMANS 16:16).**

# విషయ సూచిక


**దేవుడు**

అతిశ్రేష్టమైన బోధకుడు ... 7
మన దేవుడు దహించు అగ్ని ... 9
పరలోకమందున్న దేవుడు ... 11

**ఋజువులు**

ఆదికాండము మొదటి అధ్యాయములోని దినములు ... 15
సాతాను ఒప్పుకొనే దాన్ని నాస్థికుడు ... 17
నమ్మశక్యము కాని దేవుడు ... 19
క్రైస్తవ్యము యదార్థము ... 21

**దేవుని వాక్యము**

బైబిలును నీవు నమ్మ వచ్చును ... 23
బైబిలును ఎందుకు నమ్ముచున్నానంటే? ... 25
దేవుని చిత్తము, మానవుని భ్రమ ... 27
లేఖనముల ఆదరణ ... 29
ప్రవక్తలను చంపుట ... 30

**జీవన ఉపదేశములు**

నిజమా, అబద్ధమా? ... 32
స్థిరమైన పునాదులు ... 34

**సంఘము**

నా సంఘమును నేను కట్టుదును ... 36
క్రీస్తు సంఘము, మత శాఖలు ... 38
క్రీస్తు సంఘమును ఎందుకు పరిశీలించకూడదు ... 41
ఏదో ఒక పేరు సరిపోదు ... 43
సంఘమును పునరుద్ధరించుట ... 44
ద్రాక్షావల్లి - తీగలు ... 46

**దైవారాధన**

ఆరాధన అనగా ... 49
ఆరాధన స్తుతియా? అభినయమా? ... 51
పాడుటకు యేమి సమయమో? ... 52

**క్రియలో క్రైస్తవ్యం**

దేవుని చేతిలో పెట్టు ... 53

| | | |
|---|---|---|
| అపనిందలు | ... | 56 |
| క్రైస్తవుడు ప్రత్యేకముగా యుండాలి | ... | 58 |
| పునరాలోచలు | ... | 60 |
| ఆసక్తి విషయములో మాంద్యులు కాక | ... | 62 |

**క్రైస్తవ గృహం**

| | | |
|---|---|---|
| ఆతిథ్యంలో స్త్రీ యొక్క విలువ | ... | 64 |
| ఆనందము కొరకు | ... | 66 |

**రక్షణ**

| | | |
|---|---|---|
| దేవుని అనుగ్రహము, ఆగ్రహము | ... | 67 |
| పరలోకము వెళ్లుటను గూర్చి | ... | 69 |
| దేవుని యీవులు షరతులతో యున్నవి | ... | 70 |
| నీవు క్రైస్తవుడవు కాగోరుచున్నయెడల | ... | 71 |

**వ్యక్తులు**

| | | |
|---|---|---|
| ఎస్తేరు | ... | 73 |
| బిలామును గూర్చి | ... | 76 |
| పేతురు నీళ్ళమీద నడచుట | ... | 78 |


**ప్రత్యేకాంశములు**

| | | |
|---|---|---|
| యేసు క్రీస్తులో పరిపూర్ణనీతి | ... | 81 |
| ఇష్మాయేలు అనగా దేవుడు వినును | ... | 83 |
| మనరాజు వచ్చుచున్నాడు | ... | 86 |
| బాప్తిస్మము నిజముగా అవుసరమా? | ... | 89 |
| సిలువపైనున్న దొంగ వలె | ... | 90 |
| దేనివంటిదీ కాదు | ... | 92 |


## Poems & Features


| | | |
|---|---|---|
| When the spirit stirs | ... | 20 |
| How do I find the way out | ... | 22 |
| Do More | ... | 24 |
| Why? | ... | 28 |
| Beginnings | ... | 50 |
| The Importance of Visitors | ... | 77 |
| The Book of Philippians for Adults | ... | 88 |

## EDITORIAL



# EVANGELISM IS THE ANSWER!

J.C. Choate

Editor - in - Chief

The idea of envangelism involves preaching the gospel, converting souls from sin, and spreading salvation. This is how Christ lived, what He taught, and what His followers practiced. The full message of the gospel was preached for the first time in approximately A.D. 33, and within less than 30 years it had been taken to all the world. What a story!

Jesus was ever on the move during His personal ministry. He went to the villages and to the cities. He spoke to the multitudes and to individuals. He used physical acts to teach spiritual lessons. No man ever spoke with greater authority or showed the power of God more clearly in His mighty works. Truly, He was the Son of God.

Calling twelve men, known as apostles, Jesus taught them and trained them to carry on His work after His death, burial, and resurrection. Some of His final words were, "Go ye therefore, and teach all nations, baptizing them in the name of the Father, and of the Son, and of the Holy Ghost: Teaching them to observe all things whatsoever I have commanded you: and, lo, I am with you always, even unto the end of the world. Amen" (Matthew 28:19,20). Just before returning to the Father, He said to the

apostles, "But ye shall receive power, after that the Holy Ghost is come upon you: and ye shall be witnesses unto me both in Jerusalem, and in all Judaea, and in Samaria, and unto the uttermost part of the earth" (Acts 1:8).

Turning to Acts 2, we read of Jews coming from all over the world to celebrate Pentecost, a Jewish feast day. This was not by accident. The Lord planned it this way. With the apostles receiving the power of the Holy Spirit to guide them into all the truth, and with the gospel being preached for the first time in fact, from this very first day the good news began to be taken to all of the world. Some 3,000 people who heard the message, believed it, repented of their sins, were gladly baptized, and the Lord added those that should be saved to His church.

But this was just the beginning. The gospel was preached again and again in Jerusalem and throughout Judaea, with similar results. Then Philip taught in Samaria and many were baptized, both men and women (Acts 1:8).

In Acts 8 we read that Philip preached Christ to a man from Ethiopia. This resulted in his conversion and, no doubt, on returning to his home he was responsible for planting the cause of Christ there. In both Acts 8 and 9 we read of Saul, a man who severely persecuted the Lord's people, but with his conversion he became a great spokesman for Jesus, making three missionary journeys in which many souls were converted and numerous congregations of the Lord's church were established in both Asia and Europe. In Acts 10 the record tells us of Cornelius and his household - Gentiles - who became Christians after hearing the gospel. Now the message of salvation was truly being taken to all mankind!

Although there was persecution of Christians from the beginning, with Peter and John being warned by the High Priest and the Council of the Jews not to continue to preach Christ, this did not stop the disciples. Steven

was martyred and James was slain by Herod, but these acts, and the many others, did not slow the spread of Christianity. Rather, they served as fuel on the fire, causing it to burn even more brightly. The persecuted "were scattered abroad" but they "went everywhere preaching the word" (Acts 8).

As a result of these things, within less than 30 years the gospel was taken into all the world (Colossians 1:23). There were fewer people back then, but there were many obstacles. They had the gospel but they did not have the written word. They did not have the methods of transportation and communication we take for granted in our age. Yet, they did the work God gave them to do, and the world was forever changed.


Today we have the same great commission. What does that commission mean to you and me? Do we take it personally? Do we intend to obey it?

So far, most individual Christians and most congregations have done very little about our Lord's commission. As result, we are faced with many problems, both outside and inside the church. How can we expect to please God when we fail to do what He has asked us to do?

Will we never learn? Look at the world today with all of its evil, ungodliness, materialism, and outright unbelief. How can these things benefit anyone? As the world grows worse through the influence of sin, will Christians not also suffer grave consequences? Even the problems in our personal lives and in the church itself are the result of our failure to give ourselves to the Lord and to do the work He has asked us to do.

How can we turn this tragedy around? By simply repenting and becoming serious about world evangelism. Evangelism is the answer. Today! Right now!

## ASSOCIATE EDITORIAL



# Needed: A Convenant With our Eyes (Job 31:1)

**Byron Nichols**
**Managing Editor**

In the course of his great endurance test, the remarkable Job made this statement of great significance: "I have made a covenant with my eyes; Why then should I look upon a young woman? (Job 31:1). Just what is it that Job is saying here? What does he mean when he says that he had made a "convenant" with his eyes? He is saying that he had made an agreement, a commitment, a vow, a pledge to himself.

In the Second part of the verse Job talks about "looking" upon a young woman. Here he had reference to more than just casually looking at or seeing a young woman. The "looking" that he is talking about is the idea of looking intently, looking with impure thoughts, looking with lust. Thus, Job is saying, "I have made an agreement with my eyes, that they are not going to be used to cause me to

unduly desire a woman in a way that is wrong in the eyes of God. I have made a commitment that I am not going to let myself look lustfully upon a woman. I have pledged to myself that I am not going to allow my eyes to cause me to sin."

This covenant is truly something that all mankind, especially Christians, should make a part of their lives. The wisdom of Job is exhibited by these great words. He had somehow come to realize the importance of what Jesus would say several centuries later in Matthew 5:27-30. In that passage Lord told the multitude, "You have heard that it was said to those of old, 'You shall not commit adultery.' But I say to you that whoever looks at a woman to lust for her has already committed adultery with her in his heart" (verses 27,28). This is exactly the kind of "looking" against which Job had made a convenant with his eyes. Certainly he was wise in doing so, for Jesus proceeded to point out in the next verse, "And if your right eye causes you to sin, pluck it out and cast it from you; for it is more profitable for you that one of your members perish, than for your whole body to be cast into hell" (verse 29). I'm confident that Jesus worded this verse this way for the sake of emphasis, yet I have no doubt whatsoever that He also intended for us to realize that it truly would be to our eternal advantage to literally have our eye removed from our body, if that were the only way that we could avoid sinning.

David had an "eye problem" occasionally (remember Bathsheba), but in a more thoughtful moment he wrote, "I will set nothing worked before my eyes" (Psalm 101:3). There is indeed some truth in the saying that "what I don't see won't hurt me." Certainly that saying is not accurate in every circumstance, but it undoubtedly is true when it comes to avoiding temptation and sin by not allowing

our eyes to even look upon the situation.

In 2 Peter 2:14 Peter spoke of some people "having eyes full of adultery and that cannot cease from sin ...." Friends, every one of us, both male and female, is susceptible to being like those folks. It can and does happen. But, it doesn't have to happen. We can, with God's help, keep it from happening. Remember the assurance given to us all in I Corinthians 10:13 - "No temptation has overtaken you except such as is common to man; but God is faithful, who will not allow you to be tempted beyond what you are able, but with the temptation will also make the way of escape, that you may be able to bear it." There it is - we can conquer even the temptations of sensuality. We must do so if we are to be pleasing to the Lord and if we are serious about wanting to go to heaven.


Every married person needs to make the same covenant that Job made. It is imperative that each one truly commit himself/herself to never allow his/her eyes to look upon any other person in such a way as to place a strain on the marriage relationship or to place his/her own soul in danger. Let me especially plead with those who are making marriage plans to do their very best to understand the seriousness of entering into such a relationship, and to make a covenant with their eyes that they will always "have eyes" only for that one special person whom they plan to marry.

A "roving eye" can be a part of anyone's body, but it can be a part of us only if we allow it. Job had a choice - he could be in control, or he could allow himself to be controlled. You and I have the same choice. What will we choose? Let us all make a covenant with our eyes.

# అతి శ్రేష్ఠమైన బోధకుడు

## (The Master Teacher)

-Tom Kelton



యేసు ముఖ్యంగా బోధించేపని చేసేవారు. సువార్త వ్యాప్తి చేయించు పలు విధములున్నా, ఆయన బోధించుటను ఎంచుకొన్నారు. ఆయన సువార్తికు డనుటలో సందేహము లేదు. క్రీస్తు స్వస్థపరచువాని గాను, అద్భుతములు చేయువానిగాను పేరొందారు. ఆయన అతి శ్రేష్ఠమైన బోధకుడు. యేసు యొక్క జీవిత దీర్ఘకాల

ప్రభావము ఆయన బోధవలననే కలిగింది

యేసు ప్రభువు యొక్క పరిచర్యలో ఆయన ఉపదేశించే సంఘటనలు పలుమార్లు కనబడ్తాయి. ఆయన బహిరంగముగాను, సమాజమందిరములలోను, వ్యక్తిగతముగాను బోధించేవారు. సువార్తలలో యేసు 'బోధకుడని' 42 సార్లు చెప్పబడినది, ఇంకో 47 సార్లు ఆయన బోధించుచున్నట్లు చెప్పబడినది. ఆయన తన్ను ఒక బోధకునిగా ఎంచుకొన్నట్లగుపడుచున్నది. ఆయనను అట్లు ఎవరైన సంబోధించితే విముఖత తెలియజేయలేదు. ఆయన అనుచరులు వేరే బిరుదులు ధరించడం ఖండించారు. ఆయన ఎక్కడకు వెళ్ళినా బోధకుడా అని పిలువబడగా స్పందించారు.

ఆయనను వ్యతిరేకించినవారు సయితము ఆయన అతిశ్రేష్టమైన ఉపదేశకుడని, బోధకుడని గుర్తించారు. ఆయనను వ్యతిరేకించిన శాస్త్రులు, పరిసయ్యులు కూడా యేసును బోధకుడని సంబోధించేవారు.

యేసును వెంబడించిన శిష్యులే ఆయన గొప్ప బోధకుడనడానికి ఒక గొప్ప నిదర్శనము. శిష్యులు అనగా నేర్చుకొనువారు. యేసు యొక్క శిష్యులు ఆయనలో ఒక శ్రేష్టమైన బోధకుని మాత్రమే గాక ఆయన జీవితము నంతటినీ ఆకర్షించారు. ఒక బోధకుని విజయం, వైఫల్యం తన శిష్యులు సాధించిన దానిపై ఆధారపడి యుంటాది. శిష్యులు సాధించిన ఫలితాన్ని బట్టి చూస్తే యేసు అతి శ్రేష్టమైన బోధకుడే.

విశ్వాసులేమి, అవిశ్వాసులేమి దీనిని ధృవపర్చారు,"విద్యా విధానంలో యేసు ప్రభావము చాలా గొప్పది. ఆయన వేసిన ముద్రను ఎవరు చెరుపలేరని" ఫ్రెడరిక్ మేయర్ అను చరిత్రకారుడు చెప్పాడు. క్రైస్తవులు కాని అనేక మంది కూడా యేసు ఒక గొప్ప బోధకుడని, జ్ఞానియని నమ్ముదురు, యేసు ఈ భూమిపై జీవించిన వ్యక్తులందరి కంటె మానవ జాతిని ప్రభావితం చేసిన గొప్ప వ్యక్తి" యని ఎన్‌సైక్లోపిడియా జుడైకా చెప్పుచున్నది.

క్రైస్తవ విద్యా విధానంలో యేసు క్రీస్తును మించిన గొప్పమాదిరి ఇంకొకడు లేడు.

– టామ్ కెల్టాన్



# మన దేవుడు దహించు అగ్నియైయున్నాడు

## (Our God - A Consuming Fire)

- Rex Banks



పూర్వ కాలమందు నానాసమయముల లోను నానావిధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను అని మనకు తెలియ జేయబడినది. (హెబ్రీ 1:1-2). దేవుడు ఈ దినముల అంతమందు కుమారుడైన క్రీస్తు ద్వారా మనతో మాటలాడెనను సంగతి గుర్తించవలెను.

హెబ్రీ పత్రికలేఖకుడు కుమారుని యొక్క గొప్పతనాన్ని, శ్రేష్టతను వివరించు ఏడు సంగతులను గూర్చి తెలియజేస్తు, ఆయన ద్వారా ఇయ్యబడిన బయల్పాటు యొక్క ప్రాముఖ్యతను వక్కాణించాడు,

మొదటిగా, దేవుడు తన కుమారుని "సమస్తమునకు వారసునిగా నియమించెను" అనగా తండ్రికి కలిగినవన్నియు యేసు కూడా కలిగియుండెనని యర్థము (అపో.కా. 2:36; యోహా17:10; 16:15), తరువాత, "ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను", అనగా కుమారుడైన క్రీస్తు ప్రపంచనిర్మాణములో మౌనముగా యుండక సహకరిస్తు చురుకుగా పాల్గొనెనని యర్థము (గలతీ 1:15-17; యోహాను 1:3,10; Iకొరింథీ 8:6), మూడ వదిగా క్రీస్తు దేవుని "మహిమ యొక్క తేజస్సునై" యున్నాడు. ఆయన తేజోమయు డైన దేవుని మహిమను పరిపూర్ణముగా ప్రత్యక్షపరచెను (యోహాను 1:18). నాల్గవది గా అయన "దేవుని తత్వము యొక్క మూర్తిమంతమునైయున్నాడు". అందు వలననే యేసు నన్ను చూచినవాడు దేవుని చూచియున్నాడని చెప్పెను (యోహా 14:9). తరువాత క్రీస్తు "తన మహత్తు గల మాట చేత సమస్తమును నిర్మించి చలింపజేయు చున్నాడు, మరియు పాపముల విషయమై శుద్ధీకరణము తానే చేసారు". తన ప్రాణము నర్పించారు. తిరిగి లేచారు గనుక ఆయన

"ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండెను", ఆయన హెచ్చించబడ్డారు, సర్వాధికారము కలిగియున్నారు (ఎఫెసీ 4:10 ఫిలిప్పీ 2:9; కీర్తన 110; లూకా 22:69 మత్తయి 28:18; యోహా 19.2). క్రొత్త నిబంధన పుటలద్వారా దేవుడు మనతో ఎవరి ద్వారా మాటలాడెనో ఆయన యొక్క పరిస్థితి తత్వము యిది.

ప్రవక్తల కంటె కుమారుడు శ్రేష్టుడైనందున క్రీస్తు ద్వారా యెహోవా యిచ్చిన బయల్పాటును గూర్చి మనం యేమి నేర్చుకోగలము? సూక్ష్మంగా యిది: "దేవదూతల ద్వారా (సీనాయిలో) పలుకబడిన వాక్యము (గలతీ 3:19; అపో.కా. 17:53) స్థిరపరచబడినందున, ప్రతి అతిక్రమమును అవిధేయతయు న్యాయమైన ప్రతిఫలము పొందియుండగా, ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము?" (హెబ్రీ 2:2,3). కుమారుని ద్వారా సువార్త ద్వారా అనుగ్రహింపబడిన రక్షణను నిర్లక్ష్యము చేస్తే తప్పించుకొనలేము, దానిని మనం చులకనగా చూస్తే ధర్మశాస్త్రము విధించిన శిక్షకంటె అత్యధికమైనది మనకు ప్రాప్తించును,

తరువాత హెబ్రీపత్రిక లేఖకుడు యూదాలలోనుండి క్రైస్తవులైనవారు తిరిగి యూదా మతమునకు మరలే ప్రమాదములో యుండగా వారికి యిట్లు హెచ్చరిక చేసాడు: "ఎవడైనను మోషేధర్మ శాస్త్రమును నిరాకరించిన యెడల ఇద్దరు ముగ్గురు సాక్షుల మాట మీద కనికరింపకుండా వాని చంపించుదురు. ఇట్లుండగా దేవుని కుమారుని పాదములతో త్రొక్కి తాను పరిశుద్ధపరచబడుటకు సాధనమైన నిబంధన రక్తమును అపవిత్రమైనదిగా ఎంచి కృపకు మూలమగు ఆత్మను తిరస్కరించినవాడు ఎంత ఎక్కువైన దండనకు పాత్రుడుగా ఎంచబడునని మీకు తోచును?"

క్రీస్తులోనుండి తొలగిపోతే ఎంత తీవ్రమైనది? మరణదండనమంత తీవ్రమైనది. "వారు భూమి మీద నుండి బుద్ధి చెప్పినవానిని నిరాకరించినప్పుడు (ఇశ్రాయేలీయులు అరణ్యములో) తప్పించుకొనకపోయిన యెడల పరలోకము నుండి బుద్ధి చెప్పుచున్నవానిని విసర్జించు మనము తప్పించుకొనకపోవుట మరి నిశ్చయము గదా! (హెబ్రీ 12:25)". తొలగిపోతే మరణమే.

క్రీస్తును చూడాలంటే ప్రేమయే ప్రాముఖ్యము. అవును. భయము కాదు గాని, కృతజ్ఞతయే మనలను నమ్మకస్థులుగా యుంచవలెను (హెబ్రీ 12:28). అయితే ప్రేమ, కృతజ్ఞతలు మనలో లోపించినప్పుడు "మన దేవుడు దహించు అగ్నియై యున్నాడను" సంగతి మరచిపోరాదు (హెబ్రీ 12:29).

– రెక్ బేంక్స్.

# పరలోకమందున్న దేవుడు

## (The God in Heaven)

- JOSHUA GOOTAM

బబులోను సామ్రాజ్యాధిపతి యగు నెబుకద్నెజరు తన యేలుబడియందు కలలు కనెను. తాను కనిన కలలను తనకు తెలియజెప్పుటకై రాజు తన సముఖమునకు శకునగాండ్రను, గారిడీ విద్య గలవారిని మాంత్రికులను, కల్దీయులను పిలువ నంపించెను గాని వారెవరును రాజు కనిన కలలను, వాటి భావమును తెలియజెప్ప లేకపోయిరి. అయితే రాజునకు భావము తెలియజెప్పగల దానియేలు అనునొక మనుష్యుడు బబులోను చెరలోయున్న యూదులలో ఒకడుండెను. అతడు రాజు సన్నిధికి కొనిపోబడెను. "రాజు - నేను చూచిన కలయు దాని భావమును తెలియ జెప్పుట నీకు శక్యమా! అని బెల్తెషాజరు అను దానియేలును అడుగగా దానియేలు రాజు సముఖములో ఈలాగు ప్రత్యుత్తర మిచ్చెను- రాజడిగిన యీ మర్మము జ్ఞానులైనను, గారడీవిద్యగల వారైనను, శకునగాండ్ర యినను, జ్యోతిష్కులయినను తెలియ జెప్పజాలరు. అయితే మర్మములను బయలు పరచగల దేవుడొకడు పరలోకమందున్నాడు. అంత్యదినముల యందు కలుగబోవు దానిని ఆయన రాజగు నెబుకద్నెజరునకు తెలియ జేసెను" అని చెప్పి పరలోకమందున్న దేవుడే నిజమైన దేవుడని నిరూపించుచు దానియేలు రాజు కనిన కలలను, వాటి భావమును సంపూర్తిగా విడమర్చి చెప్పెను. "అంతట రాజగు నెబుకద్నెజరు దానియేలునకు సాష్టాంగ నమస్కారము చేసి, అతని పూజించి నైవేద్య ధూపములు అతనికి సమర్పింప ఆజ్ఞాపించెను. మరియు రాజు - ఈ మర్మమును బయలు పరచుటకు నీవు సమర్థుడవైతివే; నీ దేవుడు దేవతలకు దేవుడును, రాజులకు ప్రభువును, మర్మములను బయలు పరచువాడునై యున్నాడని దానియేలునకు ప్రత్యుత్తర మిచ్చెను. అప్పుడు రాజు దానియేలును బహుగా హెచ్చించి అనేక గొప్పదానము లిచ్చి అతనిని బబులోను సంస్థానమంతటి మీద నియమించెను" (దాని 2:28-46).

దానియేలు సేవించు దేవుడే నిజమైన దేవుడని రాజగు నెబుకద్నెజరు మహదానందముతో అంగీకరించెను. పరలోక మందున్న నిజదేవుని శక్తిని, జ్ఞానమును అతడు గ్రహించి ఆయన యందు

విశ్వసించుటకు మొదలిడెను.

బైబిలు గ్రంథము దేవుని ఉనికిని గొప్ప వాస్తవముగా మనకు ప్రబోధించుచున్నది కాని దేవుడున్నాడని నిరూపించుటకు అది ప్రయత్నించుట లేదు. అందువలన బైబిలు లోని మొదటివచనమే "అది యందు దేవుడు" అనే పదములో ఆరంభమగుచున్నది. దానియేలు కూడ నెబుకద్నెజరు యెదుట నిలబడి 'దేవుడొకడు పరలోక మందున్నాడు' అని ధైర్యముగ పలికెను.

పరలోకమందున్న దేవుని గూర్చి ప్రజలలో పలు రకములైన అభిప్రాయములు లేకపోలేదు. ఆయన మనుష్యుని వలెనే యున్నాడు గాని మానవునికంటె గంభీరుడని కొందరి అభిప్రాయము. ఆయన మూర్తిత్వము, వ్యక్తిత్వము లేని వాడని ఆయన సహజముగా అన్నిచోట్ల యున్నవాడని అయితే ప్రత్యేకముగా ఏ ఒక్కచోట యందువాడు కాదని మరికొందరి అభిప్రాయము. మరి ఇంకా కొందరయితే దేవుడు, ప్రకృతి- ఈ రెండు ఒకటే యని తలంతురు. మానవులలో ఈనాడు కూడ ఇట్టి అభిప్రాయములుండుటచే దేవుని యొక్క తత్వమును లేక ఆయన సహజ లక్షణములను తెలిసికొనుట అతి ప్రాముఖ్యమై యున్నది. దైవ లక్షణములను మనము గ్రహించిన తరువాత ఆయన ఉనికి యొక్క సాదృశ్యములను తెలియజెప్పుట ఏమంత కష్టము కాదని నా యభిప్రాయము. మనకు తెలియబడని దేవునియందు మనము విశ్వాసమెట్లు ఉంచగలము? ఉంచలేము గదా? అందువల్లనే దేవుడు తన్ను తాను మనకు బయలుపరుచుకొనవలసి వచ్చెను. ఒకే ఒక్క నిజదేవుడైన యెహోవా తన గ్రంథమందు ఇట్లు మనకు పరిచయము చేసికొనుచున్నాడు: "నేను యెహోవాను, మరి ఏ దేవుడును లేడు. నేను తప్ప ఏ దేవుడును లేడు. తూర్పు దిక్కు నుండి పడమటి దిక్కు వరకు నేను తప్ప ఏ దేవుడును లేడని జనులు తెలిసికొనునట్లు నీవు నన్ను ఎరుగకుండి నప్పటికిని నిన్ను సిద్ధపరచితిని. యెహోవాను నేనే, నేను తప్ప ఏ దేవుడును లేడు" (యెష 45:5,6). యెషయా 44:6 లో "నేను మొదటి వాడను, కడపటివాడను, నేను తప్ప ఏ దేవుడును లేడు" అని ఆయన పలుకు చున్నాడు. "నేను తప్ప వేరొక దేవుడున్నాడా? ..... ఉన్నట్టు నేనెరుగను'' అని 8వ వచనములో ఆయన పలుకుచున్నాడు. "నీ దేవుడైన యెహోవాను నేనే...నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు. పైన ఆకాశమందే గాని, క్రింద భూమియందే గాని క్రింద నీళ్ళయందే గాని యుండు దేని రూపము నయినను, విగ్రహము నయినను నీవు చేసికొన కూడదు; వాటికి సాగిల పడకూడదు, వాటిని పూజింపకూడదు" అని నిర్గమ 20:24 లో ఆయన చెప్పుచున్నాడు. గనుక ఒకే ఒక్కడై యున్న ఈ నిజదేవుని తెలిసికొనుట ఎంతో ప్రాముఖ్యమైయున్నది.

దేవుని నిజలక్షణములను పరిశోధించి తెలిసికొనుటకు మనము మొదలిడిన యెడల దానికి అంతు ఉండదు అని కొందరు నమ్ముదురు. కొంతమట్టుకు ఈ మాట సరియైనదే. ఏలయనగా దేవుడెరిగిన దంతయును మానవుడు ఎరుగజాలడు. అట్లయిన దేవుని యంతటి జ్ఞానమును మానవుడే కలిగి యుండును. అయితే దేవుడు అమితమయినవాడు. మానవుడు మితము చేయబడినవాడు. "దేవుడు భీకరమైన మహిమను ధరించుకొని యున్నాడు. సర్వశక్తుడగు దేవుడు మహాత్మ్యము గలవాడు. ఆయన మనకు అగోచరుడు" అని యోబు 37:22-23లో వ్రాయబడి యున్నది. తనను గూర్చియున్న సంగతులన్నింటిని దేవుడు మానవులకు బయలుపరచలేదు. ఆయన బయలుపరచకుండా యున్న సంగతులు అనేకములు కలవు. ఆయన క్రియలన్నిటిని గూర్చి కూడ ఆయన మనకు బయలుపరచి యుండలేదు. అందువలన దైవత్వాన్ని మనము పరిశోధించునపుడు మనము సాధించలేని అనేక సమస్యలను ఎదుర్కొనుట సహజమే. అందుకే "రహస్యములు మన దేవుడైన యెహోవాకు చెందును. అయితే మనము ఈధర్మ శాస్త్ర వాక్యములన్నిటి ననుసరించి నడుచుకొనునట్లు బయలు పరచబడినవి యెల్లప్పుడు మనవియు మన సంతతి వారివియు నగునని'' మోషే బైబిలునందు లిఖించెను (ద్వితీ 29:29).

యోబు గ్రంథము 38,39 అధ్యాయ ములలో భక్తుడైన యోబునకు దేవుడు కొన్ని ప్రశ్నలు వేసెను. దేవుని నిగూఢ రహస్యము లలో కొన్నిటిని మాత్రమే అక్కడ దేవుడు ఎత్తిచూపెను. వాటిలో దేనికిని యోబు జవాబీయ లేకపోయెను. విజ్ఞాన శాస్త్రము ప్రబలియున్న నేటి దినములలో కూడ వాటికి మానవులు సరియైన జవాబు నీయలేని పరిస్థితిలో యున్నారు.

రహస్యములు మన దేవుడైన యెహోవా కు చెందును అని చెప్పుచున్న వాక్యమే, బయలుపరచబడినవి యెల్లప్పుడు మనవియు, మన సంతతి వారివియునని చెప్పుచున్నది. దేవుడు మానవునికి తన్నుతాను అనేక రీతులుగ బయలు పరచుకొనెను. దేవుని గూర్చి మానవుడు తెలిసికొనుటకు అనేక సంగతులు కలవు. ప్రకృతిద్వారాను, ఆయన చేతిపని ద్వారాను దేవుడు తన్ను తాను బయలుపరుచుకొనెను. అందుకే "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది. పగటికి పగలు బోధ చేయుచున్నది. రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది" యని దావీదు మహారాజు వ్రాసెను (కీర్త 19:1-2). "ఎందుకనగా దేవుని గూర్చి తెలియశక్యమైనదేదో అది వారి మధ్య విశదమైయున్నది; దేవుడే అది వారికి విశదపరచెను. ఆయన అదృశ్య లక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు, దేవత్వమును,

జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటబడు చున్నవి'' యని రోమా 1:19,20లో అపొ.పౌలు వ్రాసెను.

దేవుని లక్షణములను, ఆయన తత్వమును మనము గ్రహించుకొనుట ఏమంత కష్టము కాదు. బైబిలు అను పరిశుద్ధ గ్రంధమందు ఆయన తన్ను తాను మనకొరకు ప్రత్యేకముగా బయలుపరచుకొనెను. నిజానికి దేవుని గూర్చిన అనుభవజ్ఞానము మనము పొందు నిమిత్తము దేవుడు తన పరిశుద్ధ ఆత్మ ద్వారా బైబిలును లిఖించి మనకిచ్చెను. యేసు క్రీస్తు ద్వారా పరలోకమందున్న దేవుడు మరింత వ్యక్తిగతముగా తన్నుతాను బయలు పరచుకొనెను. "నిరాక్షేపముగా దైవభక్తిని గూర్చి న మర్మము గొప్పదై యున్నది; ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను. ఆత్మ విషయ మున నీతిపరుడని తీర్పునొందెను. దేవదూత లకు కనబడెను, రక్షకుడని జనములలో ప్రకటింపబడెను. లోకమందు నమ్మబడెను ఆరోహణుడై తేజోమయుడయ్యెను" (1 తిమో 3:16). దేవుడు లోకమును తనలో క్రీస్తునందు సమాధాన పరచుకొను నిమిత్తము యేసుక్రీస్తును ఈ లోకమునకు పంపెను (2 కొరింధీ 5:19). నన్ను చూచినవాడు తండ్రియైన దేవుని చూచి యున్నాడని యేసు ప్రకటించెను (యోహా 14:9). ఇంకొక మాటలో నేనే దేవుడనని యేసు ప్రకటించెను. నేనే ఆయనననని మీరు విశ్వసింపని యెడల మీరు మీపాపములలోనే యుండి చనిపోవుదురని యేసు చెప్పెను (యోహాను 8:24). మన పాపములోనే మనము మరణించిన యెడల నరకము తధ్యము. అట్లుగాక మనము యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించి, పాపముల విషయమై మారుమనస్సు నొంది, క్రీస్తును ఒప్పుకొనుచు ఆయన నామములోనికి బాప్తిస్మము పొందిన యెడల నరకము నుండి రక్షించబడుదుము.

*- జాషువా గూటం*


యెహోవా రాజ్యము చేయుచున్నాడు
జనములు వణకును
ఆయన కెరూబులమీద ఆసీనుడై
యున్నాడు భూమి కదులును.
సీయోనులో యెహోవా మహోన్నతుడు
జనములన్నిటిపైన ఆయన
హెచ్చి యున్నాడు.
భయంకరమైన నీ గొప్ప నామమును
వారు స్తుతించెదరు.
యెహోవా పరిశుద్ధుడు.
కీర్తన 99:1-3

# ఆదికాండము మొదటి అధ్యాయములోని దినములు

# 24 గంటల వ్యవధి గలవా?

(Were The Days in Genesis One, 24 hour Periods?)

- Glenn Colley




సృష్టి క్రమములో యున్న అందాన్ని పాడుచేయుచు కొందరు ఆదికాండము మొదటి అధ్యాయములో యున్న దినాలు 24 గంటల వ్యవధి గలవి కాదని చెబుతారు, వారి మాటలను బట్టి మొదట్లో ఆ దినములు సుదీర్ఘకాలములు అని చెబుతు "ప్రభువు దృష్టికి ఒక దినము వెయ్యి సంవత్సరముల వలెను, వెయ్యి సంవత్సరములు ఒక దినము వలెను ఉన్నవని" 2 పేతురు 3:8 లో యున్న వాక్యాన్ని వారు చూపిస్తారు. వారి ఉద్దేశ్యాన్ని బట్టి మొదట్లో ఒక్కో దినము వెయ్యి సంవత్సరముల కాలము! అయితే ఈ భావార్ధము కేవలం బైబిలు విరుద్ధం. ఆ దినములు ఒక్కొక్కటి 24 గంటలకాలమే యనుటకు దిగువ నున్న కారణములను గమనించుము.

1. సృష్టి జరిగిన దినములు 24 గంటల కాలమే యని లేఖనములు స్పష్టము చేయుచున్నవి. నిర్గమ 20:8-11 ఈలాగు చెప్పుచున్నది, "విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము. ఆరు దినములు నీవు కష్టపడి నీపని అంతయు చేయవలెను. ఏడవ దినము నీ

దేవుడైన యెహోవాకు విశ్రాంతి దినము. దానిలో నీవైనను, నీకుమారుడైనను నీ కుమార్తెయైనను నీ దాసుడైనను నీ దాసియైనను నీ పశువైనను నీ యిండ్లలో నున్న పరదేశియైనను ఏ పనియు చేయకూడదు. ఆరు దినములలో యెహోవా ఆకాశమును భూమియు సముద్రమును వాటిలోని సమస్తమును సృజించి యేడవ దినమున విశ్రమించెను. అందుచేత యెహోవా విశ్రాంతి దినమును ఆశీర్వదించి దాని పరిశుద్ధపరచెను"

నిర్గమ 31:16-17 "ఇశ్రాయేలీయులు తమ తరతరములకు విశ్రాంతి దినాచారమును అనుసరించి ఆ దినము నాచరింపవలెను. అది నిత్యనిబంధన, నాకును ఇశ్రాయేలీయులకును అది ఎల్లప్పుడును గురుతై యుండును; ఏలయనగా ఆరుదినములు యెహోవా భూమ్యాకాశములను సృజించి యేడవదినమున పనిమాని విశ్రమించెనని చెప్పుము".

దేవుడు ఒక దినమును వెయ్యి సంవత్సరములతో పోల్చు చున్న యెడల అట్టి తారతమ్యము లేఖనాల్లో ఎందుకు లేదు?

2. అస్తమయమును ఉదయమును కలుగగా ఒక దినమైనట్లు బైబిలు చెప్పుచున్నది. (ఆది.కా. 1:5,8,13). మొదటి దినము,రెండవ దినము, మూడవ దినము, ఏడవ దినము, అనే సంఖ్య చెప్పబడెను. గనుక అది నేటివలెనే 24 గంటల వ్యవధి గల దినము, "మా తాతగారి దినములలో" అని మనం సంభాషించునప్పుడు ఆయన జీవించిన సంవత్సరములలో యని మన ఉద్దేశ్యం. గాని "మా తాతగారి మొదటి దినములో" లేక "రెండవ దినములో" అన్నప్పుడు 24గంటల వ్యవధిని గూర్చి మనం సూచిస్తాము గదా!

పరిశుద్ధాత్మావేశముతో లేఖకుడైన మోషే సృష్టి జరిగిన ఆరు దినములలో ప్రతి దినమును గూర్చి "అస్తమయమును ఉదయమును కలుగగా" ఒక దినము, రెండవదినము... ఆరవ దినమాయెనని స్పష్టముగ లిఖించినందున ఆధునికంగా తలెత్తిన ఈ సమస్యను దేవుడు ముందుగానే ఎరిగి అట్లు లిఖింపజేసెను.

3. సృష్టి జరిగించు దేవుని శక్తిని వెయ్యి సంవత్సరములు పొడిగించి, అదే శక్తిని బట్టి ఆయన సృష్టి ఆరుదినాల్లో జరిగించెనని నిరాకరించుట జ్ఞానయుక్తము కాదు.

ఈ విశ్వాన్నంతటినీ సృజించుటకు ఆయనకు శక్తి యున్నట్లయితే, ఆ శక్తిని బట్టి ఆయన ఆరుదినాల్లో జరిగించిన సృష్టి 24 గంటల కాలంలో సాధించారనే ఆయన మాటను మనం ఎందుకు అంగీకరించ కూడదు? మనం గ్రంథం చెప్పు మాటలను నమ్మువారముగ యుందుము!

*– గ్లెన్ కాలీ*

# సాతాను ఒప్పుకొనేదాన్ని నాస్థికుడు కాదంటాడు!

## (An Atheist Denies What the Devil Admits)

- Bill Dillon



'దయ్యములును నమ్మి వణకుచున్నవని" బైబిలు చెప్పుచున్నది (యాకోబు 2:19). నాస్థికుడు అంతవరకు వెళ్లడు, అతడు నమ్మనే నమ్మడు, నమ్మకుండుటకు కారణాలేమిటి? కొందరు ఇట్లంటారు:

1. "దేవుని చూడలేను గనుక దేవుని యందు నమ్మను". అట్లయితే చూడలేని

అనేక సంగతులను మనం నమ్ముచున్నాము గదా! ప్రేమ, ద్వేషము,గాలి, విద్యుచ్ఛక్తి మొ॥నవి.

2. "దేవుని ఉనికిని శాస్త్రయుక్తంగా నిరూపించలేము" బహుశా శాస్త్రజ్ఞుల యొద్ద సరిపడా పరిశోధనశాలలు పరికరములు లేవేమో! మన స్వంత అభిప్రాయములను బట్టి దేవుని కొలత వేయజాలము. "నేను కేవలం నీవంటి వాడినని నీవనుకొనుచుంటివి" యని అందుకే దేవుడన్నారు.(కీర్తన 50:21).

3. "దేవుని గూర్చి నాకంత తెలియదు". తనకు తెలిసినదంతా నమ్మువాని యొక్క మెదడు చాల పెద్దదైనా అయ్యుండాలి లేదా అతని విశ్వాసప్రమాణము బహుస్వల్ప మయినదై యుండాలి. దేవుడు మనకు బైబిల్ అనుగ్రహించారు. ఆయన గూర్చిన ఖచ్చితమైన సమాచారం అందులో ఉన్నది. అట్లే తన బాధ్యతలను గూర్చి కూడాను (అపో.కా 27:22-31; 22:16; రోమా12).

ఈలోకాన్ని మనం పరికించితే దేవుని గూర్చిన ఋజువులు అనేకములున్నాయి. కళాకారుడు లేకుండా కళాఖండముండ గలదా? నమూనాకారుడు లేకుండా నమూనా యుండునా? క్రియ లేకుండా ప్రతి క్రియ యుండునా? ప్రకృతి నిండా దేవుని తత్త్వము జ్ఞానము ప్రదర్శింపబడి యున్నది. గనుక దేవుడు లేడని బుద్ధిహీనుడు తన హృదయములో అనుకొనును (కీర్తన 14:1). ప్రతియిల్లు ఎవడైన ఒకని చేత ఎట్లు కట్టబడి యున్నదో అట్లే ఈ విశ్వము కూడాను, దాని సృష్టికర్త లేకుండా అదిలేదు (హెబ్రీ 3:4).

దేవుడు లేడని నాస్థికులు ఎంత అరచినా, దేవుని ఉనికి ఖచ్చితం. దేవుడు సజీవుడు!


- బిల్ డిల్లాన్



# నమ్మశక్యము కాని దేవుడు

## (An Unbelievable God)

- David Daffenbaugh



**యెషయా 1:1-20**

భవిష్యత్ అంతా అగోచరంగా యున్నది. నిరాశజనకం, అంధకారం. ఎందుకింత విపత్తు సంభవించినది?

యెషయా గ్రంథ ప్రారంభము ప్రోత్సాహజనకంగా లేదు. దేవుడు తన ప్రజలను గూర్చి చెబుతు, పిల్లలను పెంచి గొప్ప వారిగా చేసితిని గాని వారు నామీద తిరుగబడియున్నారనెను (యెష 1:2). ఎద్దు తన కామందు నెరుగును. గాడిద సొంతవాని దొడ్డి తెలుసుకొనును. గాని ఆయన ప్రజలు ఆయననెరగరు అని ఆయన ఆక్షేపించెను.(3 వచ), "పాపిష్టి జనమా, దోషభరితమైన ప్రజలార మీకు శ్రమ, వారు యెహోవాను విసర్జించి యున్నారు, ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధ దేవుని దూషింతురు. ఆయనను విడిచి తొలగిపోయి యున్నారు" అని ఆయన చెప్పెను (4 వచ). వారిని వ్యాధిగ్రస్థమైన శరీరముగా కూడ ఆయన వర్ణించెను. ప్రతివాడు నడినెత్తిని వ్యాధి కలిగియున్నాడు, అరికాలు మొదలుకొని నడినెత్తి వరకు స్వస్థత కొంచెమైనను లేదు. ఎక్కడ చూచినను గాయములు, దెబ్బలు, పచ్చిపుండ్లు గల శరీరముగా ఆయన వారిని పోల్చెను (5,6 వచ)

ఆహా! యేమిా చిత్రమో! నాటి కాలములో దేవుడు తన ప్రజలలో యేమిా మంచిని కనుగొనలేదు. వారు భక్తిపరులు కాదని కాదు. తరువాత, ఇదే అధ్యాయములో విస్తారమైన బలులు, దహనబలులు,

నైవేద్యములు, ధూపార్పణలతో వారాయన సన్నిధికి రావడాన్ని గూర్చి ఆయన చెబుతారు. గాని వారి పాపపు బ్రతుకు వలన దేవుడే అవి నాకు అక్కరలేదని వారికి చెప్పెను. "వాటి యందు నా కిష్టములేదు, అవి నాకు అసహనము పుట్టించు ధూపార్పణము, నేనోర్చజాలను," మీరు మీ చేతులు చాపు నప్పుడు మిమ్మును చూడక నా కన్నులు కప్పుకొందునని ఆయన సెలవిచ్చెను (యెషయ 1:10-15). దీనిని ఊహించ గలవా?

ఇప్పుడు నిజంగా ఆశ్చర్యమైనది వచ్చుచున్నది. అట్టి దుష్టజనాంగమును భూమిపై నుండి తుడిచివేయడం మానివేసి దేవుడు వారికొక సంగతి ప్రతిపాదించారు. వారు మార్చుకోవలసిన సంగతులను గూర్చి సలహాయిచ్చిన తరువాత దేవుడు "రండి మన వివాదము తీర్చుకొందము. మీ పాపములు రక్తమువలె ఎర్రనివైనను అవి హిమమువలె తెల్లబడును. కెంపువలె ఎర్రనివైనను గొర్రెబొచ్చు వలె తెల్లని వగును. మీరు సమ్మతించి నామాట వినిన యెడల మీరు భూమి యొక్క మంచిపదార్థములను అనుభవింతురు" (18-19 వచ).

దేవుడు నిజముగా నమ్మతగినవాడు. ఆయన కృప, దయా, దాక్షిణ్యములు మానవ ఊహకతీతములు. ఎంత ఘోరపాపి కయినను దేవుడు నిరీక్షణ నొసగుచున్నారు. అరికాలు మొదలుకొని నడినెత్తి వరకు పాపపు పుండ్లు కలిగియున్నను, దేవుడతనికి నిరీక్షణతో కూడిన ఆహారము నిచ్చుచున్నారు.

దేవుడు ఇశ్రాయేలీయులతో యేమి చెప్పారో అది నేటికీ సత్యమే. నమ్మశక్యం కాని దేవుని ప్రేమను అనుభవించాలంటే మనం సమ్మతించి ఆయన మాటలను వినాలి. మనము సమ్మతించకపోయిన యెడల అది తిరుగుబాటుగ ఎంచబడును (20 వ). యేసుక్రీస్తు "తనకు విధేయులైన వారందరికిని నిత్యరక్షణకు కారకుడాయెను" (హెబ్రీ 5:9). మనయొక్కయు ఈ లోకము యొక్కయు పాపములను గమనించిన తరువాత మనలను రక్షించుటకు నమ్మ శక్యము కాని దేవుడు న్నాడని తెలుసుకొనుట ఆశ్చర్యము కాదా?

*- డేవిడ్ డిఫిన్‌బాగ్*

## When the Spirit Stirs

*Be not encrusted with the*
*barnacles of yesterday*
*Which seethe and drip with*
*The indignation of coruption.*

*But rather bathe in His*
*Righteousness*
*When the Spirit stirs*
*Waters to healing*

- Ima Keeling Huff

# దాని వేగవంతమైన యభివృద్ధి వలన క్రైస్తవ్యము యదార్థము

## ( Christianity is Proven true by its Rapid Growth)

- Roger Dickson

అపొస్తలుల కార్యముల గ్రంథములో క్రైస్తవ్యము యదార్థమని వ్రాయుచు గ్రంథ కర్తయైన లుకా దానియొక్క వేగవంతమైన యభివృద్ధిని గూర్చి వ్రాసాడు. మానవ కల్పిత మతములు అంత త్వరితగతిని వ్యాపించవు అని అతడు వాదించాడు. రోమా ప్రభుత్వపు ఎరుకలో ఉన్న మానవ కల్పిత మతములు చాల మందకొడిగ వ్యాపించాయి. గాని క్రైస్తవ్య మయితే యెరూషలేములో అగ్నిపర్వతమువలె బ్రద్దలై వ్యాపించినది. దైవానుగ్రహము లేనిదే దాని వేగవంతమైన యభివృద్ధి గూర్చి యేమని చెప్పుకొందుము? దాని యభివృద్ధి దైవికమే అయితే దానియందున్న విశ్వాసులు మోసపోయారని మనం నిందించలేము.

అపొస్తలుల కార్యముల గ్రంథములో ఆరంభములోనే క్రైస్తవ్యము వ్యాప్తి చెందడాన్ని గూర్చి లూకా వ్రాసాడు. పెంతెకొస్తు దినమున "అతని వాక్యము నంగీకరించిన వారు బాప్తిస్మము పొందిరి, ఆ దినమందు యించుమించు మూడువేల మంది చేర్చ బడిరి" (అపొ.కా. 2:41). "మరియు రక్షణ పొందుచున్న వారిని అనుదినము ప్రభువు వారితో చేర్చుచుండెను" (2:47). ఈ ఉద్యమము ఇట్లు వ్యాప్తిజెందెను: "వాక్యము వినిన వారిలో అనేకులు నమ్మిరి. వారిలో పురుషుల సంఖ్య యించుమించు అయిదు వేలు ఆయెను" (4:4). "దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య యెరూషలేములో బహుగా విస్తరించెను; మరియు యాజకులలో అనేకులు విశ్వాసమునకు లోబడిరి" (6:7).

తరువాత క్రైస్తవులు హింసవలన చెదరిపోయిరి. "చెదరిపోయినవారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి" (8:4). సమరయలో వారు విస్తరించిరి (9:31). యొప్పేలో అనేకులు ప్రభువునందు విశ్వాసముంచిరి (12:24). పిసిదియలోని అంతియొకయలో "ప్రభువు వాక్యము ఆ



ప్రదేశమందంతటను వ్యాపించెను" (13:49). పౌలు బర్నబాలు సువార్త దండయాత్ర జరిపి వచ్చిన తరువాత అంతియొకయలో నిలిచి యింక అనేకులతో కూడ ప్రభువు వాక్యము బోధించుచు ప్రకటించుచు నుండిరి (15: 35).

థెస్సలోనికయలో "భక్తి పరులగు గ్రీసు దేశస్థులలో చాల మందియు ఘనతగల స్త్రీలలో అనేకులును ఒప్పుకొని పౌలుతోను సీలతోను కలిసికొనిరి'' (17:4). "కొరింథీయు లలో అనేకులు విని విశ్వసించి బాప్తిస్మము పొందిరి" (18:8). ఎఫెసులో "ప్రభావముతో ప్రభువు వాక్యము ప్రబలమై వ్యాపించెను" (19:20).

లూకా యొక్క వివరణ, వాదన స్పష్టము. సందేహ శీలులు క్రైస్తవ్యము యొక్క వేగవంతమైన వ్యాప్తిని ఎట్లు కాదన గలరు? మానవకల్పిత మతములు అట్లు విశ్వ వ్యాప్తము కాలేదు గదా? మానవ కల్పిత మతముల కొలబద్దనే మనం క్రైస్తవ్యమునకు వర్తింపజేయులేము. క్రైస్తవ్యము, దాని యభివృద్ధి కేవలం దైవికమే గాని వేరొకటి కాదు. అది మనుష్యుల వలన కలిగినది కాదు.

– రోజర్ డిక్సన్

NO AMOUNT OF TRUTH IN THE HEAD MAKES UP FOR A LACK OF LOVE IN THE HEART.

## How do I find the way out?

If all of us are sinners, the most important information we can learn is the method for cleansing our souls. More than food and housing, we need forgiveness. We need peace of heart. How do we find the way out? How do we avoid the penalty for sin, which is spiritual death?

The Bible declares in Romans 8:1, "There is there fore now no condemnation to those who are in Christ Jesus, who do not walk according to the flesh, but according to the Spirit."


If escape is in Christ Jesus, where do we learn about Him? In John 5:39, Jesus said, "You search the Scriptures, for in them you think you have eternal life; and these are they which testify of Me."

Some times people deliberately avoid studying, hoping that they will be spared, punishment, even if they are wrong, because of their "ignorance". But ignorance is no excuse. We must search to learn the truth. We owe this to ourselves and to those under our influence.

# బైబిలును నీవు నమ్మవచ్చు

## (You Can Trust The Bible)

- Salvador D. Cariaga



మనకు నేడు లభ్యమగుచున్న బైబిలును నమ్మవచ్చునో లేదో యని కొందరు శంకించుదురు . "గత కాలములలో బైబిలును మార్చలేదని మనం ఎట్లెరుగుదుము?" అని వారంటారు బహుశా నీవు కూడ అట్లే తలంచి యుండవచ్చును గాని బైబిలును మనం నమ్మవచ్చు.

మొదటిగా, బైబిలు దైవావేశము వలన కలిగినదని తనకుతానే చెప్పుకొనుచున్నది. భక్తిగల జనులు దానిని తయారు చేయలేదు. ప్రతి లేఖనము దైవావేశము వలన కలిగెనని అపో. పౌలు చెప్పాడు: "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగ సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించు టకును, తప్పు దిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2 తిమో 3:16-17). యేసు తన శిష్యులతో "మీ తండ్రి ఆత్మ మీలో ఉండి మాటలాడు చున్నాడే గాని మాటలాడు వారు మీరు కారు"అని చెప్పెను (మత్తయి 10:20). ''ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింప బడినవారై దేవుని మూలముగ పలికిరి" యని అపో. పేతురు నుడివెను (2 పేతురు 1:21).

రెండవదిగా, మూడవ శతాబ్దములో వ్రాయబడిన పురాతన ప్రతులు శతాబ్దములు గడచినను మార్పులేనివై యున్నవి. కొన్ని

స్వల్ప మార్పులు వాటిలో యున్నాయి, నిజమే, అవి అక్షర దోషములు, కొన్ని మాటలు లేకపోవుట, ఒక్కోసారి కొన్ని పదములే కనబడక పోవుట యనునవి. అయినను అవి అతి స్వల్పమైనవే, సరిగదా ఆ వచనములోని భావార్ధమును అవి ఏ మాత్రము మార్చలేదు. యిది ఆశ్చర్యం .

మూడవదిగా, బైబిలు పుటలలో జీవితాన్ని మార్చే వర్తమానమున్నది గనుక దానిని నమ్మవచ్చును. అది విశ్వాసము, నిరీక్షణ, సంతోషము, శాంతి, రక్షణ మన కనుగ్రహించుచున్నది. తుఫానులలో అది మనకు ఆశ్రయమిచ్చును, అలసిన వారి కది శక్తినిచ్చును. అంధకారములో యన్నవారికి వెలుగునిచ్చును. శతాబ్దాల తరబడి బైబిలు కోట్లాది ప్రజలకు సహాయము చేసినది. వారు హింసలను, శ్రమలను, బాధలను సహించి జయించునట్లు సహాయం పడింది. జయజీవితమునకు వారిని నడిపింది. నీవుకూడ బైబిలు నుండి శక్తిని జ్ఞానమును, వివేకమును సంపాదించ వచ్చును. దాన్ని చదువుము, ధ్యానించుము, దానికి లోబడుము.

\- *సాల్వడోర్ కరియాగ.*

# *Do More*

*Do more than exist ---*
*live,*

*Do more than touch ---*
*feel,*

*Do more than look ---*
*observe,*


*Do more than read ---*
*absorb,*

*Do more than hear ---*
*listen,*

*Do more than listen---*
*understand*

*Do more than think---*
*ponder*

*Do more than talk ---*
*say something*



# బైబిలును ఎందుకు నమ్ముచున్నానంటే...?

(Why I believe The Bible)

- Hollis Miller



కొందరు బైబిలును నమ్మరు. బహుశ బైబిలుకు భిన్నమైన వేదాంతాన్ని వారు అనుసరించుచున్నారు. కొందరు దానిని గూర్చి ఎరుగకయున్నారు. మరికొందరు దానిని గూర్చి భిన్నమైన భావాలను విన్నారు.

ఆరువదిఆరు పుస్తకాలు సంపుటియై బైబిలు సాటిలేని ఒక గ్రంథమైయున్నది. అది దేవుడు చేసిన సృష్టి కథతో ఆరంభమై మానవ చరిత్ర కథ అంతముతో ముగియుచున్నది. బైబిలును నేను నమ్ముటకు కారణములు

అనేకములున్నాయి.

1. బైబిలు ఇంకాయున్నది (**The Bible Exists**). యితర పురాతన గ్రంథాలు కూడా నేడున్నాయి, నిజమే గాని బైబిలు దగ్గర అవి కొరగానివి.

2. బైబిలు చెప్పిన సంఘటనలు, ప్రజలు ప్రదేశాలు వాస్తవమని మనం ఎరుగుదుము. అది పురాణముల వలె కట్టు కథలు చెప్పదు.

3. బైబిలులో అద్భుతమైన సమైక్యత యున్నది. దానిని అనేకులు 1600 సంవత్సరముల కాలములో వ్రాసినను గొప్ప ఏకత్వము అందులో యున్నది.

4. బైబిల్ భవిష్యత్ సంఘటనలను ఖచ్చితంగా చెప్పుచున్నది. పరిశుద్ధాత్మ పర్యవేక్షణ లేకుండా అవి అట్లు లిఖింపబడి యుండలేదు. మెస్సీయ యొక్క శ్రమలను యెషయా విపులంగా చిత్రీకరించాడు. అందుకు కారణాలను వివరించాడు (యెషయా 53). "ఆ రాజుల కాలములో పరలోకమందున్న దేవుడు" ఒక రాజ్యమును స్థాపించును. దాని కెన్నటికి నాశనము కలుగదు అని దానియేలు లిఖించాడు (దానియేలు 2:44).

5. యేసును ఎరిగినవారు ఆయనే మానవజాతి రక్షకుడని విశ్వసించారు. పరిశుద్ధాత్మావేశము వలన వారు క్రొత్త నిబంధన గ్రంథాన్ని లిఖించారు. సమాధి చేయబడిన తరువాత యేసు మరణం జయించి తిరిగి లేచారని వారు విశ్వసించారు. ఆయన కొరకు, ఆయన వర్తమానము కొరకు వారు తమ జీవితాలను ఇష్టపూర్వకంగా సమర్పించారు. సత్యం, అసత్యముల మధ్యనున్న భేదాన్ని ఎరిగి యుండిన వివేకులు వారు.

6. బైబిలు అనుగ్రహించు నైతిక ఆత్మీయ నడిపింపు మరియే సాహిత్యములోను కానరాదు.


బైబిలును నమ్మకుండా యుండుటకు నిజానికి మానవునికి కారణం యేదీలేదు. మానవుని ప్రతివిధమైన ప్రశ్నలకు జవాబిచ్చుటకు బైబిలు వ్రాయబడలేనందున అతని ఊహాజనిత ప్రశ్నలను అది పరిశీలించదు. దేవుని యెడల మానవునికి, మానవునికి యెడల దేవునికి యున్న సంబంధాన్ని అది బయలుపరుచుచున్నది. అదియే దాని ధ్యేయము. అందుకే " నీ వాక్యము నాపాదములకు దీపమును నా త్రోవకు వెలగునైయున్నదని" కీర్తనకారుడు దావీదు వ్రాసాడు (కీర్తన 119:105). అది ముమ్మాటికి నిజం.

–హోలిస్ మిల్లర్

# దేవుని చిత్తము, మానవుని భ్రమ

## (God's Will and Man's Whims)

- Dalton Key



దేవుని వాక్యము, మానవుని యభిప్రాయములు ఎల్లప్పుడు పరిపూర్ణ ఏకత్వము ప్రదర్శించవు. దిగువ సంగతులనాలోచించుము.

దేవుని ప్రేమించుట ప్రాముఖ్యము, ఆయన ఆజ్ఞ గైకొనుట కాదు అని మానవుడంటాడు. I యోహాను 5:3లో దేవుడు ఇట్లనుచున్నారు. "మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట". "మీరు నన్ను ప్రేమించిన యెడల నా దేవుని ఆజ్ఞలను గైకొందురు" అని యేసు చెప్పెను. (యోహా 14:15).

అన్ని సంఘములు మంచివే, నీకిష్టమొచ్చిన సంఘములో చేరవచ్చునని మానవుడు చెబుతాడు. గాని దేవుడు తన కుమారుని ద్వారా "నా సంఘమును నేను కట్టుదును" అని చెప్పారు (మత్త 16:18). ఆ సంఘమే క్రీస్తు యొక్క శరీర మని దేవుని వాక్యం చెప్పుచున్నది (ఎఫెసీ 1:22-23). మరల ఉన్న 'శరీరము ఒక్కటే' యని కూడా

అది వక్కాణించుచున్నది. ఎఫెసీ (4:4)

బాప్తిస్మము అవసరమేగాని రక్షణకు దానికి సంబంధము లేదని మానవుడు చెబుతాడు. గాని "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును" అని దేవుని వాక్యము చెప్పుచున్నది (మార్కు16:16). మరల "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది" యని I పేతురు 3:21 చెప్పుచున్నది.

దేవుడు ప్రేమయై ఉన్నాడు. గనుక ప్రేమనుబట్టి దేవుడు ఎవరిని నశింపజాలడని మానవుడు చెబుతాడు. నిజమైన దేవుడు తన ప్రేమను మనకు ప్రకటించుచున్నాడు. (I యోహాను4:16) గాని "ప్రభువైన యేసు తన ప్రభావమును కనబరుచు దూతలతో కూడ పరలోకము నుండి అగ్ని జ్వాలలతో ప్రత్యక్షమై దేవుని నెరుగనివారికిని, మనప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయుననని" వాక్యము చెప్పుచున్నది.(II థెస్స 1:7-9).

దేవుని ఆరాధన వ్యక్తిగతమైనది; ఆరాధించడానికి లేఖనాధారమేమీ మనకు అక్కరలేదని మానవుడంటాడు,గాని దేవుని వాక్యము ఇట్లు చెప్పుచున్నది:" దేవుడు ఆత్మనుగాక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను" (యోహాను 4:24) అయితే సత్యమనగా యేమిటి? దేవుని వాక్యమే సత్యము (యోహాను 17:17).

మనం మానవుని భ్రమకు లొంగిపోదుమా? లేక దేవుని చిత్తమునకు లోబడుదుమా?

- డాల్టన్ కీ

## *Why?*

As I Journey through
this land
Of sin and pain and
death,
I see people all around
me
Strive for things they
cannot get,

And I think about the
question
Asked by Christ long years
ago:
Where in is all the
profit
If a man shall lose his
soul?

*- Betty Burton Choate*

# లేఖనముల ఆదరణ

(The Comfort of Scripture)

- Herbert Lockyer

ఆత్మీయ పోరాటమును గూర్చి భయపడుచున్న యెడల, అది తీవ్రముగా యున్నయెడల 27వ దా.కీర్తన చదువుము.

ఆత్మీయ తృష్ణలో వెనుకబడియున్న యెడల రోమీయులకు 8వ అధ్యాయము చదువుము.

దేవుని యెడల, ఇతరుల యెడల నీ ప్రేమ బలహీనంగాయుంటే I కొరింథీ 13 చదువుము.

దేవుని ధర్మ శాస్త్రము విషయంలో నీకు సరిపడినంత జ్ఞానం లేని యెడల నిర్గమ 20 చదువుము; మత్తయి 22:34-40 కూడ చదువుము.

క్షమించడానికి క్షమాపణ కోరడానికి నీకు కష్టంగా యుంటే కీర్తనలు 32:51; మత్తయి 18 ని చదువుము.

పరలోక దృశ్యము చూడాలనుకొంటే ప్రకటన 21,22లను చదువుము.

నిత్యజీవితం కాంక్షించుచుంటే యోహాను 3:1-18 చదువుము.

నిరాశ చెందియుంటే యెషయా 40 చదువుము, సంశయము, అవిశ్వాసముతో యుంటే హెబ్రీ 11,12 చదువుము.

నిన్ను ఎదురాడు వారిని గూర్చి విసుగు చెంది యుంటే కీర్తనలు 37:1-7 చదువుము. ఆదరణ లభిస్తుంది.

- హెర్బర్ట్ లాకియర్

యెహోవాయందు నమ్మిక యుంచువారు
కదలక నిత్యము నిలుచు సీయోను
కొండవలెనుందురు.
యెరూషలేము చుట్టు పర్వతములున్నట్లు
యెహోవా ఇది మొదలుకొని నిత్యము తన
ప్రజల చుట్టు ఉండును.
నీతిమంతులు పాపము చేయుటకు తమ
చేతుల చాపకుండునట్లు భక్తిహీనుల
రాజదండము నీతిమంతుల స్వాస్థ్యము
మీద నుండదు.
యెహోవా, మంచివారికి మేలు చేయుము
యథార్థహృదయులకు మేలు చేయుము.
తమ వంకరత్రోవలకు తొలగిపోవువారిని
పాపము చేయువారితో కూడయెహోవా
కొనిపోవును. ఇశ్రాయేలుమీద సమాధాన
ముండును గాక.

**కీర్తన 125:1-5**

# ప్రవక్తలను చంపుట

## (Killing The Prophets)

Jack w.Carter



ప్రవక్తయైన యిర్మియాను గూర్చి చదువుతున్నపుడు బైబిలు చరిత్రలో అతని కాలము చాల ప్రాముఖ్యమైనదని తెలిసికొన గలము. అతడు ప్రకటించినది యూదా ప్రజలకు, తదుపరి వచ్చు దేవుని ప్రజల తరము లందరికి వర్తించును.

యిర్మియా బుద్ధిపూర్వకంగా ప్రవక్త కాలేదు. అతడు విలపించు ప్రవక్త, అతడు

కోపోద్రేకుడైన ప్రవక్త. ప్రజలు దేవుని వర్తమానమును వ్యతిరేకించుచున్నందునను, ఆయన వర్తమానికుని చంపుటకు ఎంచుకొనినందునను దేవుడు వారిని శిక్షించాలని యిర్మియా దేవుని కోరాడు.

దేవుడు తన ప్రజలతో శతాబ్దముల తరబడి పనిచేయుచు, వారికి తన చిత్తమును తెలియజేయుటకు ప్రవక్తలను వినియోగించారు. దేవుని నుండి వచ్చిన వర్తమానాన్ని వారు చాలమట్టుకు ఇష్టపడేవారు కాదు. గనుక వారాయన ప్రవక్తలను చంపేవారు. ఎందువలన?

వార్తావాహుని చంపినందున వర్తమానము నిష్ఫలమగునా? అది వర్తమానమును మార్చునా? ప్రవక్తను చంపినందున వారికి కలిగే లాభం ఏమైనా ఉన్నదా?

మొదటిగా, అది ప్రజలకు ఇష్టము లేని వర్తమానమైతే అది నిజంగా దేవుని నుండి వచ్చినా, కాదని వారు తలంచేవారు. యిర్మియా కాలములోను, ప్రవక్తల కాలములోను ఏలాగో, అలాగే ప్రజలు తమకిష్టమైన వర్తమానాన్ని ప్రకటించే ప్రవక్తలను ఏర్పరచుకొని యున్నారు. యిది ఎన్నడు మారలేదు. రెండవదిగా యిది ఈలాగు జరుగుచున్నను నిజమైన వర్తమానమేదో వారిలో అనేకులు ఎరుగుదురు. వారు ఆ వర్తమానాన్ని అంగీకరించకూడదనుకొన్నారు, అంతే. 'ఇపుడు దేవుని వ్యతిరేకిద్దాం, తరువాత బహుశా దాని పర్యవసానాన్ని తప్పించుకొందాం' అని వారనుకొనేవారు.

వర్తమానికుని హతం చేయడం ఏ విధంగాను తెలివైన పనికాదు. దాని వలన కలిగే ప్రయోజనం, చేకూరే లాభం యేమి కానరాదు. దేవుడు తన ప్రజలతో సంప్రదించే విధానంలో వర్తమానికుడు ఒక భాగం మాత్రమే. మనం లక్ష్యపెట్టవలసినది ఆయన వర్తమానమునే గాని వర్తమానికుని కాదు.

వర్తమానికునికి యేమి జరిగినా, వర్తమానము ఎన్నడు మార్చబడదు. వర్తమానికులు అనేకులు చంపబడినను వర్తమానము నశించదు. అంత్యదినమున అది మనకు తీర్పు తీర్చును.


– జేక్ కార్టర్



# నిజమా, అబద్ధమా?

(True or False)

- Tony Lalli



"కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో - మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు; అపుడు సత్యము మిమ్మును స్వతంత్రులుగా చేయునని చెప్పెను" (యోహాను 8:31-32).

నేటి లోకము యదార్ధము, మోసము లపై తిరుగులాడుచున్నది. ఏది నిజము యేది అబద్ధము? అని ప్రజలు ఆలోచించు చున్నారు. నేనొక టీ.వి ప్రకటనను చూచాను. అందులో ఒక మనుష్యునికి తాను కొనే ప్రతి వస్తువు ఏదో ఒక దానిలో నకిలీదిలా కనబడేది. అంటే ఆ వస్తువు యదార్ధమైనది, అసలైనది కాదు. అయితే కొన్ని వస్తువులు

అవి కనబడుచున్న రీతిగా మంచివే. వాటిని కొన్నవాడు మోసగించబడడు. దేవుని వాక్యమునకు ఈ ఉదాహరణ సరియైనది. అనేకులు తమ జీవితాన్ని గూర్చి సందిగ్ధంలో యున్నారు. వారనుకొన్న రీతిలో వారిజీవితం సాగడం లేదు, చాలా సందర్భాలలో తాము పాఠమును నేర్చుకొనక ముందే వారి జీవితాలు నాశనమయ్యాయి.

పిలాతు అట్టి పరిస్థితిలో యుండిన వారికి గొప్ప ఉదాహరణ. "నీవు రాజువా?" అని అతడు యేసునడిగినాడు, "యేసు నీవన్నట్టే నేను రాజునే; సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు నేను పుట్టితిని; ఇందు నిమిత్తమే యీ లోకమునకు వచ్చితిని; సత్యసంబంధియైన ప్రతి వాడును నా మాట వినుననెను, అందుకు పిలాతు సత్యమనగా యేమిటి?'' అని ఆయునతో చెప్పెను (యోహాను 18:37-38).

సత్యమనగా యేమిటో గ్రహించుకోలేని పరిస్థితిలో పిలాతు ఇక్కడ మనకు కనబడు చున్నాడు. తన జీవితమంతా అతడు ఒకే విధంగా జీవించాడు. యూదుల మధ్య అతడు ఎక్కువ కాలం గడిపాడు గనుక వారి మతమును గూర్చి అతడెరుగును. యేసును గూర్చి ఆయన బోధనలను గూర్చి అతడు విన్నాడు. అందుకే "సత్యమనగా యేమిటి?" అనే ప్రశ్న వేసాడు.

అతని గూర్చిన విచారం యేమంటే, అతడు చేతులు కడిగివేసుకొని తన బాధ్యతను వదిలించుకొనదలచాడు. అతడింతవరకు ఎట్లు జీవించాడో అట్లే యుండగోరాడు. దాని పర్యవసానం విషయంలో నిర్లక్ష్యం చూపించాడు. యిట్టి పరిస్థితిలో అనేకమంది జీవించడం విచారకరం. వారు సత్యమును వెదకాలి, కనగొనాలి.

"నీ వాక్యసారాంశము సత్యము, నీవు నియమించిన న్యాయవిధులన్నియు నిత్యము నిలుచునని" కీర్తనకారుడు వ్రాసాడు (కీర్తన 119:160). యోహాను 17:17లో యేసు "సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీ వాక్యమే సత్యము" అని చెప్పారు. గనుక దేవునిలో ప్రతిష్ఠింపబడి యుండాలంటే మనం సత్యము నెరుగాలి, సత్యములో యుండాలి, ఆ సత్యమే ఆయన వాక్యము.


సత్యమును వెదకువారికి యేసుక్రీస్తు వాక్యమే యదార్థమైన రక్షణ మార్గము. మనం ఆయన చిత్తాన్ని జరిగించాలని యేసు బోధించుచున్నారు. "ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని పరలోక మందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును" అని ఆయన చెప్పెను (మత్తయి 7:21).

– టోని లల్లి

# స్థిరమైన పునాదులు

## (Sure Foundations)

- Bill Nicks



సందేహ పూర్వక ప్రపంచములో జీవిస్తూ ఖచ్చితమైన సంగతులను మనం కాంక్షిస్తాము. ఒకని యెదుట సరియైనదిగా కనబడు మార్గములు అనేకము గలవు గాని తుదకు అవి మరణమునకు దారి తీయును (సామె 14:12). మన తరములోనే లైంగిక విప్లవము, స్త్రీ స్వేచ్ఛ, చట్టపరమైన గర్భవిచ్ఛిత్తి మొదలగు మార్పులు అనేకములు చూచి యున్నాము. సమాజములో జరుగుచున్న యిట్టి మార్పు యొక్క ప్రభావము సంఘముపై కూడ యున్నది.

స్థిరముగా, ఖచ్చి తముగా యుండు మార్గమొకటి కలదు. "సీయోనులో పునాదిగా రాతిని వేసిన వాడను నేనే అది పరిశోధింపబడిన రాయి, అమూల్యమైన తలరాయి బహుస్థిరమైన పునాదియైన మూలరాయియై యున్నది" (యెషయా 28:16). యెషయా చెప్పిన ఈ పునాది క్రీస్తులో ఆయన సంఘములో నెరవేరినది. ''ఆకాశమును భూమియును గతించును గాని, నా మాటలు ఎన్నటికి గతింపవు"అని యేసు చెప్పెను (మత్తయి 24:35), " మరియు లేఖనములు నిరర్థకము కాజాలవు" (యోహాను10:35) "వేయబడినది తప్ప మరియొక పునాది ఎవడును వేయజాలడు; ఈ పునాది యేసుక్రీస్తే" (I కొరింథీ 3:11). "ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవు" అని యేసు చెప్పెను. (మత్తయి

16:18). దేవుడిచ్చిన వైవాహిక చట్టములను బట్టి ఒకే పురుషునికి ఒకే స్త్రీ యుండవలెను ((I కొరింథీ 7:2). అలాగే ఒకే స్త్రీకి ఒకే పురుషుడు భర్తయై యుండవలెను. జారత్వమును బట్టి ఈ బంధం తెంపబడిన యెడల అపరాధము చేయని వ్యక్తి పునర్వివాహము చేసికొనవచ్చును (మత్తయి 19:9). పురుషులు పురుషులతోను, స్త్రీలు స్త్రీలతోను జరిగించు స్వలింగ సంపర్కము, దేవునికి హేయమని మనం రూఢిగా చెప్పవచ్చును. (ఆదికా 2:24; రోమా 1:24-28). ఈ విషయాల్లో ప్రజలు దేవుని తట్టు తిరగాలి, వివాహ విషయంలో దేవుని సంకల్పమే సరియైనది.

గర్భవిచ్ఛిత్తిని (abortion) దేవుడు ఖండించుచున్నాడు. అది నరహత్యయే (నిర్గమ 20:13; రోమా 13:9). పాత నిబంధనలోను, క్రొత్త నిబంధనలో యిది ఖండింపబడినది. గర్భములో యున్న శిశువయినా, గర్భము నుండి ఉద్భవించిన శిశువైనా (లూకా 1:41; 2:12), వయసు మాలిన వృద్ధుడైనా అట్టివారిని చంపుట నరహత్యయే.

అదే విధముగా పురుషులు బహిరంగముగా ప్రార్థన చేయాలని, బోధించునది దేవుని చిత్తము. స్త్రీలు స్త్రీలకును, బాలబాలికలకును బోధించాలి. (I తిమోతి 2:12; తీతు 2:3-5).

కొన్ని సంగతులు మనకు రూఢిగా తెలియవు. ఈ భూమి యొక్క వయస్సు మొ॥ నవి. అయితే ఆరాధనలో వాద్య సంగీతమును దేవు డనుమతించరనునది మాత్రము మనకు రూఢిగా తెలుసు. దీనికి కారణం సూక్ష్మం. ఆరాధనలో వాద్య సంగీతము వాడబడినట్లు క్రొత్త నిబంధనలో ఎక్కడ రుజువు లేదు. దాన్ని గూర్చిన ఆజ్ఞగాని, అపొస్తలుల మాదిరిగాని సందర్భముగాని లేఖనాల్లో యేది లేదు. సరిగదా క్రైస్తవులు కీర్తనలు పాడినట్లు క్రొత్త నిబంధన చెప్పుచున్నది. అన్ని విషయాల్లోను ఆయన ఏకైక సంఘము పాటించవలసిన మాదిరిని ఆయన మనకు తప్పకుండా యిచ్చారు (2 తిమోతికి 2:13). ఆ ఏకైక శరీరమే ఆయన సంఘము. దానిని క్రీస్తు తన స్వరక్త మిచ్చి కొన్నారు. (కొలస్స 1:18,24 అపో.కా 20:28).

అనేకులు నేడు పురాతన మార్గాలను విడనాడి, వింత విధానాలను అనుసరించు చున్నారు. "సమస్తమును పరీక్షించి మేలైన దానిని చేపట్టుడి" (I థెస్స 5:21 ). సత్యము నుండి తొలగిపోవుచున్న లోకములో, ఆయన వాక్యములో మనము నిలిచి యుందాము. అపుడు మాత్రము మనము నిజముగా ఆయన శిష్యులవుదాము (యోహాను 8:31). "పునాదులు పాడైపోగా, నీతిమంతులు ఏమి చేయగలరు?" (కీర్తన 11:3).

-బిల్ నిక్స్

# నా సంఘమును నేను కట్టుదును

## (I Will build my chruch)

- Ray Hawk



అవును! (అపో.కా. 2:1-47).

ఈ సంఘమును గూర్చి బైబిలు యిచ్చు సమాచారము గమనించు:

1. అది క్రీస్తు యొక్క శరీరము (I కొరింథీ 12:27)

2. క్రీస్తు దాని శిరస్సై యున్నాడు. కొలస్స 1:18

3. ఆయనకు ఒకే ఒక్క శరీరమున్నది. ఎఫెసీ 1:22-23

4. క్రీస్తునందు విశ్వాసముంచి, తమ పాపముల విషయమై మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుట ద్వార ప్రజలు దానిలో ప్రవేశించిరి. (గలతీ 3:27).

5. సువార్త బోధింపబడినప్పుడు దేవుడు తమకు ఆజ్ఞాపించిన ఆజ్ఞలకు లోబడి నపుడు, దేవుడు వారిని తన సంఘములో చేర్చును (అపో.కా 2:47).

"నీవు సజీవుడగు దేవుని కుమారుడవు" (మత్తయి 16:16)

యేసు తన సంఘమును కట్టుటకు వాగ్దానము చేసెనా? మత్తయి 16:18 ప్రకారము ఆయన పునరుత్థానుడైన మొదటి పెంతెకొస్తు దినమున అది ఆరంభమాయెనా?

6. పౌలు ఇతరులు సువార్త బోధించునప్పుడు ప్రజలు సువార్తకు లోబడగా, అక్కడ స్థానిక సంఘము లేర్పడెను (I కొరింథీ 1:10).

7. మనుష్యులు ఆసంఘమును ముక్కలుగా చేయ ప్రయత్నించినపుడు, పౌలు దానిని ఖండించెను (Iకొరింథీ 1:10-13). క్రీస్తు దాని ఐక్యత కొరకు ప్రార్థించెను. (యోహాను 17:20-24).

8. అపొస్తలులు ప్రవక్తలు దాని సభ్యులై యుండిరి(ఎఫెసీ 2:20).

9. ఫిలిప్పు, అతడు సువార్త బోధింపగా లోబడిన వారు, దానిలో సభ్యులై యుండిరి (అపొ.కా 8:12)

10. కొరింథులోని పరిశుద్ధులు దాని సభ్యులై యుండిరి ((Iకొరింథీ 1:2).

11. రోమీయులు, గలతీయులు, ఎఫెసీయులు, ఫిలిప్పీయులు మొ॥వారు దానిలో సభ్యులై యుండిరి (రోమా 16:16; గలతీ 1:2; ఎఫెసీ1:1; ఫిలిప్పీ 1:1).

12. సువార్త బోధింపబడగా విని విశ్వసించి విధేయత చూపిన వారున్న ప్రతి చోట క్రీస్తు సంఘ ముండును (మత్త 28:19-20).

13. క్రీస్తు సంఘము కేథలిక్కులది గాని, ప్రొటెస్టంటులది గాని కాదు.

14.దాని శిరస్సు ఒకే ఒక్కడు (ఎఫెసీ 1:22-23).

15. దాని వెలుపలయున్న వారు తమ పాపముల లోనే యుండి నశించువారు(ఎఫెసీ 2:12).

16. దాని లోపల యున్న వారు రక్షింపబడినవారు (అపొ. కా. 2:47; 2 కొరి 5:17).

17. వారు దేవుని బిడ్డలు (గలతీ 3:26-27).

18. వారు తిరిగి జన్మించినవారు. (యోహా 3:1-5; Iపేతురు 1:22-23).

19. వారు దేవుని నూతన ఆత్మీయ ఆలయముగా ఏర్పరచబడినవారు, రాజులైన యాజకులు, పరిశుద్ధజనము, దేవుని సొత్తు (I పేతురు 2:5-9).

20. వారు క్రీస్తుకు వివాహము చేయబడిన వారు (రోమా 7:4).

మొదటి శతాబ్దములో క్రీస్తు సంఘ సభ్యులుగా యుండగలిగిన యెడల, ఈ నాడెందుకు అట్లుండరాదు? ఏదైనా డినామినేషన్‌కు చెందకుండా క్రైస్తవులై క్రీస్తు సంఘ సభ్యులుగా యుండుట సాధ్యమా? సాధ్యమేనని బైబిలు చెబుతున్నది.

– రే హాక్

# క్రీస్తు సంఘము - మతశాఖలు

## (The Church and The Denominations)

- David Pharr



క్రీస్తు సంఘమునకును వివిధ మత శాఖలకును యున్న వ్యత్యాసమేమి? ఈ వ్యాసములో ఆధునిక మత శాఖలను గూర్చి క్లుప్తముగా తెలిసికొందాము.

● తాను వాగ్దానము చేసిన రీతిగా యేసు క్రీస్తు మరణించి, సమాధి చేయబడి పున రుత్థానుడైన తరువాత మొదటి పెంతెకొస్తు నాడు తన సంఘమును స్థాపించెను (మత్తయి 16:18; అపో. కా. 2)

● క్రొత్త నిబంధన కాలములో ఒకే

ఒక్క సంఘముండెను. ప్రతి క్రైస్తవుడు దాని సభ్యుడై యుండెను.

● ఆనాటి ఆదిమ క్రైస్తవుల విశ్వాస మునకు, ఆచరణకు యున్న ఏకైక మార్గ దర్శి దేవుని వాక్యమే (2 యోహాను: 9; I పేతురు 4:11, 2 తిమో 3:16-17).

● క్రీస్తు యొక్క సంఘము మతశాఖ కాదని గమనించుము.

● ఆదిమ నమూనా నుండి, విశ్వాసము నుండి ప్రజలు తొలగి పోవుదురని ప్రభువు ముందుగానే హెచ్చరించెను. అట్లే విశ్వాస భ్రష్టత్వము సంభవించెను (I తిమో 4:1; 2 తిమోతి 4:3, 4; అపో. కా. 20:29, 30; 2 థెస్స 2:3).

● రోమన్ కేథలిక్కు సంఘమను ఒక సంస్థ ఆదిమ విశ్వాసమునుండి తొలగిపోయిన వారి వలన ఉద్భవించెను. అది క్రీస్తు తన సంఘమును స్థాపించిన కొన్ని శతాబ్ధములకు ఆరంభించెను.

● రోమన్ కేథలిక్కు సంఘమును సవరించుటకు గాను ప్రొటెస్టాంటుల మొదటి డినామినేషన్ ఆరంభమాయెను.

● కేథలిక్కుల కొన్ని తప్పుడు పద్ధతులను వారు సవరించినను ప్రొటెస్టాంటులు అనేక యితరతప్పుడు పద్ధతులను ప్రవేశ పెట్టిరి. అవేమనగా:

– వందలాది శాఖలు

– లేఖన విరుద్ధమైన నామములు

– లేఖన విరుద్ధ బోధలు

– లేఖన విరుద్ధ పాలన పద్ధతులు

– లేఖన విరుద్ధ ఆరాధన

– రక్షణ సంకల్పమును సత్య వాక్య ప్రకారము బోధించక పోవుట.

ప్రజలు మతశాఖల పద్ధతులను విసర్జించి క్రొత్త నిబంధన విశ్వాసమును, ఆచరణను అనుసరించుటకు నిశ్చయించు కొన్న చోట క్రీస్తు సంఘములు నేడున్నాయి. బైబిలు సంకల్పముకు భిన్నముగా యున్న ప్రతి పద్ధతికి మేము విరోధము. నిజసంఘము మతశాఖ కాదు. దానిని ఎరుగనివారు అదొక మతశాఖ యని తలంతురు. ప్రజలు లేఖన విరుద్ధ సంగతులను మానవ కల్పిత శాఖలను విసర్జించి బైబిలు మార్గములో ప్రవేశించాలని వారిని గూర్చి నిరంతరము ప్రయత్నించాలి.

ప్రజల హృదయాలను, ఉద్ధేశాలను ప్రశ్నించుట మా పనికాదు గాని ఏయే బోధలు, పద్ధతులు, ఆచారాలు లేఖన విరుద్ధములో మనం తెలిసికో గలము. వాటిని దేవుని వాక్యముతో పోల్చి చూడగా అవి వాక్య విరుద్ధములని గ్రహించగలము. దేవుని వాక్యానికి విరుద్ధమైనవి దేవునికి విరుద్ధమైనవే!

గలతీ 1:6-9 చూడుము.

ప్రజలు డినామినేషన్లకు అలవాటు పడిపోయినందున, అవి నిజక్రైస్తవ్యానికి భిన్నమైనవని వారు గ్రహించుకొనుట కష్టము. అందువలన క్రీస్తు సంఘము కూడ ఇంకొక మతశాఖ యని వారు భావిస్తారు. గాని:

– సంఘమును క్రీస్తే స్థాపించెను (మత్తయి 16:18)

– అదొక డినామినేషన్ కాదు


– అది కేథలిక్కులది గాని ప్రొటెస్టాంటులది గాని, యూదులదిగాని కాదు.

– దాని ఏకైక విశ్వాస ప్రమాణము బైబిలు మాత్రమే.

– దాని ఆచార పద్ధతులు అన్నీ బైబిలును బట్టియే యుండును.

– మానవ పద్ధతులను గాక బైబిలును మాత్రమే ప్రజలు ఎక్కడ అనుసరించినా అక్కడ క్రీస్తు సంఘముండును.

**– దేవిడే ఫార్**



# క్రీస్తు సంఘమును ఎందుకు పరిశీలించకూడదు

## (Why not Consider Christ's Church?)

- W. Douglass Harris



ప్రజలను తమ వైపు ఆకర్షించుకోవాలని అనేక సంఘములు ప్రయత్నించు చున్నాయి. క్రొత్త నిబంధనలో బయలు పరచబడిన క్రీస్తు యొక్క సంఘమును ఎందుకు పరిశీలించకూడదు? దిగువ నీయబడిన రిఫరెన్సులు సహాయపడునని మా విశ్వాసము:

1. అది క్రీస్తు యొక్క సంఘము, దానిని ఆయనే కొన్నారు (మత్తయి 16:18; అపో.కా. 20:28, హెబ్రీ 12:22-24)

2. అది క్రీస్తు అపొస్తలుల ద్వారా నిర్మించబడెను (ఎఫెసీ 2:20; లూకా 24:46-49; అపొ.కా 1:8; అపొ.కా-2, మత్త 16:18-19)

3. దాని విశ్వాసము యొక్కయు అనుసరణ యొక్కయు దైవిక ప్రమాణము బైబిలు మాత్రమే (2తిమో 3:16-17; మత్త 15:9; అపొ.కా. 20:32; రోమా 1:16)

4. యెరూషలేములో మొదటి సంఘూరాధనే దాని ఆరాధన కూడాను (అపొ.కా. 2:42; యోహాను 4:24)

5. ఆరాధనలో అది వాద్యములను వాడదు (ఎఫెసీ 5:19; కొలస్స 3:16, 17)

6. దాని పర్యవేక్షకులు పెద్దలు, పరిచారకులు (అపొ.కా. 14:23; I తిమో 3:1-13; తీతు 1:5-9; ఫిలిప్పీ 1:1).

7. సువార్త ప్రకటనయే దాని పని (మార్కు 16:15, I కొరింథీ 1:21)

   అది అట్లునశించిన ఆత్మలను రక్షించును, రక్షింపబడిన వారిని బలపర్చును (ఎఫెసీ 4:12-16; అపొ.కా. 18:23)

   అది ఆపదలలో యున్నవారికి సహాయము చేయును (యాకోబు 1:27; గల తీ 6:10)

8. ప్రతి క్రీస్తు సంఘు సభ్యుడు ప్రతి ఆదివారమున తాను అభివృద్ధి జెందిన కొలది ఉత్సాహముగా యిచ్చు కానుకల ద్వారా సంఘము తన పని గావించును ( I కొరింథీ 16:1,2; 2 కొరింథీ 9:6-8)

9. దాని నామకరణములు (designations)? (అపొ.కా. 4:10-12; I కొరింథీ 1:10-15, రోమా 16:16; I పేతురు 4:16)

10. I పేతురు 4:11 ప్రకారము క్రీస్తు సంఘము “బైబిలు మాట్లాడు చోట మేము మాట్లాడుదుము; బైబిలు మౌని యైన చోట మేము మౌనుల మగుదుము” అని ప్రజలకు ఉద్బోదించును..

*- డగ్లస్ హేరిస్*

# ఏదో ఒక పేరు సరిపోదు

## (Just Any Name Won't Do)

- Brian W. Jones

బైబిలులో గల పేరు గల సంఘ సభ్యుడనై నేనుండ గోరుదును. యేసు యొక్క ఉపదేశముల ననుసరించు సంఘములో నేనుండ గోరుదును. ఏదో ఒక పేరు పెట్టుకొంటే సరిపోదు!

సంఘమునకు ఏ పేరున్నా పరవాలేదని కొందరంటారు. గాని సంఘము సరియైన నామము ధరించాలి, మరియు దేవుని సంకల్పమునంతయు బోధించాలి. అప్పుడే అది లేఖనములలో కనబడు సంఘమవుతాది.

సంఘము క్రీస్తు యొక్క వధువు (ప్రక 21:2). వధువు వరుని పేరు ధరించాలి. బాప్తిస్మము పొందినప్పుడు మనం దేవుని కుటుంబ సభ్యుల మవుతాము (I తిమో 3:15). ఆయన కుటుంబము ఆయన పేరు ధరించదా? సంఘమును కొన్న వాని పేరుతో అదిపిలువ బడదా? (అపో.కా. 20:28).

సంఘమును బైబిలు వివిధ నామ ములతో వర్ణించుచున్నది. దేవుని సంఘము (I కొరింధీ 1:2), జ్యేష్ఠుల సంఘము (హెబ్రీ 12:23), క్రీస్తు సంఘములు (రోమా 16:16), క్రీస్తు శరీరము (కొలస్స 1:24), క్రీస్తు యొక్క వధువు (ప్రక 21:2), దేవుని మందిరము (I తిమో 3:15). దేవుడు క్రీస్తు ఈ వర్ణనలలో మహిమ పరచబడుచున్నారు. దేవుడు తన సంఘము నిమిత్తమై ఏర్పరచు కొన్న కొన్ని పేర్లు యివి.


పేరులో యేమీ లేదని చెప్పువారి వాదనను అంగీకరించ వద్దు. ఎవడైన తన పేరుతోగాక వేరే పేరుతో చెక్కు వ్రాసిన యెడల అది చెల్లునా? అసలైన పేరుతో సంతకము లేని యెడల ఆ చెక్కు వ్యర్థమే, పనికిరానిదే. అట్లే అసలైన పేరుతో గాక వేరే పేరుతో పిలువబడు చున్న సంఘము పనికిరానిదే గదా? సరియైన సంతకం వుండి, బేంక్ ఖాతాలో డబ్బులేని యెడల అట్టి చెక్కు పనికిరానిదే. అట్లే సరియైన పేరు కలిగి క్రీస్తు బోధలేని సంఘము కూడ వ్యర్థమైనదే. దయ చేసి ఈ సంగతులు ఆలోచించుము.

– బ్రయన్ జోన్స్

# సంఘమును పునరుద్ధరించుట

## (Restoring The Church)

- Bobby Dockery




ఫ్రాన్స్ దేశములో యున్న సూలేక్ అనే గ్రామములో రైతు ఒకడు పాతిపెట్టబడియున్న కర్రను కనుగొనెను. దానిని త్రవ్వి లాగడానికి అతడు ప్రయత్నము చేయగా భూమిలోపల లోతుగా పాతిపెట్టబడి యున్న మరియొక దానికి అది చేర్చబడెనని గ్రహించెను. దానిని

బయటికి లాగడానికి యితరులు కూడ సహాయం చేయ పూనుకొన్నారు. అది పురాతన ఆలయము యొక్క ధ్వజస్థంభమని వారు తెలుసుకొని ఆశ్చర్య పడ్డారు. శతాబ్దముల తరబడి సంభవించిన తుఫానుల వలన భూకంపముల వలన ఆ చర్చి బిల్డింగ్ భూమిలో కూరుకు పోయింది. దాన్ని అందరూ మరచిపోయారు. అయితే ఆ గ్రామస్థులు కూరుకుపోయిన బిల్డింగ్‌ను అంతా బయటకు త్రవ్వి దాన్ని పునరుద్ధరించారు.

ఈ సంఘటన నేటి మత ప్రపంచానికి అత్యంత అవుసరముగా యున్న దానిని సూచించుచున్నది. 2000 సంవత్సరముల క్రితము యేసు క్రీస్తు ఈ లోకానికి వచ్చి చనిపోయి తన సంఘాన్ని స్థాపించారు (అపో.కా. 20:28; మత్త 16:18). అయితే శతాబ్దములు గడచుకొలది క్రీస్తు సంఘము మానవ కల్పిత బోధలు, సిద్ధాంతములు, ఆచారముల వలన కూరుకుపోయింది. (I తిమో 4:1-7)

21వ శతాబ్దములో క్రైస్తవ్యము ముందుకు సాగాలంటే అది వెనుకకు వెళ్ళాలి. అది మొదటి శతాబ్దపు క్రీస్తు సంఘమునకు, క్రొత్త నిబంధనకు వెనుకకు వెళ్లాలి. యేసు క్రీస్తు స్థాపించిన సంఘాన్ని కనుగొనుట కొరకు నేటి మతశాఖల ప్రపంచమును త్రవ్వి సత్యమును వెలికితీయాలి. మనం క్రొత్త నిబంధన క్రైస్తవ్యాన్ని పునరుద్ధరించాలి. బైబిలు నొద్దకు మరలాలి.


– బాబీ డోక్రి



# ద్రాక్షావల్లి తీగలు

## (The Vine and The Branches)

- Frances Parr



"నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు. నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసి పారవేయును; ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికి రాని తీగెలను తీసి వేయును. నేను మీతో చెప్పిన మాటను బట్టి మీరిప్పుడు పవిత్రులై యున్నారు. నా యందు నిలిచి యుండుడి, మీ యందు నేనును నిలిచి యుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచి యుంటేనే గాని తనంతట తానే యేలాగు ఫలింపదో ఆలాగే నా యందు నిలిచి యుంటేగాని మీరును ఫలింపరు.

"ద్రాక్షావల్లిని నేను. తీగెలు మీరు. ఎవడు నా యందు నిలిచి యుండునో నేను

ఎవనియందు నిలిచి యందునో వాడు బహుగా ఫలించును. నాకు వేరుగా యుండి మీరేమియు చేయలేరు. ఎవడైనను నా యందు నిలిచి యుండని యెడల వాడు తీగెవలె బయట పారవేయబడి యెండిపోవును; మనుష్యులు అట్టి వాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును. నా యందు మీరును మీ యందు నా మాటలును నిలిచి యుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును. మీరు బహుగా ఫలించుట వలన నా తండ్రి మహిమ పరచబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు.

ఇక్కడ యేసు ఉపయోగించిన రూపకాలంకార భాష పాతనిబంధనలో యున్న అట్టి అనేక లేఖనముల వలె యున్నది. దేవుని ప్రజలుతీగవలె పోల్చబడి యున్నారు. వారిని ఆయన ఐగుప్తు బానిసత్వమునుండి తీసికొని వచ్చి వివిధ జనాంగములను పారద్రోలి అక్కడ వారిని నాటెను (కీర్తన 80:8-11). యెషయా 5:7లో ఇట్లున్నది: "ఇశ్రాయేలు వంశము సైన్యములకధిపతి యగు యెహోవా ద్రాక్షతోట. యూదా మనుష్యులు ఆయన కిష్టమైన వనము". ఇదేవిధమైన రూపకాలంకారము యిర్మీయా, యెహెజ్కేలు గ్రంథములలో కనబడును. దేవుడు తన ద్రాక్ష వనములో ఫలముల నాశించెను. గాని ఆయన ప్రజలు అవిధేయులైరి.

"శ్రేష్ఠమైన ద్రాక్షావల్లివంటి దానిగా నేను నిన్ను నాటితిని, కేవలము నిక్కమైన విత్తనము వలని చెట్టువంటి దానిగా నిన్ను నాటితిని నాకు జాతిహీనపు ద్రాక్షావల్లి వలె నీ వెట్లు భ్రష్ట సంతానమైతివి?" యని దేవుడు తన ప్రజలను ప్రశ్నించెను (యిర్మీయా 2:21). ద్రాక్షావల్లి యొక్క ఏకైక ప్రయోజనము, ఫలము ఫలించుటే. అది ఫలించని యెడల అగ్నిలో పారవేయబడి కాల్చబడును. యెహెజ్కేలు 15:1-8లో యున్న అంశము అదే.

పాతనిబంధన కాలములో దేవుని ప్రజలు దేవుని ద్రాక్షావనమై యుండిరి. క్రీస్తు వాక్యమైన దేవుడై యుండి ఆది నుండి దేవుడై యుండెను (యోహాను 1:1). దేవుడు గనుక ఆయన ద్రాక్షవన యజమానియై యున్నాడు. శరీరము ధరించిన తరువాత, "నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు" అని ఆయన చెప్పెను. (యోహాను 1:14, 15:1) ద్రాక్షావల్లిని నేను, మీరు నా తీగెలు అని కూడ ఆయన చెప్పెను (యోహా 15:5). క్రైస్తవులు క్రీస్తులో యున్నవారు గనుక వారు ద్రాక్ష వల్లియైన యున్నారు (గలతి 3:26-27, రోమా 6:3).

తీగెల యొక్క జీవము ద్రాక్ష వల్లినుండి వచ్చును. ద్రాక్షా వల్లిలో యుంటేనే గాని తీగె ఫలించదు. దేవుని మహిమార్థమై మనము ఫలించాలంటే మనం క్రీస్తులో నిలిచి యుండాలి. "ఎవడు నా యందు నిలిచి యుండునో నేను ఎవని యందు నిలిచి యుందునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా యుండి మీరేమియూ చేయలేరు. ఎవడైనను నా యందు నిలిచి యుండని యెడల వాడు తీగెవలె బయట పారవేయబడి యెండిపోవును; మనష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును" అని యేసు చెప్పెను.

ద్రాక్షావల్లి యొక్క పని ఫలించుటే. సూర్యుడేలాగు వెలుగునిస్తాడో ద్రాక్షావల్లి కూడ ఫలించుట సహజము. క్రీస్తులో యున్న వారు నూతన జన్మ పొందినవారు. క్రీస్తులోనికి రాక ముందు కంటే ఇప్పుడు వారి తత్వం నూతనమైనది. ''కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను; ఇదిగో సమస్తమును క్రొత్తవాయెను" (2 కొరింథీ 5:17). క్రైస్తవుడు దైవత్వములో పాలి భాగస్థుడు (2 పేతురు 1:3,4).

ఆయన ఆజ్ఞాపించు వాటన్నిటిలోను విధేయత అనే ఫలాన్ని దేవుడు మననుండి కోరుచున్నాడు. యిది అనేక లేఖనాలలో వర్ణించబడినది. "అయితే ఆత్మ ఫలమేమనగా ప్రేమ సంతోషము సమాధానము దీర్ఘశాంతము దయాళుత్వము మంచితనము, విశ్వాసము, సాత్వికము ఆశానిగ్రహము" (గలతీ 5:22-23). కొలస్సయులోని క్రైస్తవులకు పౌలు ఇట్లు వ్రాసాడు: "మేమును మీ నిమిత్తము ప్రార్థన చేయుట మానక, మీరు సంపూర్ణ జ్ఞానమును ఆత్మసంబంధమైన వివేకము గల వారునై ప్రతి సత్కార్యములో సఫలులగుచు దేవుని విషయమైన జ్ఞానమందు అభివృద్ధి పొందుచు" యున్నారు (కొలస్స 1:9-10).

మరొక ముఖ్య ఫలమేమనగా సువార్త ప్రకటించుచు ఆత్మలను సంపాదించుట. రోమాలోని క్రైస్తవులకు పౌలు ఇట్లు వ్రాసాడు: "సహోదరులారా, నేను యితరులైన అనేక జనులలో ఫలము పొందినట్లు మీలో కూడ ఫలమేదైనను పొందవలెనని అనేక పర్యాయములు మీ యొద్దకు రానుద్దేశించి తిని; గాని యిదివరకు ఆటంక పరచ బడితిని'' (రోమా 1:13). పౌలు తన జీవితమును సువార్తకు అప్పగించి ఫలించిన మంచి ద్రాక్ష తీగె. గాని ప్రతి క్రైస్తవుడు, ప్రతి తీగె దేవుని వాక్య జ్ఞాన విషయములో అభివృద్ధి పొందుచు, దానిని ఫలములు ఫలించుటకు ఉపయోగిస్తు యుండాలి. అప్పుడే దేవునికి మహిమ!

- ఫ్రేన్సెస్‌పార్

# ఆరాధన అనగా...

## (Worship is...)

- Ron Bryant

ఆరాధన యనగా ఘనునిగా యుండుటకు వెదకుట కాదు గాని, ఆరాధనే ఘనత. వినయముగా యుండుటకు ప్రయత్నము చేయుటకాదు గాని అది వినయమే. దేవుని మహిమ పరచుటకు చేయు ప్రయత్నము కాదు గాని అది మహిమయే. దేవుని స్తుతించుటకు చేయు ప్రయత్నము కాదు గాని అది స్తుతియే.

ఆరాధనయనగా దేవుని వెదకుట, కనుగొనుట. ఆయన సన్నిధిని మోకాళ్లు వంచి ఆత్మీయంగా పైకెత్తబడుట. అది దేవుని సన్నిధిలో హృదయమును వలక బోసుకొని, దానిని అదే సమయంలో నింపుకొనుట. అది దేవునిలో సంతోషించుట, ఆయనను ఘనపరచుట, స్తుతించుట, ఆయనచే మార్పుచేయబడుట. ఆరాధన యొక్క కేంద్రము దేవుడే గాని మానవుడు కాదు. అదొక గొప్ప తరుణము, బాధ్యత, క్రైస్తవుని జీవిత ధ్యేయము.

క్రైస్తవుని జీవితం, ఆరాధన ఏకీభవించి యున్నట్లగుపడును. దేవుని ఘనపరచుటే ఒకని జీవితంలో చేయు యత్నము. ఆరాధన ఒకని జీవితంలో భాగం, జీవితానికి వేరైనది కాదు. దేవుని మనోహర పరిశుద్ధతలో ఆయన ఆరాధింపబడాలి. ఘనత, మహిమ దేవునికి మాత్రమే చెల్లును. ఆరాధనలో అవి ఆయనకు ఆపాదించబడును.

పరిచర్య ఆరాధన కాదు. ఆరాధనసేవ కాదు. ఈ రెండు క్రైస్తవ జీవితంలో ముఖ్యభాగములే. తన జీవితకాల మంతయు విశ్వాసి దేవుని, ఆయన మహిమను వెదుకును. దీని యంతటిలోను మానవుని ప్రేమించి క్రీస్తు ద్వారా తనతో సహవాసము ఏర్పరచుకొనిన దేవుని సేవించుటకు మానవుని స్పందన ఇమిడియున్నది.

– రాన్ బ్రాయన్ట్



నా కుమారుడా, నా మాటలను
అలకింపుము నా వాక్యములకు నీ చెవి
యొగ్గుము.
నీ కన్నుల యెదుట నుండి వాటిని
తొలగిపోనియ్యకుము నీ
హృదయమందు వాటిని భద్రము
చేసికొనుము.
దొరికినవారికి అవి జీవమును వారి
సర్వశరీరమునకు ఆరోగ్యమును
ఇచ్చును.
నీ హృదయములోనుండి జీవధారలు
బయలుదేరును కాబట్టి అన్నిటికంటె
ముఖ్యముగా నీహృదయమును
భద్రముగా కాపాడుకొనుము.
మూర్ఖపు మాటలు నోటికి
రానియ్యకుము.
నీ కన్నులు ఇటు అటు చూడక
సరిగాను నీ కనురెప్పలు నీ ముందర
సూటిగాను చూడవలెను.
నీవు నడచు మార్గమును సరాళము
చేయుము అప్పుడు నీ
మార్గములన్నియు స్థిరములగును.
నీవు కుడితట్టుకైనను
ఎడమతట్టుకైనను తిరుగకుము నీ
పాదమును కీడునకు దూరముగా
తొలగించుకొనుము.

సామెతలు 4:20-27

# Beginnings

Emerging from the new birth
By water and the Spirit
One becomes a new creature
With heart facing toward Christ.

Brightness of His Light illuminates
And love envelops the soul.
An impulse to help others to the Perfect Way
Inspires a sharing of His Word.

Pastures become green and
Living Waters
Gush forth in pure streams around.
The Loving Shepherd spreads His arms
Enfolding His own to guide and protect.

The Highway of Light leads on and on
To higher ground.
And in the end,
A bright beginning in a New Eternal World

*-Ima Keeling Huff*

# ఆరాధన, స్తుతియా లేక అభినయమా?

## (Worship, Praise or Performance?)

- Jimmy Jividen


ఆరాధన మానవులను రంజింపజేయు అభినయనము కాదు. అది దేవుని స్తుతించుట కుపయోగపడునది. అనేకులు ఈ సత్యాన్ని మరచినట్లున్నారు. ఆయా సంఘాలు ఒక దానిని మించి మరొకటి ప్రదర్శించే కార్య కలాపాలు, వాద్య సంగీతములు, నాటికలు మొదలగునవి దైవస్తుతిలో భాగము కాదు. వారు దేవుని గాక తమ్మును తామే సంతోష పెట్టుకొనుచున్నారు.

దేవుడు భౌతిక ఆలయములలో నివసింపడు. మానవాభినయములు ఎంత గొప్పగా, ఆడంబరముగా గంభీరముగా యున్నను వాటి ద్వారా దేవుడు ఆరాధింప బడడు. దేవుడు దేవుడే. ఆయన భౌతిక అభినయముకంటే ఆత్మీయ ఆరాధన కోరుచున్నారు. మానవునిగాక దేవుని సంతోషపెట్టుటకు ఆరాధన ఉద్దేశింపబడాలి.

యదార్థమైన ఆరాధన కొన్ని మంత్రములు, జపములు మొ॥నవి వల్లించుట కాదు. లేదా కళాకారులచే ప్రదర్శింపబడు నాటిక కాదు. ఇవన్నియు భౌతికములే. అవి మానవుని ఉత్తేజపరుచునవే. అవి మానవుని భావోద్రేకమును ఉత్తేజపరచును. అట్టి క్రియ లన్నియు దేవుని కొరకు గాక మానవుని కొరకు ఉద్దేశించబడినవి.

యదార్థమైన ఆరాధన అంతరంగ పురుషుని సంబంధమైనది... కాంక్షించు ఆత్మ, గ్రహించుకొను మనస్సు, స్పందించు హృదయం. మానవ కల్పిత పద్ధతులను వాటి స్థానమున యుంచరాదు. యేసు ఇట్లు చెప్పెను: "మరియు మీరు ప్రార్థన చేయు నప్పుడు వేషధారులవలె ఉండవద్దు; మనుష్యులకు కనబడవలెనని సమాజ మందిరములలోను, వీధుల మూలలలోను నిలిచి ప్రార్థన చేయుట వారికిష్టము; వారు తమ ఫలమును పొంది యున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" (మత్తయి 6:5).

– జిమ్మీ జివిడెన్



# పాడుటకు యేమి సమయమో

## (What a Time for a Song)

- Shan Jackson


"అయితే మధ్య రాత్రివేళ పౌలును సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచునుండిరి; ఖయిదీలు వినుచుండిరి" (అపో.కా. 16:25). పాటలు పాడుటకు అదేమి సమయమో! అర్ధరాత్రి వేళ, రోమా దేశపు చీకటి చెరసాలలో, కాళ్లకు బొండలు బిగించబడి, బెత్తములతో కొట్టబడి (23వ) గొప్ప బాధలో యుండియు ఈ క్రైస్తవ యోధులు తమ్మును ప్రేమించుచున్న తండ్రియైన దేవుని యందలి విశ్వాసాన్ని ప్రగాఢంగా ప్రకటించారు. వారి పనికి కొంత అంతరాయం కలిగింది. మరుసటి ఉదయం వారికేమి సంభవిస్తాదో తెలియక తమ పెదవులపై ప్రార్థనలును, హృదయంలో కీర్తనలును యుండగా ఖయిదీలు వినుచుండిరి!

శ్రమలో యున్న వీరు ప్రార్థనలో గడపడం యేమీ ఆశ్చర్యం కాదు. అనేక సార్లు మనం చేయవలసిన ప్రయత్నాలన్నీ చేసిన తరువాత, నిరాశ ఎదురైతే మన తలంపులు ప్రార్థన వైపే వెళ్తాయి. గాని ఇక్కడ పౌలు, సీలాలు తమ ఆవేదనను వ్యక్తపర్చుటలేదు. గాని వారి హృదయాలు "చెప్ప నశక్యమును మహిమాయుక్తమునైన సంతోషముతో" నింపబడియున్నాయి (I పేతురు 1:8). ఆశ్చర్యం యేమంటే, వారు ప్రార్థించుటేకాదు, దేవునికి స్తుతిగీతములు కూడా పాడారు!

నేడో, రేపో మనలో ప్రతివాడు మధ్య రాత్రి ఘడియకు చేరుకొంటాము. అంతా చీకటి, అయోమయం, భయం ఆందోళన. మన హృదయాలు ఘోషిస్తాయి. చీకటి వలన భయం. తెల్లవారితే యేమి జరుగునో యనే అనిశ్చిత. వేదనలో మనం ప్రార్థిస్తాము. అయితే అట్టి సందర్భాల్లో పాటలు పాడేటంత విశ్వాసము మనకున్నదా?

పౌలు సీలాలు పాడుటలో యున్న రహస్యం మనకు తెలియ జేయబడింది. వారు తాము నమ్మిన వానిని ఎరుగుదురు. ఆయనకు అప్పగించిన దానిని రాబోవుచున్న ఆ దినము వరకు ఆయన కాపాడగలడని రూఢిగా నమ్మి యున్నారు (2 తిమో 1:12) .

- షాన్ జేక్సన్



# దేవుని చేతిలో పెట్టు

## (Lay it in God's Hand)

- Betty Tucker



చైనా సహోదరు డొకాయన తన ప్రార్థనను ఎప్పుడు "దేవుని చేతిలో పెట్టుచున్నాము'' అని ప్రార్థించేవాడు. అట్టి ప్రార్థనలతో దేవుడు సంతోషిస్తాడని నా అభిప్రాయము.

దేవుడు యజమానియని, ఈ విశ్వానికి పాలకుడని మనం అంగీకరించుచున్నట్లు దానిని బట్టి మన యభిప్రాయం. యుగముల తరబడి ఆకాశములోని గ్రహాలు, నక్షత్రాలు, ఈ ప్రపంచం సక్రమముగా నడుపు శక్తి

గలవాడాయన (యోబు 26:7).

మనకు సమస్తమును మేలు కలుగుటకై సమకూడి జరుగునట్లు ఆయన సంకల్పించ గలడు (రోమా 8:28). గనుక ఈ జీవిత సమస్యలను గూర్చి మనం ఎందుకు అంత సతమత మవుతాము?

## దేవుని చేతిలో పెట్టవలసిన సందర్భాలు

1. మిత్రులు మనలను విడిచినప్పుడు, మోసగించినప్పుడు మనలను ఎన్నడు ఎడబాయని మిత్రడొకాయన యున్నారని మనం జ్ఞాపకముంచుకోవాలి. (I సమూ 12: 22).

2. మన అవుసరాల నిమిత్తం డబ్బులేక యిబ్బందికర పరిస్థితులలో యున్నప్పుడు, మనల్ని ఆదుకొనడానికి దేవుని వైపు చూడాలి. ఆయన అడవి పువ్వులను అలంకరించిన యెడల (లూకా 12:27, 28), తన బిడ్డల అవుసరాలు ఆయన తప్పక తీర్చును.

3. మన జీవితం ఒత్తిడులతో నిండి యున్నప్పుడు, పనిలో తీరికలేక ఇబ్బంది పడునప్పుడు, "ఊర కుండుడి, నేనే దేవుడనని తెలిసికొనుడి" యను మాటలను జ్ఞాపకం చేసుకోవాలి. (కీర్తన 46:10).

4. మనం తీవ్రమైన రోగమును, లేక మరణమును ఎదుర్కొనునప్పుడు పరలోకం వైపు ధైర్యముతో చూడాలి. మన సృష్టికర్తను స్మరించుకోవాలి, గాఢాంధకారపు లోయలో నుండి నడిపించుటకు ఆయనను నమ్మాలి (కీర్తన 23).

ప్రవక్తయైన యిర్మీయా చెప్పిన తండ్రియైన దేవుని వాగ్దానము నేటికిని సత్యమే: "నాకు మొర్ర పెట్టుము నేను నీకు ఉత్తర మిచ్చెదను, నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియ జేతును" (యిర్మీ 33:3). మరల, "ప్రభువు కన్నులు నీతిమంతుల మీదను, ఆయన చెవులు వారి ప్రార్థనల వైపునను ఉన్నవి" యనే సంగతిని మనం మరతుము (I పేతురు 3:12). నీతిమంతుల ప్రార్థనలను ఆయన వినుననే మాట ఆదరణకరమైనది కాదా?

మరొక వాగ్దానము యెషయా 65:24 లో మనకు లభించును: "వారు వేడుకొనక మునుపు నేను ఉత్తర మిచ్చెదను. వారు మనవి చేయుచుండగా నేను ఆలకించెదను" అని తన ప్రజలకు దేవుడు సెలవిచ్చుచున్నారు. తన ప్రజలకు యేమేమి కావాలో దేవునికి తెలుసు. మన ప్రార్థన ముగియక మునుపే ఆయన జవాబిచ్చుట కారంభించును.

## దేవుడెట్లు జవాబిచ్చును?

మనం అడిగిన దానికి కొన్ని సార్లు 'అవును' అనిదేవుడు జవాబిచ్చును.

సొలోమోను జ్ఞానము కొరకు అడిగాడు (2దినవృ 1:10). దేవుడతని కోరికను మన్నించెను. మరియు ఐశ్వర్యమును, ఘనతను అతనికి ప్రసాదించెను. అంత గొప్ప జ్ఞానము సంపద మున్నెన్నడు ఎవనికి లేకుండెను.


మనం అడిగిన దానికి కొన్ని సార్లు 'కాదు' అని దేవుడు జవాబిచ్చును. పౌలు పరిశుద్ధుడు, భక్తి పరుడు, అతని శరీరములో యున్న ముల్లును తీసివేయుమని అతడు దేవుని ముమ్మారు ప్రార్థించాడు (2 కొరింథీ 12:7-8). దేవుడు 'కాదు' అని జవాబీయగా ఈ సిలువ యోధుని స్వభావాన్ని చూచి మనం ఆశ్చర్య పోతాము. ఆయన "నా కృప నీకు చాలును, బలహీనతయందు నీ శక్తి పరిపూర్ణ మగుచున్నదని" అతనితో చెప్పెను. "కాగా క్రీస్తు శక్తి నా మీద నిలిచియుండు నిమిత్తము విశేషముగా నా బలహీనతల యందే బహు సంతోషముగా అతిశయ పడుదును" అని అతడు చెప్పాడు (12:9-10).

మరల కొన్ని మారులు దేవుడు "కనిపెట్టుము" అని చెబుతారు. ఈ సందర్భంలో మొదటిగా మోషే మనకు జ్ఞాపకం వస్తాడు. అతడు యువకునిగా యున్నప్పుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తునుండి బయటకి నడిపించాలనుకున్నాడు. గాని దేవుని కాపుదలని బట్టి అతడు ఐగుప్తును విడిచి కొండలకు పారిపోవలసివచ్చినది. అక్కడ అతడు గొర్రెలను మేపుతు ఏకాంత జీవితం జీవించవలసి వచ్చినది. మోషేకు కొంత వయసు రావాలని, అతడు పెరగాలని దేవునికి తెలుసు. ఒక దినమందు దేవుడు మండుచున్న పొదలో నుంచి మోషేతో మాట్లాడారు. ఫరోయొక్క బానిసత్వము నుండి దేవుని ప్రజలను విడిపించగల సమయం ఆసన్నమయ్యింది. మోషే 40 సంవత్సరములు కనిపెట్టాడు. ఇప్పుడతడు సంసిద్ధుడయ్యాడు.

ప్రార్థనను గూర్చి మనం బైబిలులో ఎక్కువ చదువుతాము. మనం ఎడతెగక ప్రార్థించాలని చెప్పబడింది.(I థెస్స 5:17). మనం దేవుని సింహాసనము యొద్దకు ఎప్పుడైనా సమీపించవచ్చు ననుట ధన్యకరము. నీ జీవితంలో దేవుడు అవునని జవాబిచ్చిన ప్రార్థనలు అనేక ముండవచ్చును. దేనిని గూర్చియైనా దేవుని నీవడుగ వచ్చును. "దేవుని నడుగ నందున మీరేమియు పొందరు" అని యాకోబు చెప్పాడు (యాకోబు 4:2)

మన అవుసరాలన్నీ దేవుని చేతిలో పెడితే ఆయన వాటిని తప్పక తీర్చును.

- బెట్టీ టకర్



# అపనిందలు

## (Slander)

- Royce Frederick

"నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీ మీద అబద్ధముగా చెడ్డ మాట లెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి... నేను మీతో చెప్పున దేమనగా, మీరు పరలోక మందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి, మిమ్మును హింసించువారి కొరకు ప్రార్థన చేయుడి" (మత్తయి 5:11,12,44)

**ఇతరులను గూర్చి చెడ్డమాటలు పలుకకూడదు:** అపనిందలు అపవాది చేయు పని (ప్రక 12:10). అవి మిత్ర భేదము కలుగుజేయును (సామె 16:28 : 17:9). దేవుని ఉగ్రతను ఆహ్వానించును (సామె 6:19). రెండు నిబంధనలలోను అది పాపమని చెప్పబడినది (నిర్గ 23:1; లేవీ 19:16; రోమా 1:29-30; యాకోబు 4:11). మనం ఎవనిని దూషించరాదు (తీతు 3:2). మరియు దూషణను విసర్జించాలి (ఎఫెసీ 4:31). మన ప్రతి మాటకు దేవునికి జవాబు చెప్పాలి (మత్త 12:36). గనుక తొందరపడి మాటలాడరాదు.

**నాలుకను అదుపులో యుంచుకోవాలి:** ఏదైనా మాటలాడక ముందు 'నేను చెప్పేది సత్యమా? సహాయకరమా? అవుసరమా? యని ప్రశ్నించుకోవాలి. ఎల్లవేళలా బంగారు సూత్రాన్ని ప్రయోగించాలి: "నన్ను గూర్చి యితరులు కూడా ఇట్లే మాటలాడుకో వచ్చునా?" యని తలంచాలి. "కావున మనుష్యులు మీకు ఏమిచేయవలెనని మీరు కోరుకోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి" యని యేసు బోధించెను (మత్తయి 7:12). మనకు విరోధముగా ఎవరైనా తప్పుచేస్తే అతనితో ముందు వ్యక్తిగతముగా మాట్లాడాలి. అతనిని సిగ్గుపరచడానికి కాదు గాని, రక్షించడానికి.

**అపనిందలు వినవద్దు:** చెడు మాటలు వినుటకు కాంక్షించు చెవులనేకములు. "కట్టెలు లేనియెడల అగ్ని ఆరిపోవును.


కొండెగాడు లేని యెడల జగడము చల్లారును" (సామె 26:20). చెడు మాటలు చెప్పేవారు మన చెవులను వాడుకో నీయ కూడదు, పరుల పాపములో పాలివారు కాకూడదు (I తిమో 5:22). గాని నీవు పవిత్రుడవుగా యుండాలి. ప్రేమ పొరుగు వానిని కాపాడును, అతని శ్రేయస్సు కోరును **(I కొరింధీ 13:4-7)**. "ప్రేమ అనేక పాపములు కప్పును గనుక అన్నిటికంటె ముఖ్యముగా ఒకని యెడల ఒకడు మిక్కుటమైన ప్రేమ కలిగియుండుడి" (I పేతురు 4:8).

**అపనిందల వలన నిరుత్సాహ పడవద్దు:** మనం సత్యమునే జరిగించునంత కాలము ఈలోకము మనపై అపనిందలు వేయును. (I పేతురు 4:4; యోహాను 15:18-20; 2 తిమో 3:12). ఎవరైనా నిన్ను గూర్చి అపనిందలు వేస్తే, యోబును (యోబు 1:9-11, 4:3), యోసేపును (ఆదికా 39:14-18), మోషేను (సంఖ్యా 16:3, 13), యిర్మీయాను, (యిర్మి 18:18), యేసును (యోహాను 5:18, 8:48, 52), స్తెఫనును (అపొ.కా. 6:11,13), పౌలును (రోమా3:8; 2 కొరింధీ 6:8) జ్ఞాపకము చేసికొనుము.

**చెడ్డమాట చెప్పువారిని ప్రేమించి వారికి మేలు చేయాలి:** వారిని క్షమించాలి (మత్త 5:44, 6:12-15 రోమ 12:14; I కొరింధీ 4: 12,13), వారికి కూడ ఆత్మ యున్నది. మనం అపనిందలు సహించితే పరలోకంలో మనకు గొప్ప ప్రతిఫలం లభిస్తాది (I పేతు 4:14; మత్తయి 5:11,12).

మనలను గూర్చి చెప్పు చెడు మాటలు యితరులు నమ్మకుండు రీతిగా మనం నీతిగా జీవించాలి. నిందించుటకు విరోధికి అవకాశ మియ్యకుండా జీవించాలి. (I తిమో 5:14). అప్పుడు మీరు దేని విషయమై దుర్మార్గులని దూషింపబడుదురో దాని విషయమై క్రీస్తు నందున్న మీ సత్ ప్రవర్త మీద అపనింద వేయువారు మీ సత్ ప్రవర్తన విషయమై సిగ్గుపడుదురు" (I పేతురు 2 : 11-12).

– రోయస్ ఫ్రెడరిక్



# క్రైస్తవుడు ప్రత్యేకముగా యుండాలి

## (The Christian is to be Different)

- Max Patterson



ఈ లోకములో క్రైస్తవులు ప్రత్యేకముగా యుండాలని యిది వరలో బోధకులు గట్టిగా బోధించేవారు. యిందుకు వారనేక లేఖన భాగములను చూపించేవారు. ఉదా: 2కొరింథీ 6:14-18 "కావున మీరు వారి మధ్య నుండి బయలు వెడలి ప్రత్యేకముగా ఉండుడి; అపవిత్రమైన దానిని ముట్టకుడి యని ప్రభువు చెప్పుచున్నాడు".

అయితే నేడు సంఘములో కొందరు, మనం ప్రత్యేకముగా ఉండనవుసరంలేదు, ప్రజలతో కలసిపోవాలి, మన వస్త్రధారణ లోను, క్రియలలోను మనం వేరుగా ఉండ నవుసరం లేదని చెప్పుచున్నారు. అయితే యిది పచ్చి అబద్ధం. బైబిలు బోధించుదానికి పూర్ణ విరుద్ధం. దిగువ సంగతుల నాలోచించుము:

### మన భాష

ఈ లోకం ప్రభువు నామమును వ్యర్థముగా నుచ్చరించును, ఆయనను గూర్చి అసభ్యకరమైన సంగతులను చెప్పును, కల్పించును. క్రైస్తవుడయితే వీటన్నిటినుండి దూరముగ తొలగిపోవాలి. అతని నాలుకను దేవుని మహిమ పరచడానికి, యితరులకు బోధించడానికి వినియోగించాలి. (మత్త 12:36-37; రోమా 1:29-30; I తిమో 4:12)

### మనం వెళ్ళు చోటు

ఈ లోకస్థులు మధ్యపాన దుకాణము లకు, వేశ్యాగృహములకు, నాట్యశాలలకు వెళ్లుచు యుంటే, క్రైస్తవుడు నీతిని గూర్చి భక్తిని గూర్చి చింతించువాడును, మంచి మాదిరి నెలకొల్పువాడై యుండాలి. (I తిమో 4:12; 5:24; 6:12).

### మన వస్త్రధారణ

ఈలోక స్త్రీలు సాధ్యమైనంత మట్టుకు

నగ్నంగా కనబడేలాగున వస్త్రములు ధరించుచూ యుంటే క్రైస్తవ స్త్రీలు తమ విశ్వాసమునకు తగినట్లు వస్త్రములు ధరింతురు. వారు కాముకత్వమును గూర్చి దిగంబరత్వమును గూర్చి ఎల్లవేళలా ఆందోళన చెందుదురు. (I తిమో 2:9,10; రోమా 3:18).

## మన ఆలోచన

ఈ లోకస్థులు తమ హృదయాలను చెత్తతో అనగా కామము, వ్యభిచారము, జారత్వము, అపవిత్రత మొ॥గు వాటితో నింపుకొనుచు యుంటే, క్రైస్తవుడు రమ్యమైన, ఘనమైన పవిత్రమైన సంగతులను గూర్చి ఆలోచించును (ఫిలిప్పీ 4:8).

## ప్రాముఖ్యమైనది

ఈ లోకస్థులు తమ స్వార్థాన్ని ప్రముఖముగా ఎంచుకొనుచు యుంటే, క్రైస్తవుడు మొదట దేవుని నీతిని ఆయన రాజ్యమును వెదకును (మత్తయి 6:33).

## మన గృహాలు

ఈలోకం గృహ వ్యవస్థపై గొప్ప ఒత్తిడి తెచ్చి దాన్ని విచ్ఛిన్నము చేయ ప్రయత్నించు చుండగా, క్రైస్తవుడు గృహాన్ని ఒక దైవిక వ్యవస్థ గాను, అతనికి సంతృప్తికరమైన సంతోషాన్ని ప్రసాదించు సంస్థగాను పరిగణించును (మత్తయి 19:1-9; ఎఫెసీ 5:23-28).

## మన దాతృత్వము

ఈ లోకస్థులు తమ్మును గూర్చే ఆలోచించుకొనుచుండగా క్రైస్తవుడు యితరుల అవసరలాను గూర్చి ఆలోచించును (యాకోబు 1: 26-27).

## మన ఆరాధన

ఈ లోకస్థులు వివిధ దేవుండ్లను, దేవతలను ఆరాధించు చుండగా, క్రైస్తవులు నిజ దేవుని మాత్రమే ఆరాధింతురు (యోహాను 4:24; మత్త 4:8-11).

క్రైస్తవులు ప్రత్యేకముగా యుండాలని నిరూపించడానికి ఇంకా ఏమైనా రుజువులు కావాలా? ఈ లోకంతో కలసి పోవాలి, వారికి వేరుగా యుండకూడదు అని బోధించే క్రైస్తవులు రాతినేలను పడిన విత్తనమును పోలినవారు. వారి విశ్వాసము లోతైనది కాదు, పౌలు వలె క్రీస్తు సువార్తకు సిగ్గు పడని వారు కాదు (రోమా 1:16).

ఈ లోకంలో ప్రత్యేకముగా యుండుటకు ధైర్యము వహించుదాం. క్రీస్తు అనుచరుల వలె ఎల్లవేళల యుందాం.

– మేక్స్ పీటర్సన్

# పునరాలోచనలు

**(Reflections)**

- Joe C. Magee



"జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకు భూమికిని ప్రభువై యున్నందున హస్త కృతములైన ఆలయములలో నివసింపడు. ఆయన అందరికిని జీవమును ఊపిరిని సమస్తమును దయచేయువాడు గనుక తనకు కొదువ యున్నట్లు మనుష్యుల చేతులతో సేవింపబడువాడు కాడు. మరియు యావద్


భూమి మీద కాపురముండుటకు ఆయన యెకనినుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి వారు ఒకవేళ దేవునిని తగవులాడి కనుగొందురేమో యని తన్ను వెదకు నిమిత్తము నిర్ణయ కాలమును వారి నివాసము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు. మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము ఉనికి కలిగి యున్నాము. అటువలె మనమాయన సంతానమని మీ కవీశ్వరులలో కొందరును చెప్పుచున్నారు (అపో.కా 17:24-28).

మన భవిష్యత్తును, భావితరముల భవిష్యత్తును మనకు గుర్తుచేసే సంగతి ఒకటి నిగూఢముగ యున్నది. జాతి వివక్షత! జాతి వివక్షత యనునది ఒక వాస్తవము. దానిని మనం మార్చలేము. అయితే అదే ప్రాముఖ్యాంశముగా తలంచి స్వల్ప విషయాల్లో కూడ జాతి వివక్షతను లేవనెత్తడం వలన బలమైన సమాజములు తయారు కాజాలవు.

వివిధ జాతుల మిశ్రమాన్ని గూర్చిన యంశము ఈ మధ్య టి.వీలో చర్చించబడెను. నల్లజాతి వాని రక్తము ఒకని శరీరములో ఉంటే అతడు నల్లజాతి వానిగా పరిగణింపబడాలని కొందరు వాదించారు. అందును బట్టి గర్వించాలని చెప్పారు. మరికొంత మంది వారు శ్వేతజాతి వారు కాకపోయినను, శ్వేత జాతీయుల సంప్రదాయమునుండి వచ్చిన వారు గనుక వారు శ్వేత జాతీయుల మని ప్రకటించుకొన్నారు. ఒక యౌవనస్థు డయితే తానెట్టి వ్యక్తిగా కాజాలగలడో యనునది ముఖ్యము గాని ఏ జాతి వాడో యనునది ముఖ్యము కాదని చెప్పాడు. అందరికంటే అతడు ఎక్కువ తెలివిని ప్రదర్శించాడు.

ఈ జాతి వివక్షత ప్రభువు సంఘములో కూడ ప్రదర్శింపబడియుండుట విచారకరము, బాధకరము. అయితే క్రైస్తవులు తగిన రీతిగా ఈ సమస్యను పరిష్కరించుటకు ప్రయత్నించుట లేదు. దేవుడు మనలను వివిధ జాతులుగా చేసినను, మనమందరం ఆయన సృష్టియై యున్నాము. ఆయన చట్టమునకు బాధ్యులమై యున్నాము. ఆయన కృపకు పాత్రులమై యున్నామని తెలుసుకోవాలి. ఒక మనుషుని రంగుని బట్టి, కనుబొమ్మలను బట్టి భాషను బట్టి గాక ఆ మనుష్యుని ఒక వ్యక్తిగా మనం చూడనంతవరకు దేవుడతనిని చూచినట్లు మనం చూచుట లేదు. మనజాతిని బట్టి మనం అహంకారం ప్రదర్శించినంత సేపు దేవుడు మనల్ని చూచినట్లు చూచుట లేదు. జాతి సమైక్యతను అలవరుచుకొంటే దేవుని మనస్సును ప్రదర్శించగలము.

- జో మేగీ



# "ఆసక్తి విషయములో మాంద్యులు కాక"

## (Not Slothful in Business)

-Darrel Ramsey

"ఆసక్తి విషయములో మాంద్యులు కాక ఆత్మయందు తీవ్రత గలవారై ప్రభువును సేవించుడి" (రోమా 12:11). పౌలు ఇక్కడ క్రైస్తవులకు ఒక సాధరణ సలహా యిచ్చి యున్నాడు. క్రీస్తుకు మహిమ తెచ్చునట్లు వారికి జీవన విధానముండాలి. క్రైస్తవులుగా మనం లోకమునకు మాదిరియై యున్నాము. "కొండమీద నుండు పట్టణము" వలె మనం మరుగై యున్నాము. అందువలన మన దైనందిన జీవితం నిందాస్పదము కాకూడదు.

వ్యాపార రీత్యా క్రైస్తవులు యదార్ధముగ యుండాలి, లంచముల నపేక్షించకూడదు, తమ పనివాండ్రకు సకాలమునకు జీత భత్యము లియ్యాలి. నిజ క్రైస్తవుడు తన వృత్తి వ్యాపారములలో ఎన్నడు మాంద్యుడు కాడు. అతడెల్లప్పుడు యదార్ధముగానే ప్రవర్తించును.

గొప్ప ఆసక్తి కలిగి, ఆత్మయందు తీవ్రత గలవారై ప్రభువును సేవించాలి. ఇంకో మాటలో, సోమరిగా యుండకూడదు! సోమరియైన పనివాడు తన యజమానుని మోసగించుచు, సోమరులైన తల్లి తండ్రులు తమ బిడ్డల క్రమశిక్షణ విషయములో నిర్లక్ష్యం కలిగియుంటారు. సోమరియైన రైతు తన పొలమును సరిగ సేద్యము చేయడు, నిజానికి సోమరులు మంచి క్రైస్తవులు కారు.గాని జీవితంలో ఆసక్తి లేనట్లు లోకానికి తెలియజేతురు.

సోమరుల వలన యితరులు మరింత కష్టపడి పని చేయవలసి వస్తోంది. ఒక టీమ్‌లో యున్న వాడెవడు సోమరిగా యుండరాదు.

తీవ్రమైన ఆసక్తి కలిగి ప్రభువును సేవించుడి.తమ బాధ్యతల నంగీకరించడానికి నిరాకరించువారిని గూర్చి యిలా చెప్పబడింది. స్థానిక సంఘములలో యిట్టివారిని మనం చూస్తాము. బోధింపతలాంతు గలిగిన వారు ఒక్కోసారి ఆ పని చేయడానికి నిరాకరిస్తారు. దానిని గూర్చి వారు తలస్తారు. యితరులు చురుకుగా లేకపోతే మనం విసుగు చెందుతాము. అయితే మనమే అట్లుంటే?

క్రీస్తు యొక్క ఆత్మతో సోమరితనము సరి తూగదు మనం ఆయనను అనుసరించు చున్నట్లు క్రీస్తు మనకు మాదిరి ఉంచిపోయెనని పేతురు చెప్పెను (I పేతురు 2:21). క్రీస్తు ఎప్పుడైనా ఏ కారణం చేతనైన

సోమరిగ యున్నట్లు ఊహించ గలవా? "పగలున్నంత వరకు నన్ను పంపిన వాని క్రియలు మనము చేయుచుండవలెను; రాత్రి వచ్చుచున్నది, అప్పుడెవడును పనిచేయ లేడని" యేసు చెప్పెను (యోహాను 9:4). "నా తండ్రి యిది వరకు పనిచేయు చున్నాడు, నేనును చేయుచున్నానని" ఆయన మరల చెప్పెను. (యోహాను 5:17).

సోమరుల లక్షణములు విదితమే, వారు క్రమముగా విధులకు హాజరవ్వరు. ఆరాధనకు రారు, కానుకలివ్వరు, క్రీస్తును గూర్చి యితరులకు ఎన్నడు చెప్పరు. అందు విషయమై శ్రమ పడరు. దేవుని వాక్యాన్ని చదువుటకు సమయం వెచ్చించరు, ప్రార్థించరు, యిట్టివారిని బట్టి యితరులు సంఘము నంతటిని నిందిస్తారు.

సోమరియైన క్రైస్తవుడు ఆరాధనకు ఎల్లప్పుడు ఆలస్యముగానే వచ్చును. అది అతని లక్షణము, అయితే అతడు క్రికెట్ చూడటానికి, సినిమాలకు సమయానికే వెళ్తాడు!

సోమరులను ప్రోత్సాహించే మతం మృతం. "నా సహోదరులారా, క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పిన యెడల ఏమి ప్రయోజనము? అతని విశ్వాస మతని రక్షింపగలదా?... అలాగే విశ్వాసము క్రియలు లేనిదైతే ఒంటిగ ఉండి మృతమైన దగును" (యాకోబు 2:14,17). ప్రతి తలాంతు ప్రతి తరుణం ఒక బాధ్యతను ప్రసాదించును. "ఎవనికి ఎక్కువగా ఇయ్య బడెనో వానియొద్ద ఎక్కువగా తీయజూతురు. మనుష్యుడు ఎవనికి ఎక్కువగా అప్పగింతురో వాని యొద్ద ఎక్కువగా అడుగుదురు" (లుకా 12:48). మేలైనది చేయనెరిగియు యేమియు చేయనివారు నిత్యశిక్షకు పాత్రులవుతారని బైబిలు బోధించుచున్నది.

"గనుక మీరేమి చేసినను అని మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్తమని మనస్ఫూర్తిగా చేయుడి" (కొలస్స 3:23).

– డేరల్ రామ్సే



# ఆతిథ్యంలో స్త్రీయొక్క విలువ

## (Worth of a Woman: In the Hospitality of Her Home)

- Betty Choate

"ఆతిథ్యము చేయ మరవకుడి; దానివలన కొందరు ఎరుగకయే దేవదూతలకు అతిథ్యము చేసిరి"(హెబ్రీ 13:2). అతిథ్యమిచ్చుట గొప్ప ఘనతగా, నిస్వార్థ క్రియగా చరిత్ర అంతటిలోను పేరొందినది.

ఒకరోజు ముగ్గురు మనుష్యులు అబ్రాహాము గుడారము ప్రక్కనుండి వెళ్ళుచుండిరి. అతడు పరుగెత్తుకుని వెళ్ళి వారు వచ్చి చెట్టు క్రింద నీడలో కూర్చుని అలసట తీర్చుకుని వెళ్ళవలెనని అతడు బ్రతిమాలెను. అబ్రహాము గుడారములోనున్న శారాయి యొద్దకు వెళ్ళి వారికి మెత్తని రొట్టెలు చేయవలెనని చెప్పెను. అతడు తనపనివాని చేత ఒక లేత దూడను వారికి సిద్ధము చేయించెను. తరువాత వెన్నను పాలను, తాను సిద్ధము చేయించిన దూడను వారి యెదుట పెట్టి వారు భోజనము చేయుచుండగా ఆ చెట్టు క్రింద నిలుచుండెను (ఆది.కా18).

ఆ చారిత్రత్మక దినమందు అబ్రాహాము మనుష్యరూపమునన్న (ఆదికా 18:13) దేవుని యిద్దరు దూతలకు అతిథ్యమిచ్చెను (ఆదికా19:1). అలనాడు అబ్రాహాము శారాయిలు అతిథ్యమిచ్చుటకు ఎంత ఆసక్తి కలిగి యుండిరో అట్లే క్రైస్తవులు కూడ యుండాలని హెబ్రీ పత్రిక లేఖకుడు చెప్పుచున్నాడు.

మరొక సందర్భములో ప్రవక్తయైన ఎలీషా ఒక దినమందు షూనేము పట్టణము పోగా అచ్చట ఘనురాలైన ఒక స్త్రీ భోజనమునకు రమ్మని అతని బలవంతము చేసెను గనుక అతడా మార్గమున వచ్చినపుడెల్లా ఆమె యింట భోజనము చేయుచువచ్చెను. కాగా ఆమె తనపెనిమిటిని చూచి మనయొద్దకు వచ్చుచు పోవు చున్నావాడు భక్తిగల దైవ జనుడని నేనెరుగుదును. కావున మన మతనికి గోడ మీద ఒక చిన్న గది కట్టించి, అందులో అతని కొరకు మంచము బల్లపీట దీప స్తంభము నుంచుదము. అతడు మనయొద్దకు వచ్చునపుడెల్లా మన యొద్ద బసచేయవచ్చుననెను (2రాజులు 4:8-10). ఎలీషాయును తన సేవకుడగు గేహాజీయును ఆ మార్గమున పోవునప్పుడెల్లా యిది జరుగుచుండెను.

ప్రవక్తవలె ఎలీషా యొక్క జీవితం ఏమంత సుఖం కాలేదు. అతని భౌతిక

అవసరతలు సరిగా తీరుటలేదని ఘూనేమియురాలు గమనించెను. బయలు దేవత ప్రవక్తల వలనను, రాజకీయ శత్రువుల వలనను ఎలీషా యొక్క ప్రాణం ప్రమాదములో యుందని బహుశా ఆమె ఎరిగి యుండెను. సిరియా దేశపు రాజు అతని చంపుటకు సంకల్పించెను (2రాజు 6:1-23).

అయితే ఎలీషా యొక్క ఇక్కట్లు తీర్చబడునట్లు ఘూనేమియురాలి యొక్క దయ గల హృదయం స్పందించెను. అతడా మార్గమున పయనించునప్పుడెల్లా ఆమె అతనికి భోజనము సిద్ధపరుచుటకును, అతని కొరకు ఒక గదిని కల్పించుటలోను ఆమె యొక్క ఆతిధ్య లక్షణములును గమనించ గలము.


ఈ ఘూనేమియురాలు భక్తి గలది మాత్రమే గాక, ఆమె అతిధ్యమిచ్చునది. అందువలన పరిశుద్ధాత్ముడు ఆమెను ఘనురాలని చెప్పెను. ఎంత గొప్ప మాటలో! దేవుని కుటుంబంలో యున్న స్త్రీలు అట్లు వర్ణించబడుటకును ప్రయత్నించాలి.

ఈ ఘూనేమియురాలుని గూర్చి మనం ఇంకేమి నేర్చుకోగలము? ఆమె నమ్రత గల స్త్రీ. ఆమె అతిధ్యమునకు ప్రతిగ తన కెమైనా ఇయ్యవలెనని కాంక్షించి ఎలీషా ఆమెను పిలిపించగా ఆమె అతని గదిలో ప్రవేశింప లేదు. ఏలీషా సేవకుడు ఆమెను పిలువగా "ఆమెవచ్చి ద్వారమందు నిలిచెను" (2వ రాజులు 4:15). ఆమె ప్రవర్తనలో ఎంత నిర్ గర్వియో, ఎంత జ్ఞానము గలదో!

దేవుని యందలి ఆమె ప్రగాఢ విశ్వాసమును, దైవ జనుని వలె ఎలీషాయొక్క శక్తియు మనము చూడగలము. ఎలీషా యొక్క ప్రవచనము మేరకు ఆమెకు ఒక కుమారుడు కలిగెను (2రాజు 4:17). గాని కొంత కాలానికి అతడు రోగియై మరణించెను. గాని ఆ ఘూనేమియురాలు ఏమి చేసెను? ఆమెకు సంభవించిన విషాదమును గూర్చి ప్రలాపించినదా? ఏడ్చుచున్నదా? లేదు, అనుకోకుండా ఆమె ప్రయాణము కట్టుట చూచి తన భర్త ప్రవక్తయొద్దకు ఎందుకు పోవుదువని అడుగగా, ఆమె నేను పోవుట మంచిదని చెప్పి అతని యొద్దకు వెళ్లెను (2వ రాజు4:23). ఆమె గొప్ప విశ్వాసము గల స్త్రీ.

నేటి క్రైస్తవ స్త్రీలలో భక్తిగల జీవితం గల వారు అనేకులను ప్రభావితం చేయగలరు. మనలో గొప్పతనం, ఘనత , ఆతిధ్యము, నిస్వార్ధ తత్త్వము, నమ్రత విశ్వాసములను యితరులు చూడగలిగితే వారు దేవుని వైపు తిరుగుతారు.

– బెట్టీ ఛోట్



# ఆనందము కొరకు

## ( For the Joy of it)

- Bill Mc Farland

"మన విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించు వాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరిగెత్తుదము. ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్య పెట్టి సిలువను సహించి దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడై యున్నాడు" (హెబ్రీ 12:2),

"ఆయన తనయెదుట ఉంచబడిన ఆనందము కొరకై" అను మాటలను గమనించుము. ఆనందములో చలింపజేయు శక్తిని అది సూచించుచున్నది. యేసు ఆయన యెదుట ఉంచబడిన ఆనందమును బట్టి పాపుల యొక్క హేళనలను, సిలువ మరణాన్ని సహించారు. ఆనందముచే పురి కొల్పబడిన వాడు గొప్ప కార్యము లను సాధించుటకు శక్తి గలవాడగును.

అయితే "ఆయన యెదుట ఉంచబడిన ఆనందము'' అనగా యేమిటి? మన విశ్వాసమునకు కర్తయు, దానిని కొనసాగించు వాడైన ప్రభువును గూర్చి లేఖకుడు వ్రాసాడు. విశ్వాసము ద్వార మనం ఆయనయొద్దకు చేరుదాము. ఆయన తన పనిని ముగించి దేవుని యొక్క కుడి పార్శ్వమున ఆశీనుడై యున్నాడు. తండ్రి యొక్క చిత్తమును నెరవెర్చుటకు యేసు ఈ లోకమునకు వచ్చారు (యోహాను 6:38). నశించిన దానిని వెదకి రక్షించుటకు ఆయన వచ్చారు (లూకా 19:10). వీటిని సాధించుటయే ఆయనకు చెప్పశక్యమైన ఆనందమును, మహిమయును. నేడు అదే రీతిగా మన యెదుట ఉంచబడిన ఆనందము నిమిత్తమై మనం కృషి చేస్తే? తండ్రి యొక్క చిత్తము నేరవేర్చుటయు, యితరులను ఆయనయొద్దకు నడిపించుటయు మన యెదుట ఉంచబడిన ఆనందమైతే? ఆశ్చర్యకరుడైన మన దేవుని ఆరాధించుటయు, సాటి మానవులకు సహాయము చేయుటయు మనకు ఆనందాన్ని కలుగజేస్తే? మనం ఊహించిన దానికంటే ఎక్కువ శక్తిని ఇందు విషయమై మనం కలిగి యుంటామని నా ఉద్దేశము. చివరకు విజయం సాధించేవరకు మనం సహించ గలము.


నేటి క్రీస్తు సంఘము తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై పని చేయాలి. యేసుకు కలిగిన ఆనందమును కనుగొను హృదయము మనకు కావాలి.

– *బిల్ మెక్‌ఫార్లెండ్*

# దేవుని అనుగ్రహము, ఆగ్రహము.

## (The Love and the Wrath of God)

- Cecil May. Jr.



"కాబట్టి దేవుని అనుగ్రహమును కాఠిన్యమును అనగా పడిపోయిన వారి మీద కాఠిన్యమును నీవు అనుగ్రహప్రాప్తుడవై నిలిచియున్న యెడల నీ మీద యున్న దేవుని అనుగ్రహమును చూడుము; అట్లు నిలువని యెడల నీవును నరికివేయబడుదువు"(రోమా 11:22).

ఇశ్రాయేలీయులలో అవిశ్వాసులు దేవుని నిరాకరించుటను ఇక్కడ పౌలు ఉదహరించి యున్నాడు. మరియు యేసుక్రీస్తు నందలి విశ్వాసమును బట్టి దేవుడు వారిని అంగీకరించి యున్నారు. దేనిలో ఆయన అనుగ్రహము, ఆగ్రహము కూడ ఇమిడి యున్నవి.

సిలువయే దేవుని అనుగ్రహమునకు గొప్ప నిదర్శనమై యున్నది. దేవుడు తన కుమారుని సిలువపై బలి యిచ్చుటలో తన ప్రేమకు సమానమైన భౌతిక సంఘటన మరింకొకటి యేదీలేదు. త్యాగ పూరితమైన తల్లి ప్రేమ కూడ దానికి దగ్గరగా రాదు. "స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండా తన చంటి పిల్లను మరుచునా? వారైన మరుచుదురుగాని నేను నిన్ను మరువను... అని యెహోవా

సెలవిచ్చుచున్నాడు.'' (యెషయా 49:15,18). ''మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తనకుమారుని పంపెను; ఇందులో ప్రేమ యున్నది". "ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము'' (I యోహాను 4:10,19). "ఆయనే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు; ఎట్లనగా మన మింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను" (రోమా 5:18).


జ్ఞానమును ప్రసాదించు క్రీస్తుప్రేమ యొక్క వెడల్పు, పొడవు, లోతు,ఎత్తు ఎంతో మనమెట్లు గ్రహించుకొనగలము? దేవుడు ఆయన కుమారుడు ఈ లోకమును ఎంతో ప్రేమించు చున్నారు. వారు నన్నెంత ప్రేమించుచున్నారు? ఇంతయని చెప్పి యేసు తన చేతులు చాచి మరణించారు.

సర్వశక్తి గల దేవుడు తన కుమారుని అమితముగా ప్రేమించారు (యోహాను 17:23,26). జన సమూహములు ఆయన కుమారుని సిలువ వేయుమని కేకలు వేయుట ఆయన చూచారు. సైనికులు సిలువపై ఆయన నుంచి ఆయన చేతులలోను కాళ్ళలోను మేకులు దిగ్గొట్టుట ఆయన చూచారు. ఆయన 12 సేనా వ్యూహముల దూతలను పిలిచి తన కుమారుని విడిపించ గలుగును. లేదా గొప్పఉరుములు మెరుపులు, భూ కంపము ద్వార ఆ సంఘటనను ఆయన సమాప్తి చేయగలరు. మనుష్యులందరి కొరకు మరణమును రుచి చూడకుండునట్లు ఆయన తన కుమారుని పంపి యుండక వచ్చును. అంత శక్తి గల ప్రేమమూర్తి యైన తండ్రి అంత ఘోరమరణమును పొందుటకు తన కుమారుని ఎందుకు పంపెను?

పాపియైన మానవుని యెడల తండ్రి యైన దేవునికున్న ప్రేమలో మనకు కొంత జవాబు దొరుకుచున్నది. గాని పాపము యెడల ఆయనకున్న ఆగ్రహములో కూడ మరికొంత జవాబు మనకు లభించును. పాపము యొక్క మూల్యము అంత ఘోరముగా యుండకపోతే కుమారుని యొక్క బలియాగము ప్రేమకు అవుసరము.

రెండు విషయాల్లో సందేహమేమీయు లేదు; దేవుడు మానవుని ప్రేమించుచున్నాడు. పాపమును ద్వేషించుచున్నాడు. క్షమించబడని పాపము నిశితముగా శిక్షించబడును. గాని క్రీస్తు ద్వార ఆయన యొద్దకు వచ్చువాని దేవుడు సంతోషముతో క్షమించును. ఈ విషయములో నీకు సందేహమున్నయెడల, సిలువను ఒక్క మారు చూడు!

-సిసిల్ మే



# పరలోకము వెళ్ళుటను గూర్చి

## (On going to Heaven)

—Maxie B. Boren—

ప్రఖ్యాతి లేకపోయినా మనుష్యుడు పరలోకము వెళ్ళగలడు, ధనికుడు కాక పోయినా పరలోకం వెళ్ళగలడు. సమాజంలో గొప్ప స్థాయి లేకపోయినా పరలోకం వెళ్ళగలడు. గొప్ప శరీర దారుఢ్యము, సౌందర్యము లేకపోయినా, అట్టివి అనేక ములు లేకపోయినా ఒకడు పరలోకం చేరుకోగలడు.

గాని యేసు క్రీస్తు లేకుండా ఎవడును పరలోకం వెళ్ళలేడు. ఏలయనగా "మరి ఎవని వలనను రక్షణ కలుగదు" (అపో.కా 4:12). "నేనే మార్గమును సత్యమును జీవమును; నా ద్వారానే తప్ప ఎవడును తండ్రియొద్దకు రాడు" అని ఆయన చెప్పెను. (యోహాను 14:6). మరల "నేనే ద్వారమును; నాద్వారా ఎవడైనను లోపల ప్రవేశించిన యెడల వాడు రక్షింపబడిన వాడై లోపలికి పోవుచు బయటికి వచ్చుచు మేత మేయుచుండును" అని యేసు చెప్పెను (యోహాను10:9).

ఆయన జన్మించకముందే, "ఆయన తన ప్రజలను వారి పాపములనుండి రక్షించునని" ఒక దూత తెలియజేసెను. (మత్తయి 1:21). యేసు ప్రభువు అందుకే, అనగా నశించిన దానిని రక్షించుటకు ఈ లోకమునకు వచ్చెను. "నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని" యేసు తనగూర్చి చెప్పుకొనెను (లూకా 19:10)

పాప పరిహారార్థము కొరకైన గొర్రెపిల్ల యగు క్రీస్తుపై దేవుడు ఈ లోక పాపములు మోపెను. పాప మెరుగని ఆయనను మన కోసరము పాపముగా చేసెను (2 కొరింథి 5:21). సమస్త దుర్నీతినుండి ఆయన మనలను విమోచించు నిమిత్తమును, ప్రస్తుత దుష్టకాలము నుండి మనలను విమోచించు నిమిత్తము ఆయన అట్లు చేసెను (తీతు 2:14, గలతీ 1:4). ఆయన తన్ను తాను బలిగా అర్పించుకొనుట వలన పాప నివారణ చేసెను (హెబ్రీ 9:26). "పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మ తగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునై యున్నది. అట్టి వారిలో నేను ప్రధానుడను" అని అందుకే అపో. పౌలు వ్రాసెను (I తిమో 1:15). పరలోక మహిమనుండి ప్రభువు మరల వచ్చు ఘడియ వరకు మనం ఆనక్తితో ఎదురు చూచుచున్నాము. (ఫిలిప్పి 3:20). అప్పుడు ఆయన యున్న చోటనే మనము ఉండు లాగున ఆయన మనలను కొనిపోవును (యోహాను 14:3)

– మేక్సీ బోరెన్

# దేవుని యీవులు షరతులతో కూడినవి

## (Gifts are Sometimes Conditional)

- G.F Raines

"యెహోవా ప్రమాణము చేసి వారి కిచ్చెదనని చెప్పిన దేశమంతయు ఆయన ఇశ్రాయేలీయుల కప్పగించెనని" దేవుని గ్రంథము చెప్పుచున్నది (యెహోషు 21:43-45). నెహెమ్యా 9:7-8 కూడ చూడుము. గాని వారు దానిని స్వాధీనము చేసుకోవాలి (ద్వితీ 1:8), గొప్ప శ్రమతో స్వాధీన పరుచుకోవాలి.

"యెహోవా యెహోషువతో ఇట్లనెను: "చూడుము, నేను యెరికోను దాని రాజును పరాక్రమము గల శూరులను నీ చేతి కప్పగించుచున్నాను" (యెహోషు 6:2). అయితే వారు యెరికో చుట్టు ఏడు దినములు ప్రదక్షిణము చేసిన తరువాత యెరికో గోడలు కూలగా దానిని స్వాధీనము చేసికోవలసి వచ్చెను (హెబ్రీ 11:30).

మన అనుదినా హారములు దేవుని నుండి కలుగు బహుమానమే (మత్త 6:11). గాని పౌలు థెస్సలోనికయులకు ఇట్లు బోధించెను: "ఎవడైనను పని చేయనొల్లని యెడల వాడు భోజనము చేయకూడదు" (2థెస్స 3:10).

రక్షణ కూడ దేవుని వరమే (రోమా 6:23). గాని దేవునికి భయపడి నీతిగా నడుచుకొనువారిని మాత్రమే ఆయన అంగీకరించును (అపో.కా. 10:34-35). మన ప్రభువైన యేసుక్రీస్తు కొండమీదనుండి చేసిన ప్రసంగములో ఇట్లు చెప్పారు: "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును" (మత్తయి 7:21).

"అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను; ఆయన స్త్రీ యందు పుట్టి.. ధర్మశాస్త్రమునకు లోబడిన వాడాయెను". అది దేవుడు మన ప్రభువైన క్రీస్తునందు చేసిన నిత్య సంకల్పము (ఎఫెసీ 3:8). ఆయన తనకు విధేయులైన వారందరికీ నిత్య రక్షణకు కారకుడాయెను (హెబ్రీ 5:8-9).

రక్షింపబడగోరువాడు యేసుప్రభువు నందు విశ్వాసముంచాలి (మార్కు 10:10), మారు మనస్సు పొందాలి, పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందాలి (అపోకా 2:38).

- జి.యఫ్. రెయిన్స్

# నీవు క్రైస్తవుడవు కాగోరుచున్నయెడల...

## (To become a Christian...)

నీవు మొదట దేవుని వాక్యమును విని, దేవునియందును యేసుక్రీస్తునందును విశ్వాసముంచవలెను:

ఎ) "కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" (రోమా 10:17). యోహాను 20:30-31 చదువుము.

బి) "విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదుకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను" (హెబ్రీ 11:6).

సి) "నమ్ము ప్రతివానికి... రక్షణ కలుగజేయుటకు సువార్త దేవుని శక్తియై యున్నది. ఎందుకనిన, నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాస మూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలుపరచబడుచున్నది" (రోమా 1:16-17).

డి) "మీరు దేవుని యందు విశ్వాస ముంచుచున్నారు. నా యందును విశ్వాసముంచుడి" యని యేసు చెప్పెను (యోహాను 14:1). "నేను ఆయనని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదురని" ఆయన చెప్పెను (యోహాను 8:24).

నీ పాపముల విషయమై మారుమనస్సు పొందవలెను.

ఎ) "మీరు మారు మనస్సు పొందనియెడల మీరందరును అలాగే నశింతురు" (లూకా 13:3-5).

బి) ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను; "ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు" (అపో.కా. 17:30).

యేసుక్రీస్తు నామమును మనుష్యుల యెదుట ఒప్పుకొనవలెను:

ఎ) "మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందునని" క్రీస్తు చెప్పెను (మత్త 10:32).

బి) "యేసు ప్రభువని నీనోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు" (రోమా 10:9).

నీవు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందవలెను:

ఎ) "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి" (అపొ.కా. 2:38).

బి) "గనుక నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికో" (అపొ.కా. 22:16)

సి) "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది" (1 పేతురు 3:21).

డి) "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు." (గలతీ 3:27).


నీవు పై విషయములకు లోబడిన యెడల క్రైస్తవుడ వగుదువు. క్రీస్తు సంఘములో చేర్చబడుదువు:

ఎ) "కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి; ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి". "మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను" (అపొ.కా. 2:41-47).

బి) "మన మందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి" (1కొరింథీ 12:13).

క్రీస్తు సంఘములో చేర్చబడిన తరువాత నమ్మకమైన క్రైస్తవులతో స్థానిక క్రీస్తు సంఘములో నీవు ఆయన నారాధించి ఆయనకు పనిచేయవలెనని దేవుడు నిన్ను కోరుచున్నాడు. అట్లు చేయడంలో దేవుడు నిన్ను, నీ జీవితమును అంగీకరించును. "యేసు నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" అని చెప్పెను (యోహాను 14:6).

"క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" (రోమా 16:16).



# ఎస్తేరు
## (Esther)

- Frank Chesser -



ప్రతియుగంలోను అసాధారణమైన వ్యక్తులుంటారు. ఎస్తేరు ఒక అసాధారణమైన వ్యక్తి. పర్షియా దేశపు రాణి కాకముందు తన జీవితంలో ఆమె కనీసం నాలుగు ప్రతికూల సంగతుల నెదుర్కొన వలసి వచ్చినది.

మొదటిగా, తన బాల్యదశలోనే తలిదండ్రులను ఆమె కోల్పోయింది. ఒక బాలిక తన జీవితంలో తలిదండ్రులను కోల్పోవుట గొప్ప దుర్ఘటన. తన బంధువైన మొర్దెకై యొక్క ప్రేమకు ఆమె కృతజ్ఞత కలిగి యుండినను,

తలిదండ్రులతో పెంచబడుట కంటే మించిన సంతోషం మరొకటి లేదు.

రెండవది, ఆమె దేవతార్చన చేయు వాతావరణములో పెరగవలసి వచ్చినది. తన పూర్వీకులు విగ్రహారాధన చేయుట వలన దేవుడు యూదా దేశము మీదికి బబులోను ద్వారా తన తీర్పును రప్పించెను. వారిని తదుపరి పర్షియా దేశము ఓడించెను. హామాను చేసిన దుష్టతలంపును గూర్చి రాజైన అహష్వేరోషు యొక్క స్పందనను బట్టి ఆ రాజ్యము యొక్క దేవతార్చన తత్వాన్ని మనం గ్రహించవచ్చును. హామాను యూదులను హతమార్చుటకు సంకల్పించగా రాజు అతనితో, "నీ దృష్టికి ఏది అనుకూలమో అది ఆ జనులకు చేయునట్లుగా వారును నీకు అప్పగింప బడియున్నారని" చెప్పెను (ఎస్తేరు 3:11). వెంటనే, "యౌవనులనేమి వృద్ధుల నేమి, శిశువులనేమి స్త్రీలనేమి యూదుల నందరిని ఒక్క దినమందే బొత్తిగా నిర్మూలము చేయుటకు రాజ్య సంస్థానము లన్నిటికీ తాకీదులు పంపబడెను" (ఎస్తేరు 3:13). "అంతట రాజును హామానును విందుకు కూర్చుండిరి" (ఎస్తేరు 3:15).

మూడవదిగా, ఆమె జీవితం సాధారణంగా నడువలేదు, యూదులలోని ప్రతి స్త్రీ యొక్క ముఖ్య గమ్యము - వివాహము, కుటుంబము మరియు తన స్వంత గృహము. ఎస్తేరు వీటిని గూర్చి తప్పక కలలు కనియే యుండును. గాని ఆమె రాజు యొక్క కోటలోని అంతఃపురమునకు చేర్చబడెను. దేవతార్చన చేయు కోటలలో రాజుకు ఇష్టములేని స్త్రీలు ఏకాంత జీవితం జీవిస్తారు. అది వారికి అసాధారణం కాదు. రాణియైన తరువాత కూడ తాను "నేటికి ముప్పది దినముల నుండి రాజునొద్దకు ప్రవేశించుటకు పిలువబడలేదని" మొర్దెకైతో చెప్పెను (ఎస్తేరు 4:11).

నాల్గవదిగా, తన కన్యాత్వమును విగ్రహారాధన చేయు రాజుకు అప్పగించుటకు ఆమె బలవంతము చేయబడెను. ఎస్తేరు లాంటి యువతులకు కన్యాత్వమే గొప్ప ప్రశస్తమైన సంపద. తన యిష్ట ప్రకారము వివామమాడిన పురుషుని కొరకు ఆమె దానిని భద్రముగా కాపాడుకొనును. గాని ఆమె తన యింటినుండి కొనిపోబడి అహష్వేరోషుకు తానొక వస్తువు వలె సమర్పించబడెను. ఆమె అతనిని ఎన్నడు చూడలేదు, ప్రేమించలేదు. అతని గూర్చి ఏవిధమైన భావములు ఆమెకు లేవు.

గాని ఎస్తేరు ఆనాటి ప్రపంచములో గొప్ప శక్తివంతమైన దేశపు రాణి ఆయెను. అనేక శోధనల నెదుర్కొనెను. అహష్వేరోషు తన రాజ్యములో సగము మట్టుకు ఆమెకు యిచ్చుటకు సంసిద్ధుడాయెను (ఎస్తేరు 5:3). హామాను మరణించిన తరువాత అతని సంపద అంతయు ఆమెకు ఇయ్యబడెను

(ఎస్తేరు 8:1). ఈ రీతిగ ఎస్తేరు అనుదినం గొప్ప నాశనకరమైన శక్తులతో జీవించవలసి వచ్చెను. రాజకీయ శక్తి, విస్తారమైన సంపద, గొప్ప లౌకిక ప్రఖ్యాతి. వీటి వలన నాశన మొందిన వారు కోకొల్లలు. అయితే వీటికి భిన్నముగా ఎస్తేరు యొక్క ప్రవర్తనను గమనించుము.

మొదటిగా, ఆమె సాధువైనట్టియు, విధేయత కలిగి నట్టియు స్వభావమును ప్రదర్శించెను. షూషను అంతఃపురములో సౌందర్యవంతులైన యువతులు చేర్చబడిరి, ఆ కన్యకలలో దేనియందు రాజు యిష్ట పడునో ఆమె ఆ దేశపు రాణి యగును. వారిలో చాల మంది సంపన్నుల గృహముల నుండి వచ్చియుందురు. స్వార్థపరులు, గర్విష్టులు కావచ్చును. అంతఃపురములో నుండి రాజు ఇంటిలోనికి వెళ్లవలసిన సమయమందు ఒక్కొక్క స్త్రీ యేమేమి కోరునో అది ఆమె కియ్యబడెను (ఎస్తే 2:13). అయితే ఎస్తేరు రాజునొద్దకు వెళ్ల వలసిన వంతు వచ్చినప్పుడు స్త్రీలను కాయు రాజు యొక్క షండుడైన హేగే నిర్ణయించిన అలంకారము గాక ఆమె మరి ఏమియు కోరలేదు (2:15).

రెండవదిగా, ఆమె వ్యక్తిత్వము అపురూపమైనది. "ఎస్తేరును చూచిన వారందరికి ఆమె యందు దయ పుట్టెను" (2:15). దైవానుగ్రహమా? అవును.

మూడవదిగా, ఆమె గౌరవప్రదమైన విధేయతను కనుబరచెను. రాణిగా ఆమెకు కిరీటము ధరింపబడినను "ఎస్తేరు మొర్దెకై యొక్క పోషణ మందున్న కాలమున చేసి నట్టుగానే ఇప్పుడును అతని మాటకు లోబడుచుండెను" (2:20). ఆమె పర్షియా దేశపు మహారాణి! ఆమె శక్తి వంతమైనది, సంపదగలది, ప్రఖ్యాతి గాంచినది. ఆమె మొర్దెకైను మరచి పోవుట చాలా సులభం. అతనిని చిన్న చూపు చూడవచ్చును. గాని ఎస్తేరు అట్లు చేయలేదు.

నాల్గవదిగా, తన ప్రజల నిమిత్తము ఆమె తన ప్రాణమును సహితము కోల్పోవుటకు సంసిద్ధురాలాయెను. "నేను రాజు నొద్దకు ప్రవేశించుదును; నేను నశించిన నశించెదను" అని ఆమె చెప్పెను. ఏలయనగా రాజునొద్దకు పిలువబడకుండా ప్రవేశించుట చట్ట విరుద్ధము (4:16). ఆమె తన శక్తిని, స్థానమును, సంపదను, ప్రఖ్యాతిని చివరకు తన ప్రాణమును సయితము త్యాగము చేయుటకు సిద్ధపడెను.

ఒక వ్యక్తి జీవిత విషాదములనుండి, దేవతార్చన నుండి లేచి గొప్ప విపత్తుల నెదుర్కొని, ఈ లోకమునకు ఆశీర్వాద కారకురాలు కాగలదనుటకు ఎస్తేరు సజీవసాక్షి!

– ఫ్రేంక్ చెస్సర్

# బిలామును గూర్చి....

## (Tell me about Balaam)

- Leon Cole -



బైబిలులో బిలాము అనునతడు గొప్ప వ్యక్తి యేమీ కాదు. అతని గూర్చి ప్రకటన 2:4లో చెప్పబడినది. అతని మాదిరి మనం అనుసరించరాదు. అతని గూర్చి తెలిసికొనాలంటే సంఖ్యాకాండము 22-24 అధ్యాయాలు మనం చదవాలి.

బిలాము తన గాడిద మీద ప్రయాణం చేస్తు ధనము, ఘనత, బహుమతుల కొరకు బహుశ కలలు కన్నాడు. దేవుడు ఐగుప్తు బానిసత్వము నుండి మోషే ద్వారా విడిపించిన ప్రజలను శపించిన వానికి పై సంగతులన్నిటిని రాజు వాగ్దానము చేసెను.

బిలాము యొక్క గార్ధభం మంచి శిక్షణ పొందిన జంతువు. అయితే కాణమేమియు లేకుండగానే అది రహదారిని విడిచి పొలములోనికి వెళ్లింది. బిలాము దానిని కొట్టాడు. దానిని దారిలోనికి నడిపించాడు. వారు ఒక ఇరుకు మార్గమున వెళ్లుచుండగా ఆ గాడిద భయపడి, మార్గము విడిచి ప్రక్కకు పోగా బిలాము యొక్క కాలును గోడకు అదిమెను గనుక అతడు దాని మరల కొట్టెను.

గాని ఆ గాడిద అట్లెందుకు

భయపడెనో వెంటనే బిలాము గమనించెను. యెహోవా దూత ఖడ్గము దూసి చేత పట్టుకొని త్రోవలో నిలిచి యుండుట ఆ గాడిద చూచెను. గాడిద అందును బట్టి త్రోవ ప్రక్కకు గనుక వెళ్ల కుంటే బిలాము అక్కడే మరణించి యుండును.

అయితే బిలాము ఒక రాజును దర్శించుటకు వెళ్లుచున్నప్పుడు యింత వ్యతిరేకత ఎందుకు? 2 పేతురు 2:15-16లో దీనికి జవాబున్నది. "తిన్నని మార్గము విడిచి బెయోరు కుమారుడైన బిలాము పోయిన మార్గమును బట్టి త్రోవ తప్పిపోయిరి. ఆ బిలాము దుర్నీతి వలన కలుగు బహుమానమును ప్రేమించెను; అయితే తాను చేసిన అతిక్రమము నిమిత్తము అతడు గద్దింపబడెను. ఎట్లనగా నోరు లేని గార్ధభము మానవస్వరముతో మాట్లాడి ఆ ప్రవక్త యొక్క వెర్రితనము నడ్డగించెను".

దురాశ బిలాము యొక్క సమస్య. దేవుని దూత, దేవుని యెదుట అతని నడత విపరీతమైనదని చెప్పెను (సంఖ్యా 22:32)

బిలాము యొక్క బోధను మనం విసర్జించాలి. దురాశవలన మన జీవితాలు యితరులకు శాపకారణం కాకుండా వారికి దీవెనకరంగా యుండుటకు ప్రయత్నించాలి. మనము లోభత్వమునకు చోటియ్యరాదు (లూకా 12:15).

*- లియోన్ కోల్*

## The Importance of Visitors

***Visitors*** are the most important people in the meetings of the church.

***Visitors*** are not dependent on us; we are dependent upon our visitors because members are first visitors.

***Visitors*** are not an interruption to our fellowship, but make fellowship sweeter and more purposeful.

***Visitors*** do us a favor when they come in. We are not doing them a favor by serving them.

***Visitors*** are not just statistics. They are flesh and blood human beings with feelings and emotions like ours.

***Visitors*** are people who come to us with needs and wants. It is our job to meet them.

***Visitors*** are deserving of the most courteous and attentive treatment we can give them.

***Visitors*** are the life blood of this and every other church.

***Without them,*** we would have to close our doors. Don't ever forget it, Jesus came for all people.

Make an effort to give all our ***Visitors*** a royal welcome!

# పేతురు నీళ్ల మీద నడచుట

## (Peter Walking on Water)

O.P. Baird



యేసు ప్రభువు యొక్క పరిచర్య అంతటిలోను దేవుని శక్తి ఆయనలో పనిచేయు చుండెను. మత్తయి సువార్తలో అట్టి సందర్భములు రెండు లిఖించబడెను. గొప్ప జన సమూహము, స్త్రీలు పిల్లలు గాక 5 వేల మంది పురుషులు యేసునొద్దకు రాగా ఆయన

వారికి బోధించెను (మత్త 14:13-14) వారిలో రోగులను ఆయన స్వస్థ పరచెను (మార్కు 6:34). తరువాత ఐదు రొట్టెలు రెండు చిన్న చేపలతో ఆయన వారందరికీ భోజనము పెట్టెను (మత్త 14:15-21). వారంతా భోజనము చేసిన తరువాత "వెంటనే ఆ జన సమూహములను తాను పంపివేయు నంతలో తన శిష్యులు దోనె యెక్కి తన కంటె ముందుగా అద్దరికి వెళ్లవలెనని ఆయన వారిని బలవంతము చేసెను. ఆయన ఆ జన సమూహమును పంపి వేసి ప్రార్థన చేయుటకు ఏకాంతముగా కొండ యెక్కిపోయి, సాయంకా లమైనప్పుడు ఒంటరిగా ఉండెను" (మత్త 14:22-23).

ఈ యద్భుతము వలన ప్రజలు ఆశ్చర్య పడి యేసును బలవంతముగా రాజును చేయనుద్దేశించిరి (యెహా 6:15). యేసు యొక్క శక్తిని తనవారి అవుసరములు తీర్చుటకు ఆయనకున్న ఆసక్తిని మనం గమనించాలి. ఆయన మాట ద్వారా మన ప్రతి అవుసరమును తీర్చగలడు. మన ఆత్మీయాభివృద్ధి కొరకు అవుసరమైన ఆహారమును ఆయన యిచ్చును.

శిష్యులు సముద్రము మీద నుండగా గాలి యెదురైనందున వారి దోనె అలలవలన కొట్టబడు చుండెను. "రాత్రి నాలుగవ జామున ఆయన సముద్రము మీద నడుచుచు వారి యొద్దకు వచ్చెను. ఆయన సముద్రము మీద నడుచుట శిష్యులు చూచి తొందరపడి భూతమని చెప్పుకొని భయము చేత కేకలు వేసిరి. వెంటనే యేసు - ధైర్యము తెచ్చుకొనుడి; నేనే, భయపడకుడని వారితో చెప్పగా పేతురు ప్రభువా, నీవే అయితే నీళ్లమీదనడిచి నీ యొద్దకు వచ్చుటకు నాకు సెలవిమ్మని ఆయనతో అనెను. యేసు రమ్మన గానే పేతురు దోనె దిగి యేసునొద్దకు వెళ్లుటకు నీళ్లమీద నడిచెను..." (మత్తయి 14: 25-29). పేతురు తన స్వశక్తిని బట్టి నీళ్లమీద నడువలేదు నిజమే. గాని అట్లునడుచుటకు యేసు తనకు శక్తి నీయగలడని అతడు నమ్మెను. అతని విశ్వాసము అంతగొప్పది.

రమ్ము అని యేసు పేతురును ఆహ్వానించెను. 'రమ్ము' అనే ఆహ్వానాన్ని ఆయన అందరికీ యిచ్చు చున్నారు. "ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగ జేతును. నేను సాత్వికుడను. దీన మనస్సు గలవాడను గనుక మీమీద నాకాడి ఎత్తికొని నా యొద్ద నేర్చుకొనుడి, అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును. ఏలయనగా నాకాడి సుళువు గాను నా భారము తేలిక గాను ఉన్నవి" యని ఆయన చెప్పారు (మత్త 11:28-30). ఆయన ఆహ్వానాన్ని అంగీకరించిన వారికి ఆయనతో కూడ నడిచే శక్తి ననుగ్రహిస్తారు.


యేసు ప్రభువు పేతురును రమ్మనగానే అతడు దోనె దిగి ప్రభువు వైపు నీళ్ల మీద నడువ సాగెను. తన ముందు యేసును,

దేవుని శక్తి తన క్రిందను ఉండగా ప్రతి అడుగులోను పేతురు యొక్క విశ్వాసము అంతకంతకు పెరగవలసి యుండెను. అయితే అతడు తన కనుచూపును యేసు నుండి భయంకరమైన గాలి వైపు మళ్లించెను. అతడు భయపడి మునిగిపోసాగెను. ఈ లోకంలో మనలను శోధించుటకు ఆకర్షించుటకు అనేక సంగతులున్నాయి. గాని మన హృదయాలను యేసు వైపే సారించి ముందుకు పోవాలి.

పేతురు నీటిలో మునిగిపోసాగి ప్రభువా, నన్ను రక్షించుమని కేకలు వేసెను. వెంటనే యేసు చెయ్యిచాచి అతని పట్టుకొనెను. "అల్ప విశ్వాసీ యెందుకు సందేహపడితివని" ఆయన అతని గద్దించెను. ఈ లోక సమస్యలలో మునిగిపోతున్న మనకు అట్టి గద్దింపు అవుసరము కాదా? తరువాత పేతురే "యావత్తు ఆయన మీద వేయుడి" యని వ్రాసాడు (1 పేతురు 5:7). పేతురు ఆ యలలవైపే చూస్తుయంటే తప్పక మునిగి పోయియుండును గాని ఎవరి వైపు చూడాలో అతనికి బాగానా ఎరుకే. యేసు మనలను లేవనెత్తి విశ్వాస మందు బలపరచుటకు ఎల్లప్పుడు సిద్ధముగా యున్నారు.

ధైర్యముగా నీళ్లమీదకు దిగిన పేతురు తిరిగి దోనెలో ప్రవేశించిన తరువాత కొంత సిగ్గుపడి యుండవచ్చును. అయితే అతడు విశ్వాసముతో ముందుకు సాగాడు అని మనం ఒప్పుకోక తప్పదు. అతని విశ్వాసాన్ని యేసు గౌరవించి అతనికి విజయాన్ని చేకూర్చారు. పేతురు వలె మనం కూడ పరిపూర్ణులముకాము. గాని మనం మునిగి పోసాగినప్పుడు ఆయన వైపు తిరిగితే యేసు మనలను లేవనెత్తుతారు. పేతురు యేసు దోనెలో ప్రవేశింపగానే వారు అద్దరికి చేరుకొనిరి. (యోహాను 6:21). మనం యేసు వైపు చూచుచు విశ్వాసముతో ఆయనను వెంబడించిన యెడల ఈ జీవిత తుఫాను లన్నిటినుండి క్షేమముగా ఆయన మనలను నడిపించి ప్రశాంతమైన శ్రేష్టమైన దరికి ఆయన చేర్చును.

*- ఓ.పి.బైర్డ్*



# యేసు క్రీస్తు యొక్క మాదిరిలో పరిపూర్ణనీతి

(Perfect Morality in the Example of Jesus Christ)

- Coleman K. Almond



పరిపూర్ణనీతిని గూర్చి మాట్లాడు నప్పుడు మనం సిగ్గుపడ నక్కరలేదు. ఏలయనగా మన సమాజములో యున్న సమస్య లన్నిటికీ ముఖ్య కేంద్రము మానవ హృదయమే. బైబిలు మానవ హృదయాన్ని, తలంపులను, భావాలను పరిశోధించునట్టిది.

మానవ హృదయాన్ని గూర్చి లేఖనము లిట్లు చెప్పుచున్నవి: "నీ హృదయములో నుండి జీవధారలు బయలు దేరును. కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడు కొనుము" (సామె 4:23). "హృదయము నందు నిండియుండు దానిని బట్టి నోరు మాటలాడును" (మత్త 12:34). "హృదయము అన్నిటికంటే మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధి కలది, దాని గ్రహింప గల వాడెవడు?" (యిర్మి 17:9), యిట్టి అనేక లేఖనములను బట్టి యేసు ప్రభువు ఇట్లు చెప్పారు: "దురాలోచనలు, నరహత్యలు వ్యభిచారములు వేశ్యాగమనములు దొంగ తనములు అబద్ధ సాక్ష్యములు దేవ

దూషణలు హృదయములోనుండియే వచ్చును. ఇవే మనుష్యుని అపవిత్ర పరచును'' (మత్తయి 15:19-20).

గనుక మన భాష, ప్రవర్తనలు మనము నైతికంగా మంచి వారమో, చెడ్డవారమో నిర్ణయించును. చెడుగును మంచిగా చేసే విధానము యేదీ లేదు.

జీవన విధానములో మంచి చెడుగుల సూత్రములు ఒకని ప్రవర్తనలో కన్పడును. నీతియనగా నైతిక సూత్రములపై ఆధార పడిన ప్రవర్తనయని వెబ్‌స్టర్ అనునతడు నిర్వచించాడు. మానవ జాతికి యేసు అనుగ్రహించిన నైతిక జీవన పద్ధతిని గమనించుదాము. యేసు ఎన్నడు పాపము చేయనందున ఆయన పరిపూర్ణ మాదిరియై యున్నారు.

క్రైస్తవ నైతిక పద్ధతి యొక్క లక్షణములు పరిశుద్ధ లేఖనములలో బయలు పరచ బడినవి. అన్ని కాలములలో యుండు అన్ని జనాంగముల ప్రవర్తన విధానమునకు సరిపడు ప్రవర్తన నియమావళిని మానవుడు తయారు చేయలేడు (యిర్మీ 10:23). యేసు నియమించిన ప్రవర్తన నియమావళికి సరిపడు దానికి ఎవడు ఎక్కడా తయారు చేయలేక పోయాడు. "నిజమైన నీతిని గూర్చి పరిపూర్ణముగా తెలిసికొనగోరువానిని, క్రొత్త నిబంధన దగ్గరకు గాక మరి దేనికిని పంపించనని" జాన్ లాక్ అను వ్యక్తి చెప్పాడు.

క్రీస్తు యొక్క నైతిక పద్ధతి అందరు క్రీస్తు వలెను, తండ్రియైన దేవుని వలెను ఉండవలెనని ప్రోత్సహించుచున్నది. మనము క్రీస్తును పోలి నడుచుకొనవలెనని అపొ.పౌలు హెచ్చరించాడు (I కొరింథీ 11:1). అతడు భక్తిని, నీతిని, పవిత్రతను గూర్చి హెచ్చరించాడు (తీతు 2:12; I పేతురు 1:15,16; I యోహాను 3:3; మత్త 5:8). మనము దేవుని స్వరూపము చొప్పున చేయబడిన దేవుని బిడ్డలముగాన మనందరం ఒకే రీతిగ ఉద్భవించాము, ఒకే సమస్యలను ఎదుర్కొంటాము, అందరికీ ఒకే రీతిగ తీర్పు తీర్చబడును గనుక అందరి గమ్యం ఒక్కటే. క్రీస్తు నీతి అన్ని కాలములలో యున్న వారికి సర్వ సామాన్యమైనది.


క్రీస్తు యొక్క నైతిక ప్రవర్తన నియమావళి రెండు ప్రాథమిక అంశములపై యున్నది. 1) దేవుని ప్రేమ 2) నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమించుట. (లూకా 10:27). యేసు యొక్క నియమావళి కాలపరీక్షలన్నిటికి నిలిచినది. దాని యొక్క శ్రేష్టతను ప్రతి జనాంగములవారు కొని యాడారు. మానవాళిని, జనాంగములను సరిదిద్దగల అట్టి నైతిక ప్రవర్తన నియమావళి ఇంకొకటి యేమీ లేదు. అది ఇయ్యబడి నప్పుడు ఎంత అవుసరమో ఇప్పుడు కూడా అంతే అవుసరం.

**- కోల్‌మెన్ అల్మండ్**

# ఇష్మాయేలు, అనగా దేవుడు వినును

((Ishmael, that is God heareth))

- Kabita Gootam



"క్రీస్తు మన ప్రతి సంభాషణను వినును" అను ఈ మాటలను ప్రతి క్రైస్తవ గృహములోను చదువుతాము. దేవుడు ఈ విశ్వానికి సృష్టికర్త. ఆయనకు తెలియకుండా యేదీ ఈ విశ్వంలో జరుగదు. మన తలవెంట్రుకల సంఖ్య నెరిగిన వానికి మనలను గూర్చి సమస్తము ఎరుకే. ఆయన సర్వాంతర్యామి. ఆయన మన ప్రతి సంభాషణను, ప్రతి ప్రార్థనను ఆలకించును.

హేబెలు రక్తము నేలలోనుండి మొర్రపెట్టగా దేవుడు వినెను. అతనిని హత్య చేసిన తన అన్నయైన కయీనును ఆయన శిక్షించెను (ఆది.కా.4: 1-5). తన యజమానురాలైన శారాయినుండి పారిపోవుచున్న దాసియగు హాగరు ప్రార్థనను దేవుడాలకించెను (ఆది.కా.16:11). సొదొమగొమొర్రాల దుష్టత్వము ఆయన సన్నిధిని వినబడగా దేవుడు వాటిని అగ్ని

గంధకములతో నాశనము చేసెను (ఆది. కా. 18:20,24). బానిసలై యుండిన ఇశ్రాయేలీయుల మొరను ఆయన వినెను (నిర్గ 3:9). మోషే నాయకత్వములో ఆయన వారిని ఎట్లు విడిపించెనో పరిశుద్ధలేఖనములు ఉపదేశించు చున్నవి. దేవుడు హన్నా యొక్క ప్రార్థన విని ఆమెకొక కుమారునను గ్రహించెను. ఆమె అతనికి సమూయేలు అని పేరు పెట్టెను. ప్రవక్తయైన యోనా దేవుని సన్నిధి నుండి పారిపోవుచు ఒక పెద్ద చేప కడుపులో యుండి ప్రార్థన చేయగా దేవుడతని ప్రార్థనవిని, అతని కక్కి వేయునట్లు ఆయన ఆ చేపకు ఆజ్ఞాపించెను.

గబ్రియేలు దూత జెకర్యాను చూచి, "జెకర్యా భయపడకుము, నీ ప్రార్థన వినబడినది. నీ భార్యయైన ఎలీసబెతు నీకు కుమారుని కనును, అతనికి యోహానని పేరు పెట్టుదువు" అని చెప్పెను (లూకా 1:13). కొర్నేలి యొక్క ప్రార్థనలు దేవునికి వినబడెను. అతడును అతని యింటివారును రక్షణ సువార్తను వినునట్లు ఆయన పేతురును అతని యింటికి పంపించెను (అపో.కా. 10). ఆయనను ఆసక్తితో వెదకు వారి ప్రార్థనలను ఆయన వినును. అన్యాయస్థుడైన తీర్పరి ఒక విధవరాలి విన్నపము నాలకించగా తాను ఏర్పరచు కొనిన వారు మొర్రపెట్టుకొను చుండగా దేవుడు వారికి న్యాయము తీర్చును గదా? (లూకా 18:7).

ఐగుప్తునుండి కానానుకు వెళ్లుచు ప్రయాణములో ఇశ్రాయేలీయులు దేవునిపై పలుమారులు సణిగారు. "యెహోవా దానిని వినినప్పుడు ఆయన కోపము రగులుకొనెను" (సంఖ్యా 11:1). మనం యితరులను గూర్చి, ముఖ్యముగా ఆయన దాసులను గూర్చి సణగినప్పుడు దేవుడు వినును. దైవజనుడైన మోషేకు వ్యతిరేకముగా మిరియాము, అహరోనులు సణిగినప్పుడు దేవుడు వారిని శిక్షించెను. "నా సేవకుడైన మోషేకు విరోధముగా మాటలాడుటకు మీరేల భయపడ లేదని" దేవుడు వారినడిగెను (సంఖ్యా 12: 1-9). కుష్ఠురోగము గలదిగా దేవుడు మిర్యామును మొత్తెను. మోషే ప్రార్థన చేయగా ఏడు దినములు అనంతరము ఆమె శుద్ధి ఆయెను.

మన హృదయములోని ప్రతి దుష్ట తలంపును దేవుడు వినును. నోవహు కాలమందలి దుష్టజనాంగము నంతటిని ఆయన నాశనము చేసెను. "నరుల హృదయము యొక్క తలంపుల లోని ఊహ అంతయు ఎల్లప్పుడు చెడ్డదని యెహోవా చూచెను" (ఆది.కా. 6:5). బుద్ధిహీనుడైన ధనిక రైతు యొక్క తలంపులను ఆయన వినెను. అతడిట్లు తలంచెను: "నా పంట సమకూర్చుకొనుటకు నాకు స్థలము చాలదు గనుక నేనేమి చేతుననుకొని తనలో తాను ఆలోచించుకొని, నేనీలాగు చేతును; నా కొట్లు

విప్పి వాటికంటె గొప్ప వాటిని కట్టించి, అందులోనా ధాన్యమంతటిని, నా ఆస్థిని సమకూర్చుకొని నా ప్రాణముతో, ప్రాణమా అనేక సంవత్సరములకు విస్తారమైన ఆస్తి నీకు సమకూర్చబడియున్నది; సుఖించుము, తినుము త్రాగుము సంతోషించుమని చెప్పుకొందు ననుకొనెను. అయితే దేవుడు వెర్రివాడా, ఈ రాత్రి నీ ప్రాణము నడుగుచున్నారు; నీవు సిద్ధపరచినవి ఎవని వగునని అతనితో చెప్పెను" (లూకా 12: 17-20). ఇశ్రాయేలీయుల మధుర గాయకుడగు దావీదు, "నానోటి మాటలును నా హృదయ ధ్యానమును నీ దృష్టికి అంగీకారము లగును గాక" యని ప్రార్థించాడు (కీర్త 19:14).

మనము పలుకు ప్రతి మాటను గూర్చి దేవుడు మనలను లెక్క అడుగును. "మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతి మాటను గూర్చియు విమర్శ దినమున లెక్క చెప్పవలసి యుండును. నీ మాటలను బట్టి నీతిమంతుడ వని తీర్పునొందుదువు. నీ మాటలను బట్టియే అపరాధివని తీర్పునొందుదువు" అని యేసు ప్రభువు చెప్పెను (మత్తయి 12: 36-37). మన నాలుకను గూర్చి జాగ్రత్తగ యుండాలని యాకోబు 3: 1-12లో చెప్పబడి యున్నది. బూతులైనను, పోకిరి మాటలైనను సరసోక్తులైనను ఉచ్చరింపకూడదని ఎఫెసీ 5:4లో పౌలు హెచ్చరించాడు (I తిమోతి 6:20; II తిమో 2:16).

మన పరలోకపు తండ్రి మన ప్రార్థనల నాలకింపకపోతే మన గతి యేమవును? (I పేతురు 3:16). మన జీవితం ఆయన చిత్తానికి విరుద్ధంగా యుంటే ఆయన మనల నాలకించడు (యెషయా 59: 1-2). మనము తన ఏకైక కుమారుని మాటలను విని రక్షింపబడునట్లు ఆయనను ఈ లోకమునకు పంపారు. "ఈయనే నా ప్రియ కుమారుడు. ఈయన యందు నేనానందించుచున్నాను. ఈయన మాటలను వినుడి" యని ఆయన ఉద్ఘాటించారు (మత్తయి 17:5). ఆయన మాటలను విననివాడు నిత్యనాశనమునకు గురి యవుతాడు.

మనము తన కుమారుని మాట వినిన యెడల మన పరలోకపు తండ్రి మన ప్రార్థనలను వినును, "చెవులను కలుగజేసిన వాడు వినకుండునా?" (కీర్త 94:6).


*- కవితా గూటం*



# మన రాజు వచ్చుచున్నాడు

## (Our King is Coming)

- Charles Cobb



యేసు క్రైస్తవుని రాజు. ఆయన రాజులకు రాజుగా ప్రభువులకు ప్రభువుగా పాలించుచున్నాడు, రాజ్యమేలు చున్నాడు (ప్రక 17:4; 19:16). ఆయన అన్ని విషయముల లోను సంఘమునకు శిరస్సై యున్నాడు. ఆయనే దాని రక్షకుడు. ఆయన దేవుని కుడి పార్శ్వమున ఆసీనుడై నేడును సజీవుడై యున్నాడు. మరల వచ్చు సమయము కొరకు ఆయన కనిపెట్టు చున్నాడు.

మహిమల గల రాజైన యేసు తన దూతలతో కూడ మరల వచ్చును. అది ఎంత ఘనమైన శక్తివంతమైన దృశ్యమో. ఈ లోక జనాంగము లన్నియు ఆయన మహిమను చూచును; ఆయనను పొడిచిన వారును చూచెదరు; భూజనులందరు ఆయనను చూచి రొమ్ము కొట్టు కొందురు; ఆమేన్" (ప్రక 1:7).

యేసు ఈ లోకమునకు వచ్చి యెరూషలేములో తన సింహాసనము నేర్పరచి వెయ్యేండ్లు పాలించునని అనేకులు బోధిస్తారు. గాని విచారం యేమంటే ఆ బోధ బైబిలులో కానరాదు. యేసు యొక్క రాజ్యము ఆయన శిష్యుల జీవిత కాలములోనే స్థాపింపబడింది (మార్కు 9:11). ఆ రాజ్యము అప్పటికే యున్నట్లును కొందరు దానిలోనికి మార్చబడినట్లును కొలస్సయులకు వ్రాసిన పత్రికలో పౌలు చెప్పాడు (కొల 1:13, 14). రాజ్యము స్థాపించబడే యున్నది. క్రీస్తు దానిపై రాజుగా రాజ్యమేలు చున్నాడు.

క్రీస్తు యొక్క రాకడను గూర్చి తేదీలు నిర్ణయించడం కొందరికి పరిపాటి. గాని క్రీస్తు మరల ఎప్పుడు వచ్చునో ఎవరికీ తెలియదని లేఖనములు చెప్పుచున్నవి. "ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును" (2 పేతురు

3:10). లోకులు నెమ్మదిగా యున్నది. భయమేమియు లేదను చుండగాను, కొందరు ఆయున రాకడను గూర్చిన వాగ్దాన మేమాయెను? పితరులు నిద్రించినది మొదలుకొని సమస్తమును సృష్టి ఆరంభమున నున్నట్లే నిలిచియున్నదే అని చెప్పుకొను చుండగా, ప్రభువు ఆర్భాటముతోను ప్రధాన దూత శబ్దముతోను దేవుని బూరతోను పరలోకమునుండి దిగివచ్చును (1 థెస్స 5:32; 2 పేతురు 3:3-4; 1 థెస్స 4:16). గాని ఆదినమును గూర్చియు ఆ గడియను గూర్చియు మనకేమియు తెలియదు. గాని ఆయున తప్పక వచ్చును. నేను మరల వత్తునని ఆయనే చెప్పెను (యోహాను 14:3).

యేసు ఈ లోకములో శ్రమలను, హేళనను, దూషణను, అవిశ్వాసమును, సిలువను భరించి, కొరడా దెబ్బలను సహించి ఈ లోకమును విడిచెను. గాని ఆయన మహిమతో, శక్తితో, ఘనతతో తీర్పు తీర్చుటకు వచ్చును.

మనరాజు మరల వచ్చినప్పుడాయన మృతులనందరినీ అల్పులనేమి ఘనులనేమి అందరినీ లేపును (ప్రక 20:12). ఘనతను, ఐశ్వర్యమును, ఈ లోక బలమును పొందిన మానవు లందరు ఆయన యెదుట నిలుతురు. ధనికులు, దరిద్రులు, బానిసలు, స్వతంత్రులు అందరు క్రీస్తుకు లెక్క అప్పగింతురు (2 కొరింథీ 5:10). అక్కడ పక్షతమేమివుండదు; ఆ రాజు వచ్చినప్పుడు ఎవడు తప్పించుకొనజాలడు.

మనుష్యులు దాగుకొనజూతురు. వాళ్లంతా ఒకే రీతిగ సాకులు చెప్పజూడ వచ్చును. వారు పాపములో మునిగిపోయి ప్రభువుచే కనుగొనబడి బాధలో ఏడ్వవచ్చును. ఇవేమీ ఆ రాజు యెదుట ఆ రోజు పని చేయవు. ఆయన తీర్పు కనికరము లేనిదై యుండును. ఆ మనుష్యులు భూమిమీద యుండగా ప్రభువు వారికి అవసరమైనంత కనికరం చూపారు.

యేసు మరల వచ్చినప్పుడు ఆయన రాజ్యమును తండ్రికి అప్పగించును (I కొరి 15:22-28). రాజులకు రాజు అపవాదిని అతని అనుచరులను జయించి యుండును. దేవుని రాజ్య పౌరులు తండ్రిచే నిత్యము ఆశీర్వదించబడుదురు.

రాజులకు రాజు తిరిగి వచ్చుచున్నాడు. గనుక ప్రతివాడు ఆఘడియ కొరకు సిద్ధపడవలెను. క్రీస్తునందున్న వారు నమ్మకముగా జీవించవలెను (తీతు 2:11, 12). క్రీస్తులోలేని వారు ఆయనకు లోబడి సిద్ధపడి యుండవలెను (మత్త 7:21; మార్కు 16:15,16; హెబ్రీ 5:8-9).

మన రాజు వచ్చుచున్నాడు. నీవాయన రాజ్యములో లేకపోతే ఇప్పుడే ఆయనకు లోబడుము. ఆయున రాజ్యములో నీవుండాలని ఆయన కోరుచున్నాడు.

-చార్ల్స్ కాబ్

# **The Book of Philippians** for adults

Cross out the letters of the false statements.
Write the remaining letters on the line below, beginning at the bottom.

**D** Paul wrote the book of Phillippians.
**H** Paul was writing to other prisoners.
**R** The saints at Phillippi were partners with Paul in the Gospel.
**O** We are encouraged to love more and more.
**S** Because Paul was beaten and in Prison, his ministry was hindered.
**L** Christ will be honored either in life or death.
**N** Once we believe in Christ, we don't have to suffer.
**E** Paul's joys would be complete if everyone would be of the same mind.
**H** Paul encouraged us to prefer each other.
**O** Paul objected to those who preached Christ from wrong motives.
**T** Christ's life is to be our example for living.
**N** At Jesus' name, every knee shall bow and tongue confess Jesus is Lord.
**E** It is all right to grumble when asked to help in the church.
**L** Paul was going to send Timothy and Barnabass to Phillipi.
**L** Epaphroditus nearly died for the sake of Christ.
**H** Paul tired of writing encouragement to the people of Phillippi.
**E** Whatever gain Paul had in himself, he counted it as loss.
**C** Paul continued to press on toward the goal of the upward call of God.
**S** Because of Paul's ancestry, he was righteous in God's eyes.
**I** Our bodies will be changed to be like Christ's.
**T** Everyone at the church was in harmony and agreement.
**O** We should not be anxious about anything
**U** There were no Christians in Caesar's household when Paul was in Rome.
**J** We should be content in whatever situation we are.
**E** Christ will help us in all things.
**C** Epaphroditus kept the gift that was sent to Paul.
**R** God will supply all our needs according to His riches in glory by Christ Jesus.

# బాప్తిస్మము నిజంగా అవుసరమా?

## (Is Baptism Really Required?)

- Wayne Jackson

"ప్రభువు నామమున ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడునని" బైబిలు చెప్పుచుండగా కొందరు బాప్తిస్మము అవుసరమని ఏలచెప్పుచున్నారు? (అపో.కా. 2:21)


ప్రభువు నామమున ప్రార్థన చేస్తే బాప్తిస్మము అక్కరలేదని కొందరి భావన. గాని అది సరికాదు. ప్రభువు నామమున ప్రార్థన చేస్తే సరిపోదు అనునది విదితమే ఏలయనగా, "ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తము చొప్పున చేయువాడే ప్రవేశించునని" యేసు ప్రభువు చెప్పెను (మత్తయి 7:21).

అపో.కా. 2 వ అధ్యాయములో ప్రభువు నామమున ప్రార్థన చేయువాడు రక్షింపబడునని చెప్పిన అపొస్తలుడే అపో.కా. 2:38లో "మీరు మారు మనస్సుపొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి" యని చెప్పెను. గనుక ప్రభువు నామమున ప్రార్థన చేయుటలో బాప్తిస్మము ఇమిడియున్నది. ఏలయనగా పాపక్షమాపణ పొందినవాడు రక్షింపబడును!

తరువాత క్రొత్త నిబంధనలో యున్న రుజువును బట్టి పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందువాడు ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయునని గ్రాహ్యమగుచున్నది. అపో.కా.22:16 గమనించుము. మారు మనస్సు పొందిన పౌలుకు అననీయ ఇట్లు చెప్పాడు: "గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్తన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుము".

తమ గత పాపముల క్షమాపణను కోరు వారందరు ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేతురు. సువార్తకు లోబడుదురు. పాపక్షమాపణ పొందు వేరే మార్గము లేదు.


- వేయిన్ జేక్సన్



# సిలువపై నున్న దొంగవలె మనమును రక్షింపబడుదుమా?

## (Can We be Saved the Same Way as the Thief on the Cross?)

- John Thiessen



క్రీస్తుతో కూడ సిలువ వేయబడిన దొంగలలో ఒకడు కొన్ని విషయాలలో నమ్మకం కలిగినవాడు. అతడు మనసు మార్చుకోగా క్రీస్తు అతని పాపములు క్షమించెను. అయితే మనమును రక్షింపబడవలెనంటే మారు మనస్సు అవసరమే గాని, అతని వలె పాపక్షమాపణ పొందలేము. తనతో కూడా వేరొక సిలువ మీద నున్న ప్రభువును అతడు ముఖాముఖిగా వేడుకొని పాపక్షమాపణ పొందెను. యేసు భూమిమీద

పరిచర్య చేసిన కాలములో కొందరి పాపములు క్షమించెను. అట్టి వారిలో సిలువ మీద నున్న దొంగ ఒకడు.

సిలువకు ముందు క్రీస్తు తన యిష్ట ప్రకారము మనుష్యుల పాపములను క్షమించెను. గాని ఆయన సిలువపై చనిపోయిన తరువాత ఆయన నిబంధన అమలులోనికి వచ్చెను. అప్పటినుండి ఆ నిబంధన షరతులకు అందరు లోబడ వలసినదే. అందులో పక్షపాతము లేదు. ఏసు సిలువపై ఇంక బ్రతికి యుండగా ఆ నిబంధన అమలులోనికి రాలేదు. గాని అది యిప్పుడు అమలులోయున్నది (హెబ్రీ 9:15-17).

సిలువపై నున్న దొంగ యొక్క మనస్సులాంటిది అందరికీ అవుసరమే. మొదటిగా, యేసును చూచి ఆయనే వాగ్దానము చేయబడిన మెస్సియా యని అతడు నమ్మెను. అతడు ఆయనను చూచి "యేసూ, నీవు నీ రాజ్యములోనికి వచ్చు నప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను. అందుకాయన వానితో నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను" (లూకా 23: 42-43). మనము కూడ రక్షింపబడవలెనంటే యేసే ప్రభువని ప్రగాఢముగా నమ్మవలెను.

తరువాత ఆ దొంగ మారు మనసును వ్యక్తపర్చాడు. తనతో కూడ సిలువమీద నున్న వేరొక దొంగ యేసును నిందించు చుండగా అతడు వానిని గద్దించాడు. "నీవు కూడ అదే శిక్షావిధిలో యున్నావు గనుక దేవునికి భయపడవా? మనకైతే యిదిన్యాయమే; మనము చేసిన వాటికి తగిన ఫలము పొందుచున్నాము గాని ఈయన ఏ తప్పిదమును చేయలేదని చెప్పి" అతని గద్దించెను (లూకా 23:39-41). ఇప్పుడతడు తన పాపముల విషయమై సిగ్గునొంది పశ్చాత్తాప్తుడవు చున్నాడు. మనము కూడ మన పాపముల విషయమై అట్లు సిగ్గుపడి మారుమనస్సు నొందాలి.

విశ్వాసము, మారుమనస్సుల ఆవశ్యకత విషయంలో మనకు ఆ దొంగకు ఒకేలాగున్నను, పాపక్షమాపణ కొరకు సిలువ మీద నున్న దొంగవలె గాక, మనము బాప్తిస్మము పొందాలి. క్రీస్తు సిలువపై చనిపోయిన తరువాత అమలులోనికి వచ్చిన ఆయన నిబంధనలోని షరతులలో యిది ఒకటి. ఆనాటి నుండి యేసు తన శిష్యులతో "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి, నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధించబడును" అని చెప్పెను (మార్కు 16: 15-16). ఆ దొంగ సిలువ మీద వ్రేలాడు చుండగా యేసు ఈ క్రొత్త నిబంధన నీయలేదు గనుక అతడు దాని పరిధిలోనికి రాడు.

-జాన్ థీసన్

# దేనివంటిదీ కాదు

## (Unlike Any other)

- John Stacy



మానవచరిత్రలో క్రొత్త నిబంధన క్రైస్తవ్యము వంటిది యేదీ లేదు. ఈ లోక మతాలతో దాన్ని పోల్చిచూస్తే వాటన్నిటికంటే అది ఉత్తమమైనదిగా కనబడును. ఒక చిన్న గుట్ట దగ్గర ఎవరెస్టు శిఖరం ఎట్లుండునో అది అట్లుండును. అయితే క్రైస్తవ్యంలో యున్న తేడా యేమిటి? అది ఎందుకు అంత ప్రత్యేకమైన మతము?

మొదటిగా నాస్తికత్వము నుండి అది ప్రత్యేకమైనది. దేవుడు లేడని చెప్పునది నాస్తికత్వము. "దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు" అని కీర్తన 14:1 చెప్పుచున్నది. బుద్ధిహీనుడు అనుమాట హెబ్రీభాషలో Nabal అను మాటనుండి వచ్చినది. మెదడులో యేమీ లేనివాడని దాని యర్థం. నిజంగా బుర్రలో

యేమీ లేనివాడు, ఖాళీ తలగలవాడు దేవుడు లేడనుకొంటాడు. దేవుడున్నాడని కొండంత రుజువుండగా దేవుడు లేడని అతడనుకొంటాడు.

దేవుడున్నాడని ప్రకృతి మనకు బోధించుచున్నది. "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి, అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురము చేయుచున్నది" యని దావీదు వ్రాసెను (కీర్తన 19:1). "ఆయన అదృశ్య లక్షణములు అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులైయున్నారు. అని రోమా 1:20 చెప్పుచున్నది. ఈ లోకం అంతా ఒక యాక్సిడెంటు వలన కలిగిందని నాస్తికుడు నమ్మును. నిర్జీవం నుండి జీవం ఉద్భవించినదని అతడు నమ్మును. అజ్ఞానం నుండి జ్ఞానము కలిగినదని అతడు నమ్మును. యిదెంత బుద్ధిహీనతయో!

ఈ విశ్వంలో కనబడే సంకల్పమంతటి వెనుక ఒక సంకల్పకర్త (Planner) ఉన్నాడని గ్రీకులు భావించారు. విశ్వంలో యున్న నమూనా యంతటి వెనుక ఒక నమూనా కారుడున్నాడని (Designer) వారు భావించారు. ఈ విశ్వం అంతా గొప్ప ఆలోచనా పూర్వకంగా చేయబడినదని గ్రహించి, దీని వెనుక ఒక గొప్ప ఆలోచన కర్త యున్నాడని వారు తలంచారు. "ప్రతి యిల్లును ఎవడైన ఒకని చేత కట్టబడును, సమస్తమును కట్టినవాడు దేవుడే"యిని పౌలు చెప్పాడు (హెబ్రీ 3:3). పరలోకమందొక దేవుడున్నాడు అని దానియేలు చెప్పెను (దాని 2:28). "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అని క్రైస్తవ్యము ప్రకటించుచున్నది (ఆదికా 1:1).

రెండవదిగా, క్రైస్తవ్యము విగ్రహారాధన నుండి ప్రత్యేకమైనది. విగ్రహాలు మానవుల మదిలో సృజింపబడి వారి చేతులతో చేయబడును. పురాతన ఏథెన్సు పట్టణంలో ఏదైనా విగ్రహానికి తగులకుండా అడుగువేయడం కష్టం అనేవారు. పౌలు ఏథెన్సు వచ్చినప్పుడు అది విగ్రహములతో నిండియుండుట చూచి అతని ఆత్మ పరితాపము పట్టలేకపోయెను (అపో.కా. 17:16). నేడు కూడ విగ్రహారాధన ప్రబలియున్నది. పలుదేశాల్లో ప్రజలు విగ్రహములకు పూజచేయుట నేను చూచాను. విగ్రహములు వట్టివనియు, అవి దేవుండ్లు కావనియు, అవి వినలేవు చూడలేవు అనియు క్రైస్తవ్యము బోధించుచున్నది గనుక అది ప్రత్యేకమైనది.

క్రైస్తవ్యము ఒకే దేవుని గూర్చి బోధించు చున్నది కనుక అది ప్రత్యేకమైనది. దేవుడొక్కడే, "నేను మొదటివాడను, కడపటివాడను నేను తప్ప ఏ దేవుడును లేడు"

అని యెషయా 44:6లో ఆయన చెప్పుచున్నారు. "ఆకాశమందైనను భూమి మీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు; ఆయన నుండి సమస్తమును కలిగెను" (I కొరింథీ 8:5-6). "అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే, ఆయన అందరికి పైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు" (ఎఫెసీ 4:6).

"చిన్నపిల్లలారా, విగ్రహముల జోలికి పోకుండ జాగ్రత్తగా ఉండుడి" యని భక్తుడైన యోహాను క్రైస్తవులను హెచ్చరించాడు (1 యోహాను 5:21). మానవునికి దేవునికి మధ్య నుండేది ఏదైనా విగ్రహము కావచ్చును. కొందరు ధనాన్ని, కామాన్ని, అందాన్ని, వినోదాన్ని ఆరాధిస్తారు. ధనాపేక్ష విగ్రహారాధన యని పౌలు చెప్పాడు (కొలస్స 3:5). మనం ఈ లోకాన్ని దాని సంగతులను ఆశించిన యెడల దేవుని ఆజ్ఞన మీరిన వారమవుతాము (1 యోహాను 2:15). ఎవరినైనా, దేనినైనా ఆశించినయెడల విగ్రహారాధన వలన అపరాధులమవుతాము.

మూడవదిగా క్రొత్త నిబంధన క్రైస్తవ్యము యూదా మతము నుండి ప్రత్యేకమైనది. యూదులు యేసును నిరాకరించారు. (యోహాను 1:11). వారు ఎదురు చూచుచున్న మెస్సీయ ఆయనే యని వారు విశ్వసించలేదు. "నీవు సజీవుడగు దేవుని కుమారుడైన క్రీస్తువు" అని పేతురు ఆయనను గూర్చి ఒప్పుకొన్నాడు (మత్తయి 16:16). నేటికిని యూదులు పాత నిబంధనను పాటింతురు. వారు క్రొత్త నిబంధనను అలక్ష్యము చేస్తారు, దాన్ని నిరాకరిస్తారు. "ఇదియు గాక యాజకులు మార్చబడిన యెడల అవశ్యముగా యాజక ధర్మము సహామార్చబడును" అని పౌలు చెప్పాడు (హెబ్రీ 7:12). శ్రేష్టమైన వాగ్దానములను బట్టి నియమించబడిన శ్రేష్టమైన క్రొత్త నిబంధన మనకున్నదని కూడ అతడు చెప్పాడు (హెబ్రీ 8:6). క్రీస్తు పాత నిబంధనను సిలువకు మేకులతో కొట్టి దానిని ఎత్తివేసెను (కొలస్స 2:14; హెబ్రీ 9:15). మెస్సీయ ఇంకా వస్తాడని యూదులు ఎదురు చూచుచునే యున్నారు. "క్రీస్తు కూడ అనేకుల పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింపబడి, తన కొరకు కనిపెట్టుకొని యుండువారి రక్షణ నిమిత్తము పాపము లేకుండ రెండవసారి ప్రత్యక్షమగును" (హెబ్రీ 9:28).

నేటి యూదులను గూర్చి తలంచితే విచారం. వారొకప్పుడు దేవునిచే ఏర్పరచుకొనబడిన ప్రజలు. క్రీస్తును ఈ లోకములోనికి తెచ్చుటకు ఆయన వారినుపయోగించెను. అందరికంటే ముందు వారు క్రీస్తును అంగీకరించవలసియున్నది. క్రీస్తును గూర్చి 333 కంటే పైగా యున్న

ప్రవచనములు కలిగియున్న పాత నిబంధనను వారు కలిగియుండిరి. అందువలన వారు నిరుత్తరులై యున్నారు. క్రైస్తవ్యము ఇంచుమించు రెండువేల సంవత్సరముల నుండి యున్నది. యూదులలో అనేకులు క్రీస్తు సువార్తను విన్నారు గాని దాన్ని నిరాకరించారు. అందువలన వారు తమ్మును తామే నిందించుకోవాలి. రక్షింపబడాలంటే వారికి ఇంకో తరుణం అంటూ యేమీ ఉండదు. "మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును" (హెబ్రీ 9:27).

నాల్గవదిగా, రోమన్ కేథలిక్కుల మతము నుండి క్రైస్తవ్యము ప్రత్యేకమైనది. క్రైస్తవ్యము క్రీస్తు శకము 33లో ఆరంభమాయెను (అపొ.కా. 2:1-47). కేథలిక్కులు కొన్ని శతాబ్ధముల తరువాత వచ్చిరి. ఆత్మీయ విషయాల్లో బైబిలు ఒక్కటి మాత్రమే అధికార స్థావరం అని క్రైస్తవ్యము నమ్మును గనుక అది ప్రత్యేకమైనది. కేథలిక్కులు పోపు యొక్కయు, సంఘ కౌన్సిళ్ల యొక్కయు తీర్మానములపై ఆధారపడుదురు.

పోపు పొరబడనివాడు కాదని క్రైస్తవ్యము ఉద్ఘాటించును. 1870లో జరిగిన వేటికన్ కౌన్సిల్‌లో పోపు పొరబడనివాడని (Infallible) కేథలిక్కులు తీర్మానించిరి. పొరబాటు చేయని వాడెవడును లేడు, ఏలయనగా "ఏ భేదమును లేదు; అందరును పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23). కేథలిక్కుల పూజారుల పద్ధతిని క్రైస్తవ్యము ఖండించుచున్నది. క్రైస్తవులందరు యాజకులే యని బైబిలు బోధించుచున్నది. (1 పేతురు 2:5,9). పూజారుల యొద్ద పాపములు ఒప్పుకొనే పద్ధతిని (Auricular Confession) క్రైస్తవ్యము ఖండించుచున్నది. దేవుని యొద్ద మన పాపములు ఒప్పుకొనాలి; ఒకరి పాపములనొకరు ఒప్పుకొనాలి (1 యోహాను 1:9; యాకోబు 5:16). క్రైస్తవ్యము మరియను ప్రార్థించుట ఖండించుచున్నది. దేవునికి మానవునికి మధ్యవర్తి యేసుక్రీస్తు ఒక్కడే గాని మరియ కాదు (1 తిమో 2:5). ప్రభురాత్రి భోజనంలో రొట్టె, ద్రాక్షరసములు క్రీస్తు శరీర రక్తములుగా మారుననను సిద్ధాంతాన్ని క్రైస్తవ్యము నిరాకరించుచున్నది. రొట్టె ద్రాక్షారసములు క్రీస్తు శరీర రక్తములకు గురుతుగా మాత్రమే ఈయబడెను (మత్తయి 26:26-28). పూజారుల బ్రహ్మచర్యమును క్రైస్తవ్యము ఖండించుచున్నది. పేతురుకు వివాహమాయెను. సరిగదా అతడు మొదటిపోపు కూడ కాదు (1 కొరింథీ 9:5).

ప్రొటెస్టాంటుల డినామినేషన్లకు క్రైస్తవ్యము వేరైనది. డినామినేషన్లు విభజనను ప్రోత్సహిస్తాయి. క్రైస్తవ్యము ఏకత్వమును ప్రోత్సహిస్తాది. ఒకే ఒక్క శరీరమున్నదని

బైబిలు బోధించుచున్నది. ఆ ఒకే శరీరమే సంఘము (ఎఫెసీ 4:4; 1:22-23; కొలస్స 1:18). మంద ఒక్కటే, గొర్రెల దొడ్డియు ఒక్కటే (యోహాను 10:16), ఆ ఒకేమందకు ఒకే కాపరియున్నాడు (యోహాను 10:16; కొలస్స 1:18).


మత శాఖలు అనేక విశ్వాస ప్రమాణ పుస్తకాలను పాటిస్తారు. క్రైస్తవ్యము బైబిలును మాత్రమే అంగీకరిస్తాది (యోహాను 12:48; రోమా 2:2; యోహాను 17:17).

పరలోకానికి వెళ్లే మార్గాలు చాల యున్నాయని మతశాఖలు బోధిస్తారు. క్రైస్తవ్యము " ఈ మార్గము" అని 9 సార్లు అపొస్తలుల కార్యములలో చెప్పబడినది (అపొ.కా. 24:14). "నేనే మార్గమును" అని యేసు చెప్పెను (యోహాను 14:6; యెషయా 35:8). పౌలు యిట్లు సమీక్షించాడు: "శరీరమొక్కటే, ఆత్మయు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే, నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్తమొక్కటే.. అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికి పైగాయున్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో యున్నాడు" (ఎఫెసీ 4:4-6).

చివరిగా స్వేచ్ఛాతత్వానికి (liberalism) క్రైస్తవ్యము వేరైనది. స్వేచ్ఛాతత్వపరులు బైబిలు యొక్క ఆత్మావేశాన్ని నిరాకరిస్తారు. అయితే బైబిలు దేవుని వాక్యమని, అది పరిశుద్ధాత్మావేశ లేఖకులచే వ్రాయబడినదని, సర్వ సంపూర్ణమైనదని క్రైస్తవ్యము నమ్మును. (2 తిమో 3:16-17; 2 పేతురు 1:20-21). స్వేచ్ఛాతత్వపరులు క్రీస్తు కన్యకు జన్మించాడని నిరాకరిస్తారు; ఆయన అద్భుతములను పునరుత్థానాన్ని నిరాకరిస్తారు. పరలోకం, నరకం వున్నదో లేదో కూడా వారెరుగరు. అట్టివారితో యోగ్యులెవరైనా ఎట్లు సహవసిస్తారు?

ఈ లోకంలో యున్న మతాల అన్నిటికంటె క్రైస్తవ్యము వేరైనది. తత్ఫలితముగా అది ఘోరహింసల నెదుర్కొన్నది. అదే సత్యమార్గము.

-జాన్ స్టేసీ



# Your Bible

Open it when you're in sorrow
That God may speak to your heart;
He will give you hope for the morrow,
Hope that will never depart.

Open it up in your gladness,
Open it when happy your day;
Let sunshine be turned to sadness,
If you are tempted to stray.

Open it in your youth,
It will help in all your trials
To know God's wonderful truth,
When Satan your heart beguiles.

Open it when you are grown
With burdens so heavy to bear,
And know you are never alone,
Your load He wishes to share.

Open it when in old age,
You long to be with your Lord,
And you will find on each page
The hope of eternal reward.

- Unknown

# HEAR THE VOICE OF TRUTH ON RADIO SRILANKA

TELUGU : Sunday, Monday, Wednesday & Thursday,
**2:00 p.m. - 2.15 p.m.**

T.V. : Every Saturday 6:30 a.m. on Teja Channel.
Every Tuesday at 6:30 a.m. on MAA Channel.
Every Thursday at 7:00 a.m. on Vissa Channel.
Speakers: **Joshua Gootam & Ricky Gootam.**
P.O. Box. 80, **Kakinada-533 001.**

HINDI : Sunday 6:45 p.m. 7.00 p.m. and
Thursday, 6:45 p.m. 7.00 p.m.

Speaker: **Sunny David,**
P.O. Box 3815. New Delhi - 110049.

TAMIL : Monday, Tuesday, Wednesday, Thursday and
Friday 5:30 p.m. to 5:45 p.m.
Speaker: **P.R. Swamy.**
P.O. Box 8405, Bangalore - 560084.

MALAYALAM : Friday, 3.45 p.m. - 4.00 p.m.
Speaker: **P.K. Varghese,** P.O. Box 5540,
Thrivandrum - 695043 (Kerala).

Please write to these addresses for Bible correspondence courses, Magazines, and other Christian literature in your language.

All of these Programmes are sponsored by

**Churches of Christ**